www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 27 పుటలు : 56

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి వైశాఖ శుద్ధ షష్టి

13-19 మే 2024

వెల : ₹20/-




# వీళ్లకా ఓటు వేసేది?


వీళ్లకి ఓటు వేయాలని కొందరైనా అనుకోవడం బాధాకరం కాదా? దేశాన్ని అలాంటివాళ్ల చేతులలో పెట్టాలా? సిగ్గుచేటు కాదా? మన జాతికి మనం చేసుకుంటున్న ద్రోహం కాదా? ఓటర్లు ఆలోచించాలి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



మీ ఓటు
12 కోట్ల మంది రైతులకు
ఏటా ₹6000
కిసాన్ సమ్మాన్ నిధి
అందించింది.
ఈసారి మీ ఓటుతో
విత్తనం నుంచి విపణి వరకు
రైతులకు సహకారంతో పాటు
మద్దతు ధర సమయానుకూలంగా
పెరుగుతుంది.
ఇది మన
మోదీ
గ్యారెంటీ
ఉద్దేశ్యాలు సరైనవైతే ఫలితాలు
కూడా సరైనవే అవుతాయి
మరోసారి మన
మోదీ సర్కార్
కమలం పువ్వుకు ఓటేద్దాం
బిజెపిని గెలిపిద్దాం
Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi


నెల్లూరు సిటీ NDA బలపరిచిన జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి
శ్రీ పొంగూరు నారాయణ
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే ఓటేద్దాం !
సీపారెడ్డి వంశీధర్ రెడ్డి
నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు
పోలింగ్ తేది
13-05-2024
నెల్లూరు సిటి
నియోజకవర్గ
టిడిపి అభ్యర్థి


పేదల సంక్షేమం
మోదీ గ్యారెంటీ
బి.జె.పి. గెలుపు
బద్వేల్ నియోజకవర్గ
అభివృద్ధికి మలుపు
కమలం గుర్తుకే
మన ఓటు
పోలింగ్ తేది
13-05-2024
బొజ్జా రోశన్న
బి.జె.పి, టి.డి.పి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, బద్వేల్.


తెలుగుదేశం, జనసేన బలపరచిన అనపర్తి
అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి
నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి గారిని
అత్యధిక మెజారిటితో గెలిపించ ప్రార్థన
కమలం గుర్తుకే ఓటేద్దాం!
అనపర్తి అసెంబ్లీ
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!
పోలింగ్ తేది
13-05-2024
నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య ) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ **040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య )**

కె. దుర్గారెడ్డి అసోసియేట్ ఎడిటర్

సబ్ ఎడిటర్ **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ




ముఖపత్ర కథనం

**వీళ్లకా ఓటు వేసేది?**

**6లో**

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust,**
**920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

రిజర్వేషన్‌ల గురించి ఈ ఎన్నికలలో పెద్ద చర్చే జరిగింది. నాలుగు వందల స్థానాలతో బీజేపీ మూడోదఫా అధికారంలోకి రావాలని అనుకోవడం రిజర్వేషన్‌ల రద్దుకేనన్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ రేపింది. అసలు రాజ్యాంగమే రద్దు చేస్తారన్న దారుణమైన అబద్ధం మరొకటి. కనీస ఇంగిత జ్ఞానం ఉన్నవారు ఎవరైనా ఆ రెండూ సాధ్యమని చెప్పగలరా? రిజర్వేషన్‌ల రద్దు ఆలోచనే లేదని బీజేపీ పదే పదే చెప్పవలసి వచ్చింది. ఆర్‌ఎస్‌ఎస్ సరసంఘచాలక్ డాక్టర్ భాగవత్ కూడా అదే కరాఖండీగా చెప్పారు. ఓటమి భయం తీవ్రంగా ఉన్న కాంగ్రెస్ మరొక అంశమేదీ దొరకక బీజేపీ రిజర్వేషన్‌లను ఎత్తివేస్తుందన్న దుష్ప్రచారంతో ఎన్నికల బరిలోకి దిగింది. ఇది పెద్ద తప్పిదం.

రాజ్యాంగ నిర్మాతల ఉద్దేశం హిందూ జీవనవిధానంలోని దళితులకు, గిరిజనులకు రిజర్వేషన్‌లు ఇవ్వాలి. ఇవి బాగా వెనుకబడిన కులాలు. వీరి వెనుకబాటుతనం చరిత్ర ప్రసిద్ధి గాంచినది. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఈ వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించి సామాజిక న్యాయం పాటించాలన్నదే రాజ్యాంగకర్తల ఉద్దేశం. మత ప్రాతిపదికన రిజర్వేషన్‌లు వారి ఉద్దేశం కాదు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మాత్రమే కాదు, ప్రథమ ప్రధాని నెహ్రూ కూడా నాడు మతం ప్రాతిపదికగా రిజర్వేషన్‌ల గురించి మాట్లాడలేదు. కానీ కాలక్రమంలో బుజ్జగింపు ధోరణితోనే రాజకీయాలు నడిపిస్తున్న కాంగ్రెస్ రిజర్వేషన్ స్ఫూర్తినే మరచిపోయింది.

కర్ణాటక చేసిన నిర్వాకంతో ఈ ఎన్నికలలో రిజర్వేషన్ అంశం విశ్వరూపం దాల్చింది. బుజ్జగింపు రాజకీయాల పట్ల తిరుగులేని నమ్మకం ప్రకటించే కాంగ్రెస్ ఇతర వెనుకబడిన వర్గాలు (ఓబీసీ) కోటా నుంచి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచనతో ఉంది. ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్‌లకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం చేస్తున్నది అదే. ఇది దేశాన్ని ఇస్లామీకరించడానికీ, విభజన వైపు తీసుకువెళ్లడానికీ దోహదం చేసేదేనని బీజేపీ విమర్శ. ఆ విమర్శ, ఆరోపణ అర్థరహితం కావు. షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన కులాల వారికి రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ సౌకర్యం నుంచి

**శాలివాహన 1946 శ్రీ క్రోధి వైశాఖ శుద్ధ షష్ఠి**

*లోపలి పేజీలలో...*



ధారావాహిక నవల
**జన్మ**
– సంబరాజు లీల (లట్టుపల్లి)
**22లో**



**యువ ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర**
**35లో**



కథ
**సారీ నాన్నా**
– పెనుగొండ బసవేశ్వర్
**38లో**

# జాగృతి

## సంపాదకీయం

కోత విధించి ముస్లింలకు కట్టబెట్టడాన్ని ఏమనాలి? ఇదే కాంగ్రెస్ ఉద్దేశం. దీనిని రాజ్యాంగం నిరాకరిస్తున్నది. కర్ణాటక వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇచ్చిన గణాంకాలను ఆధారం చేసుకుని ముస్లింలలోని అన్ని తెగల వారిని కూడా కులాల పేరిట గంపగుత్తగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలుగా చిరకాలం క్రితమే కర్ణాటక ప్రభుత్వం తీర్మానించింది. పైగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 'టు బి'గా వర్గీకరించింది. దీనికి పునాది యూపీఏ ప్రభుత్వం నియమించిన రంగనాథ్ మిశ్రా సంఘమే. ఈ సంఘం ఓబీసీలకు ఇస్తున్న 27 శాతం రిజర్వేషన్‌లలో 6 శాతం ముస్లింలకు

# రిజర్వేషన్‌ల మీద కాంగ్రెస్ రగడ

ఇవ్వాలని సిఫారసు చేసింది. అంతేకాదు, ఇస్లాం స్వీకరించిన హిందూధర్మంలోని దళితులను వేరే వర్గంగా పరిగణించి అక్కడ దళితవర్గంగా గుర్తించాల కూడా సిఫారసు చేసింది. దళితులకు ఇస్తున్న రిజర్వేషన్ సౌకర్యాలు వారికీ కల్పించాలని మిశ్రా సంఘం సిఫారసు చేసింది. మిశ్రా కమిషన్‌ను బీజేపీ ఆనాడే వ్యతిరేకించింది. మిశ్రా కమిషన్ కావచ్చు, సచార్ కమిటీ నివేదిక కావచ్చు. ఇవి ముస్లిం రిజర్వేషన్‌లు పెంచాలన్న కాంగ్రెస్ కుట్రకు అనుగుణంగా ఉన్నవే.

ఇంతకు ముందు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన బసవరాజ్ బొమ్మయ్ ముస్లిం రిజర్వేషన్‌ను ఓబీసీ నుంచి కాకుండా ఆర్థికంగా వెనుకబడిన తరగతులలో చేర్చారు. దానినే తిరగతోడి ప్రస్తుత కర్ణాటక ప్రభుత్వం ఐదు శాతం ముస్లిం రిజర్వేషన్లు ప్రతిపాదించింది. ఇదేకాదు, ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్లు కాంగ్రెస్ పాలన వస్తే జరిగేదేమిటో చెప్పేవే. ప్రధాని మోదీ వీటిని పైలట్ ప్రాజెక్టులని ఇటీవల రాజస్తాన్‌లో జరిగిన ఒక ఎన్నికల సభలో వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మొదట కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలలో ముస్లిం రిజర్వేషన్‌లను ప్రయోగాత్మకంగా ఆ పార్టీ అమలు చేయదలిచిందన్నది నిజం. 1975లో దేవరాజ్ అర్స్ కాలం నుంచి ముస్లిం రిజర్వేషన్‌ల వ్యవహారం కర్ణాటకలో నలుగుతున్నదే. ఆ తరువాత రాష్ట్రాన్ని ఏలిన బీజేపీయేతర ముఖ్యమంత్రులంతా దానికి మద్దతు పలికినవారే. అక్కడ ముస్లిం మతోన్మాదం ఊడలు వేయడానికి కారణం ఇదేనేమో అధ్యయనం చేయవలసి ఉంటుంది.

తాజాగా రేగిన ముస్లిం రిజర్వేషన్‌ల వ్యతిరేక వివాదం తరువాత వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ కూడా కలగజేసుకున్నది. రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయం మీద వివరణ కోరాలని ఈ కమిషన్ చైర్‌పర్సన్ హన్సరాజ్ గంగారాం అహీర్ నిర్ణయించుకున్నారు. మొత్తం ముస్లింలందరికీ 2బి కేటగిరీ కింద రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం గురించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుంచి ఆయన వివరణ కోరుతున్నారు. సిద్ధరామయ్య ప్రభుత్వం ముస్లింలలోని అన్ని వర్గాలను ఓబీసీలుగా వర్గీకరించడాన్ని కూడా వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ తప్పు పట్టింది. 2011 జనాభా లెక్కల ప్రకారం కర్ణాటకలో ముస్లింలు 12.92 శాతం ఉన్నారు. నిజానికి ఓబీసీలోనే రిజర్వేషన్ కేటాయింపులలో అసమతౌల్యం ఉందని, దానిని సరిచేయడానికి సూచనలు చేయవలసిందని ఆరేళ్ల క్రితం రోహిణి కమిషన్‌ను నియమించారు. ఈ కమిషన్ తన నివేదికను ఇటీవలనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందించింది కూడా. కాబట్టి ఓబీసీ రిజర్వేషన్ విధానం కూడా పరిపూర్ణం కాదు. 1992లో 50 శాతం రిజర్వేషన్ మించరాదన్న సుప్రీంకోర్టు తీర్పు ఉండనే ఉంది. ఈ సంధి దశలో ముస్లిం రిజర్వేషన్ కోసం వేరొక కోటాలో కోత విధించడం శాస్త్రీయమైనదని చెప్పలేం. మొత్తంగా చూస్తే ఇది ఎన్నికల అంశం కాదు. దీనిని గమనించి ఈ అంశం గురించి మాట్లాడడం మంచిది.

★

13 మే 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




**మంగళసూత్రాలకు మార్క్సిస్ట్ మంత్రం**





| | | |
|---|---|---|
| అయోధ్య రాముని సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము | – | 15 |
| ప్రాణప్రతిష్ఠ గైర్హాజరీ సెగలు | – | 18 |
| మాతృ 'వంద'నం (మహిళ) | – | 28 |
| డీప్ ఫేక్ – కాంగ్రెస్‌కు బిగ్ షాక్ (తెలంగాణ) | – | 30 |
| జగన్...అవినీతిలో 'జెట్' (ఆంధ్రప్రదేశ్) | – | 32 |
| కెవ్వు కేరళీయం | – | 34 |
| చైల్డ్ సెంటిమెంట్‌తో 'శబరి' (సినిమా) | – | 44 |
| భారత క్రికెట్ 'ఖజానా' ఐపీఎల్ జమానా! (క్రీడ) | – | 45 |

# వీళ్లకా ఓటు

నాలుగో విడత పోలింగ్ జరుగుతున్నది. దేశంలో బీజేపీయేతర పార్టీల వాస్తవ రూపం ఒక్కొక్క విడతలో ఒక్కొక్క రూపంలో జాతి ముందు నిలబడుతోంది. మూడో విడత పోలింగ్ నాటికి బయటపడిన కొన్ని నిజాలు విస్తుగొలిపేటట్టు ఉన్నాయి. వీళ్లకా దేశం కొందరు ఓటు వేయాలనుకుంటున్నది? రిజర్వేషన్‌లకు బీజేపీ వ్యతిరేకం అంటూ రాహుల్‌గాంధీ మొదలు రేవంత్‌రెడ్డి వరకు అబద్ధాన్ని దేశం మీద రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. తాము మతం ప్రాతిపదికగా ఇచ్చే ముస్లిం రిజర్వేషన్‌లకు మాత్రమే వ్యతిరేకమని బీజేపీ వివరణ ఇచ్చుకుంటూనే ఉంది. విపక్షాల గోబెల్స్ ప్రచారం అడ్డూఆపూ లేకుండా సాగుతూనే ఉంది. అందరి నోట ఒకటే మాట. బీజేపీ మూడో దఫా అధికారంలోకి వస్తే రిజర్వేషన్‌లు ఎత్తివేస్తుంది. రాజ్యాంగాన్ని మార్చేస్తుంది. ఆ రెండూ కూడా ఎవరి తరమూ కాదు. విష ప్రచారాన్ని ఇంకాస్త పెంచుతూ అయోధ్యను, రాముడిని కూడా వివాదంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. రాముడి పేరు జపం చేస్తే ఉద్యోగాలు వస్తాయా? అని ఒకరు. రాముడు మీకు బాబాయా? సీతమ్మ మీకు పిన్నా అంటూ చెత్త వాగే నికృష్టులు పెరిగిపోతున్నారు. భారత రాష్ట్రపతి మొదలు ప్రధాని, సైనిక దళాల ప్రధాన అధికారి అంతా సనాతనీలేనని ఇంకొక నిరక్షర కుక్షి వాగుతూనే ఉన్నారు. పూంచ్‌లో

## పాక్ అణుబాంబులు వేస్తుంది, జాగ్రత్త!



ఇలాంటి ప్రకటనలని ఎన్నికల వేళ ఆవేశంతో చేసినవని సరిపెట్టుకోవాలా? అది సాధ్యమేనా? ఢిల్లీలో ఉంటే జాతీయవాది, కశ్మీర్‌లో లోయలో నోరెత్తితే వేర్పాటువాది ఫరూక్ అబ్దుల్లా చెప్పిన మాటలు వింటే ఏమనిపిస్తుంది? ‘పాకిస్తాన్ గాజులు వేసుకుని కూర్చోలేదు. మన మీద అణుబాంబు వేయగలదు!’ ఇదీ ఆయన ప్రకటన. ఇదీ ఆయన పాకిస్తాన్‌కు గొంతై భారత్‌ను బెదిరించిన తీరు. పాక్ ఆక్రమిత కశ్మీర్ గురించి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ఒక వ్యాఖ్యకు అబ్దుల్లా స్పందన ఇది. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో విలీనమవుతుందని రాజనాథ్ ఒక పాత ప్రకటననే ఒక సభలో సందర్భవశాత్తు చేశారు. రక్షణమంత్రి (రాజ్‌నాథ్) ఉద్దేశం అదే అయితే అలాగే చేయవచ్చు. మనం ఎవరం ఆపేందుకు? కానీ ఒకటి గుర్తుంచుకోవాలి. వారు (పాక్) గాజులు తొడుక్కోవడం లేదు. వారి దగ్గర అణుబాంబులు ఉన్నాయి. దురదృష్టవశాత్తు అవి మన నెత్తి మీదే పడతాయి!’ అన్నాడు ఆ జేకే మాజీ ముఖ్యమంత్రి. నేషనల్ కాన్ఫరెన్స్, ఆ పార్టీ ప్రభుత్వాలు, దానిని నడిపిన వారి చరిత్ర గమనించిన వారికి ఇలాంటి ప్రకటన విడ్డూరం కాదు. కానీ అబ్దుల్లాల పాక్ భక్తి రోజురోజుకీ తీవ్రమవుతున్న సంగతి మాత్రం స్పష్టమవుతున్నది.

ఫరూక్ ప్రకటనకు ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లా వంత పాడాడు. ఇంతకీ నేషనల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ కారణంగా రేగిన చిచ్చు సంగతి ఈ తండ్రీకొడుకులు గమనించారా? అందులో భారతదేశ ప్రజలతో పాటు, ఇండీ కూటమి ఐక్యత మీద నమ్మకం ఉన్న వారు కూడా గమనించవలసిన కీలక అంశాలు ఉన్నాయి. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ కార్గిల్ శాఖ మొత్తం మూకుమ్మడి రాజీనామా సమర్పించింది. అందుకు కారణం ఏమిటో తెలుసా? అక్కడ పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని పార్టీ అదేశించి నందుకు ఆ శాఖ మొత్తానికి ఆగ్రహం వచ్చింది. రాదా మరి! ఇది లద్దాక్ లోక్‌సభ నియోజక వర్గ పరిధిలోకి వస్తుంది. అక్కడ పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి సెరింగ్ నంగ్యాల్. ఆయన బౌద్ధుడు. కాబట్టే కార్గిల్ శాఖకి మండిపోయింది. ఇక్కడ మే నెల 20న పోలింగ్ జరుగుతుంది. బౌద్ధులంటే మైనారిటీలలో వారే. అయినా మైనారిటీల యందు ముస్లిం మైనారిటీలు వేరయా! అన్నది తెలిసిందే. అందుకే అక్కడే పోటీ చేస్తున్న మహమ్మద్ హనీఫా జాన్‌కు మద్దతు ఇవ్వడానికి నిర్ణయించుకున్నామని కార్గిల్ ఎన్‌సీ శాఖ తేల్చి చెప్పింది. షియా ముస్లిం హనీఫా లద్దాక్ స్థానానికి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు. ‘లద్దాక్‌లో ఇండీ కూటమి అభ్యర్థి నంగ్యాల్‌కు మద్దతు ఇవ్వాలి. ఈ నిర్ణయాన్ని బేఖాతరు చేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయి’ అంటూ ఫరూక్ అబ్దుల్లా పేరుతో పార్టీ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టింది. దీనికి కార్గిల్ ఎన్‌సీ శాఖ కార్యదర్శి, అక్కడ కొత్తగా తెరిచిన దుకాణం లద్దాక్ డెమాక్రటిక్ అలయెన్స్ నాయకుడు ఖమర్ అలీ అఖూన్ లద్దాక్ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా హనీఫాకు మద్దతు ఇవ్వదలిచాం అని సమాధానం ఇచ్చాడు.

# వేసేది?



భద్రతాబలగాల కాన్వాయ్ మీద జరిగితే స్టంట్ అంటూ కొట్టిపారేసే విద్రోహ శక్తులు కూడా నోరు మూయడం లేదు. పుల్వమా దాడి విషయంలో, సర్జికల్ స్ట్రయిక్స్ విషయంలో ఎలాంటి అబద్ధాలు, సైనిక వ్యతిరేక భావాలు వెదజల్లారో ఇప్పుడు కూడా అంతే. పూంచ్‌లో జరిగింది ఒక స్టంట్ అంటున్నాడు పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి చన్ని. అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్నానంటూ జాతిని మోసగించి ఢిల్లీ ముఖ్యమంత్రి అయిన అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడు ఖలీస్తానీ ఉగ్రవాదుల నుంచి కొన్ని కోట్ల రూపాయలు నిధులు తీసుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. ఈ దేశాన్ని రక్షిస్తామని చెబుతున్నది వీళ్లే. తమకి ఓటు వేయమంటున్నది ఈ మూకలే. బీజేపీనీ, మోదీనీ నిరంతరం విమర్శించే దివాంధులు వీళ్లే. వీళ్లకి ఓటు వేయాలని కొందరైనా అనుకోవడం బాధాకరం కాదా? దేశాన్ని అలాంటివాళ్ల చేతులలో పెట్టాలా? సిగ్గుచేటు కాదా? మన జాతికి మనం చేసుకుంటున్న ద్రోహం కాదా? ఓటర్లు ఆలోచించాలి. ఇక్కడ ఇస్తున్న ఈ ప్రకటనలు తాజావి మాత్రమే. సైనికుల త్యాగాన్ని హేళన చేస్తూ, హిందూధర్మాన్ని అవమానిస్తూ, అయోధ్య రామయ్యను నిందిస్తూ, సనాతన ధర్మాన్ని ఆడిపోసుకుంటూ విపక్షాలు చేసిన వ్యాఖ్యలు ఇంకా ఎన్నో ఉన్నాయి. పాక్ అణుబాంబులు వేస్తుంది, జాగ్రత్త!

## అయోధ్య తీర్పును తారుమారు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం



ఐదువందల ఏళ్ల పోరాటం తరువాత, దశాబ్దాల న్యాయ పోరాటం తరువాత అయోధ్య రామజన్మభూమి మీద హిందువులకు హక్కు లభించింది. కానీ దీనిని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నది. ఎప్పటికీ జీర్ణించుకోలేదు కూడా. అలనాడు షాబానో కేసులో రాజీవ్ గాంధీ సుప్రీం తీర్పును పక్కన పెట్టాలని చూసినట్టే, 2019లో అయోధ్య తీర్పు వచ్చినప్పుడు కూడా అలా పక్కన పెట్టే సూత్రం ఏదైనా ఉందా అంటూ అన్వేషణ జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చిరకాలం పనిచేసి, లక్నోలో అటల్ బిహారీ వాజపేయి మీద కూడా పోటీ చేసిన ఆచార్య ప్రమోద్ కృష్ణమ్ జాతి విస్తుపోయే విషయాన్ని మే ఆరో తేదీన (ఏఎన్ఐ వార్తా సంస్థ ద్వారా) బయటపెట్టారు. రామ మందిరం తీర్పు వెలువడిన తరువాత రాహుల్ తనకు అత్యంత సన్నిహితులతో ఒక రహస్య సమావేశం నిర్వహించాడు. సూపర్ పవర్ కమిషన్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేసి ఆ తీర్పును తిరగదోడాలని పథకం వేశాడు. అయితే ఆ పథకం పారలేదు. మోదీ, యోగి పదవుల నుంచి దిగిపోయాక అయోధ్య మళ్లీ మాదే అంటూ వాగిన కొందరు ముస్లిం మతోన్మాదులకీ, ఈ కాంగ్రెస్ మూకకీ మధ్య తేడా ఏముంది?

మే ఆరో తేదీనే అమేఠీ బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ కూడా తన ప్రచార కార్యక్రమంలో ఇదే మాట చెప్పారు. రాహుల్ చేతికి కొద్దిపాటి అధికారం చిక్కినా రామాలయం విషయంలో ప్రతికూలంగానే వ్యవహరిస్తారని చెప్పారు. తిక్రియా అనే గ్రామానికి చెందిన ఒక కాంగ్రెస్ కార్యకర్త చెప్పిన విషయాలనే ఇరానీ తన ప్రచార సభలో చెప్పారు. 32 సంవత్సరాల నుంచి కాంగ్రెస్‌లో పనిచేస్తున్న ఆ కార్యకర్త చెప్పిన ప్రకారం ఏ చిన్న అవకాశం వచ్చినా రాహుల్ అయోధ్య తీర్పును మార్చడానికి ప్రయత్నిస్తారు. సుప్రీం తీర్పును మార్పించి, మళ్లీ అక్కడ మసీదు నిర్మించడానికి ప్రయత్నిస్తారు అని ఆ కార్యకర్త చెప్పారని ఇరానీ వెల్లడించారు. ఇదీ కాంగ్రెస్ అసలు స్వరూపం. ఆ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ. సనాతన ధర్మానికి బద్ధవిరోధి. అయోధ్య రాముడిని ద్వేషిస్తుంది. రాముడంటే భారతీయ ఆత్మ అన్న సంగతిని ఆ పార్టీ ఏనాటికీ ఒప్పుకోదు.

# రాజ్యాంగం మీద కన్హయకుమార్ భక్తి

జవాహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు కన్హయకుమార్ తను పోటీ చేస్తున్న ఈశాన్య ఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గంలో మే6న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఇతడిని బరిలోకి దింపింది. కాబట్టి ఎన్నికల ప్రచారం చేశాడు. ఇందులో తప్పేమీ లేదు. కానీ కన్హయకుమార్ తల వెనుకే పెద్ద ఫోటో ఫ్రేంను ప్రదర్శించారు. అది భారత రాజ్యాంగ పీఠిక. దానిని పెద్దది చేయించి ఇలా పటం కట్టించి వెనక కనిపించేటట్టు పెట్టుకుని ఊరేగుతున్నాడు. ముంబై దాడుల కిరాతకుడు అజ్మల్ కసబ్‌ను ఉరి తీయడం అమానుషం అంటూ సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టినవాడు కన్హయకుమార్. అలాగే పార్లమెంట్ దాడిలో నిందితులుకు ఉరి వేసినందుకు కూడా వీరంగం వేసినవాడు, సోదర విద్యార్థులతో వీరంగం వేయించినవాడు ఇతడే. అసలు భారత్‌ను ముక్కలు ముక్కలు చేస్తామని జేఎన్‌యూలో వీరావేశం ప్రదర్శించిన ఇతడు రాజ్యాంగ పీఠిక పట్టుకోవడం ఏమిటో అర్థం కాదు. రాజ్యాంగం ఇలాంటి చర్యలను, నినాదాలను ఆమోదించిందా? దీనికి కాంగ్రెస్‌తో పాటు, కన్హయకుమార్ కూడా సమాధానం చెప్పాలి. 2019 ఎన్నికలలో సీపీఐ తరపున పోటీ చేసిన కన్హయ ఇప్పుడు కాంగ్రెస్ తరపున పోటీలో ఉన్నాడు. బీజేపీ నాయకుడు ప్రమోద్ తివారీ మీద ఇతడు పోటీ చేస్తున్నాడు.

2019లో కన్హయ బిహార్‌లోని బెగుసరాయ్ నుంచి లోక్‌సభకు పోటీ చేశాడు. ఆనాడు కన్హయ వెంట సినీతారలు, జేఎన్‌యూ విద్యార్థులు పోటెత్తారు. చాలామంది ప్రొఫెసర్లు, జేఎన్‌యూ మాజీలు, పరిశోధకులు, మేధావులు నెల పాటు బెగుసరాయ్‌లో కూర్చుని కన్హయ గెలుపు కోసం చెమటోడ్చారు. డీఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ వంటి అమాంబాపతు విద్యార్థి సంఘాలన్నీ వీధి నాటకాలు గట్రా గట్రా వేషాలతో ప్రచారం చేశాయి. అయినా కేంద్రమంత్రి, బీజేపీ అభ్యర్థి గిరిరాజ్ సింగ్ ఇతడి మీద నాలుగు లక్షల మెజారిటీతో గెలిచారు. కానీ 2024 ఎన్నికలలో దృశ్యం పూర్తిగా మారిపోయింది. ఆ వేషగాళ్లు ఎవరూ ఇప్పుడు కన్హయని అంటకాగడం లేదు. ఆ మేధావులకు, ఉదారవాదులకు కన్హ య కుమార్‌లో భావి భారత వెలుగు కనిపించడం లేదు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు, ఆప్ నేతలు వెంట రాగా కన్హయ నామినేషన్ దాఖలు చేశాడు. నిజమే మన దేశ మేధావులు, ప్రధానంగా లెఫ్ట్ మేధావులు అప్పుడప్పుడు ఒపీనియన్స్ ఛేంజ్



# ఖలిస్తాన్ ఉగ్రవాదుల సన్నిహితుడు కేజ్రీవాల్

ఢిల్లీ లిక్కర్ స్కాంలో పీకల్లోతు కష్టాలు మునిగి ఉన్నాడు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్. స్వచ్ఛమైన రాజకీయాల నుంచి సారా దందా వరకు ఇతడి రాజకీయ ప్రస్థానం సాగింది. ఇప్పుడు కొత్తగా ఖలిస్తానీ ఉగ్రవాదుల నుంచి కోట్ల రూపాయల నిధుల తీసుకున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. నిషేధిత ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ సిఖ్స్ ఫర్ జస్టిస్ సంస్థ నుంచి పార్టీ నిధులు అందుకున్నట్టు ఆరోపణ వచ్చింది. దీనిపై జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ జరపాలని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తాజాగా కేంద్రానికి లేఖ రాశారు. దేవేంద్ర పాల్ భల్లార్ అనే ఉగ్రవాదిని జైలు నుంచి విడుదల చేయించేందుకు కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్‌ఆద్మీ పార్టీ ఖలిస్తానీ ముఠాల నుంచి 1.6 కోట్ల అమెరికన్ డాలర్లు నిధులు తీసుకున్నట్టు తమకు ఫిర్యాదు అందిందని వీకే సక్సేనా కేంద్ర హోంశాఖకు మే ఆరో తేదీన లేఖ రాశారు. 2014–2022 మధ్య ఈ నిధులు ఇచ్చినట్టు ఖలిస్తానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్ను ఆరోపించిన సంగతిని కూడా సక్సేనా ఆ లేఖలో ఉదహరించారు. 2014లో కేజ్రీవాల్ అమెరికాలో పర్యటించినప్పుడు ఖలిస్తానీ ఉగ్రవాదులతో సమావేశమైనట్టు ఇదివరకే ఆరోపణలు వచ్చాయి. అన్నట్టు డబ్బు తీసుకున్నాడు గానీ, సదరు ఉగ్రవాదిని జైలు నుంచి విడుదల చేయించలేదని, కాబట్టి కేజ్రీవాల్ అంతు చూస్తామని పన్నుయే ఒక సందర్భంలో అన్నట్టు వార్తలు వెలువడినాయి. కాబట్టి కేజ్రీవాల్ తిహార్ జైలులో ఉంటేనే క్షేమం కాదా!

# పూంచ్‌లో తాజా దాడి కూ

మే 4వ తేదీన కశ్మీర్‌లోని పూంచ్‌లో భారత వైమానిక దళ కాన్వాయ్ మీద ఉగ్రవాదులు దాడి చేశారు. అనంతనాగ్, రాజౌరీలో పోలింగ్ జరగడానికి మూడు వారాల ముందు ఉగ్రవాదులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఇందులో ఒక జవాను అమరుడయ్యాడు. అయితే ఇది కేవలం 'స్టంట్' అంటూ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు చరణ్‌జిత్ సింగ్ చన్ని హేళన చేశాడు. జలంధర్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ, ఎన్నికలు వస్తే చాలు ఇలాంటి దాడులు జరిగిపోతూ ఉంటాయని, ఇదంతా ఒక స్టంట్ వ్యవహారమని ఆయన వ్యాఖ్యానించాడు. పైగా బీజేపీ ప్రాణాలతో ఆటలాడుకుంటున్నదని కూడా ఆరోపించాడు. ఇదే కాంగ్రెస్ సంస్కృతి అని, చన్ని మెదడు చచ్చిందా? అని బీజేపీ అధికార ప్రతినిధి

# గోవా కాంగ్రెస్‌కు ఈ



దక్షిణ గోవా కాంగ్రెస్ అభ్యర్థి విరియాటో ఫెర్నాండెజ్ ఒక నిజం కక్కేశాడు. 2019 నాటి ఎన్నికలకు సంబంధించిన వివాదమిది. ఇప్పుడు బయటపడింది. భారత రాజ్యాంగం వారి మీద (అనగా గోవా మీద) రుద్దారని విరియాటో చెబుతున్నారు. పోర్చుగీస్ నుంచి విముక్తి జరిగిన తరువాత (1961) భారత రాజ్యాంగాన్ని గోవాలో అమలు చేశారని ఆయన ఆరోపణ. 'మేము (రాహుల్‌తో సమావేశమైనప్పుడు) 12 డిమాండ్లను ఆయన ముందు ఉంచాం. అందులో ఒకటి– ద్వంద్వ పౌరసత్వం. ఇది రాజ్యాంగబద్ధమా? అని రాహుల్ అడిగారు. మేం కాదు అని చెప్పాం. అప్పుడు నేను ఆయనకు వివరించాను. భారత



చేసుకుంటారు. ఇంతకీ ఈ వామపక్ష మేధావులకీ, ఉదారవాదులకీ కాంగ్రెస్ అంటే నచ్చదా ఏమిటి? ఫరవాలేదు, కాంగ్రెస్ కూడా కన్హయకుమార్ ఆశయాలకు, ఆలోచనలకు మద్దతు ఇవ్వగలదు. ఇదంతా చూస్తుంటే రాజ్యాంగకర్తలు అవమానంతో తలదించుకోరా?

## ...డా స్టంటేనట



విమర్శించారు. చిత్రంగా మే 6వ తేదీన చన్నియే మళ్లీ భారత సైనిక దళాల మీద ప్రశంసల వర్షం కురిపించాడు. మన జవాన్లు 40 మంది కశ్మీర్‌లో చనిపోయినప్పుడు తాను పార్లమెంట్‌లో విచారం వ్యక్తం చేశానని దాడి కారకులను పట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని కూడా విమర్శించానని గుర్తు చేసే ప్రయత్నం చేశారు చన్ని. తాను బీజేపీ చేస్తున్నదే స్టంట్ అన్నానని సర్దుకున్నాడు.

## రాజ్యాంగం వద్దట

రాజ్యాంగం జనవరి 26, 1950న అమలులోకి వచ్చింది. గోవా పోర్చుగీస్ పాలన నుంచి 1961లో విముక్తమయింది. మీరు (కేంద్రం) బలవంతంగా మా మీద రుద్దారు.మా గురించి అందులో ప్రస్తావన లేదు' అని చెప్పినట్టు విరియాటో ఏప్రిల్ 23న జరిగిన ఒక ఎన్నికల ప్రచార సభలో చెప్పారు. విరియాటో ద్వంద్వ పౌరసత్వం కావాలని కోరుకుంటున్నారు. అంటే గోవాతో పాటు పోర్చుగీస్ పౌరసత్వం కూడా వీరికి కావాలట. దీని మీదనే ప్రధాని మోదీ తీవ్ర విమర్శలకు దిగారు.

# అయోధ్య వెళ్లినందుకు కాంగ్రెస్ మార్కు శిక్ష



రాధికా ఖెరా (మధ్యలో)

**కాం**గ్రెస్ పార్టీకి సనాతన ధర్మమంటే అంత ద్వేషమా? అయోధ్య రాముడంటే అంత వ్యతిరేకతా? అసలు హిందూధర్మమంటే ఇంత కక్ష ఎందుకు? ఛత్తీస్‌గఢ్ మహిళా కాంగ్రెస్ నేత రాధికా ఖెరా ఇటీవల బయటపెట్టిన విషయాలు దేశాన్ని నివ్వెరపరిచాయి. మీడియాలో ఆ విషయాలు మారుమోగాయి. కాంగ్రెస్ పార్టీలో తన సహచరులలో పురుషాంకారం విపరీతమని నేరుగా పత్రికల వారికి చెప్పిన ఖెరా తరువాత శతాధిక సంవత్సరాల కాంగ్రెస్‌ను ఎడంకాలితో తన్ని బీజేపీలో చేరారు. 'నన్ను ఒక గదిలోకి నెట్టేసి తాళం వేశారు. నన్ను విడిచిపెట్టమని వేడుకుంటూ కేకలు పెట్టాను. తరువాత నాకు జరిగిన ఈ అవమానం గురించి కింది స్థాయి నాయకత్వం నుంచి పై స్థాయి వరకు విన్నవించుకుని న్యాయం కోసం అర్థించాను. కానీ నాకు న్యాయం జరగలేదు. పైగా ఈ విషయాలు చెప్పకుండా మౌనంగా ఉండమని ఆదేశించారు. అందుకే ఇవాళ (మే 4వ తేదీ) ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నాను' అని చెప్పారు రాధికా ఖెరా. ఇంతకీ ఖెరాను బంధించినది సాక్షాత్తు ఛత్తీస్‌గఢ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలోనే. ఆమెను అంతదారుణంగా అవమానించడానికి కారణం అయోధ్య వెళ్లి రాములవారిని దర్శించుకు రావడమే. ఆ పుణ్యకార్యమే ఆమె చేసిన పాపమైపోయింది. ఇంత నీచత్వం ఎక్కడైనా ఉంటుందా?

'అయోధ్య క్షేత్రమంటే రాముడి జన్మభూమి. మనందరికీ ఎంతో పవిత్రమైన క్షేత్రం. అందుకే అక్కడికి వెళ్లకుండా ఉండడం నా వల్ల కాలేదు. కానీ నేను అయోధ్య వెళ్లి వచ్చినందుకు ఇలాంటి దారుణ పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తుందని మాత్రం ఊహించలేదు' అన్నారు ఖెరా. ఇవన్నీ ఏఎన్ఐ వార్తాసంస్థకు వివరించారు.


తాను రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని, ఏనాడూ పార్టీ నియమావళిని ఉల్లంఘించలేదని, నిబద్ధతతో పార్టీ కోసం శ్రమించానని ఖెరా చెప్పారు. నేను కేవలం అయోధ్యను సందర్శించినందుకే, నేను కేవలం హిందువుని అయినందుకే, సనాతన ధర్మాన్ని అవలంబిస్తాను కాబట్టే నాకు న్యాయం జరగలేదు. మీ పోరాటం (కాంగ్రెస్) రాముడితోనా; లేకపోతే ఏదైనా రాజకీయ పార్టీతోనా?' అని ఖెరా ప్రశ్నించారు. తనకు జరిగిన అవమానం మీద అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన తరువాత న్యాయం జరుగుతుందేమోనని ఆమె ఆరు రోజులు ఎదురు చూశారు. ఆరు రోజుల క్రితం కొందరు కాంగ్రెస్ నాయకులకు తనకూ తీవ్ర వాగ్యుద్ధం జరిగిందనీ, వారంతా తనని అవమానించారని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆమె ప్రకటించారు.

ఇంతకీ రాధికా ఖెరా చిన్న నాయకురాలేమీ కాదు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కమ్యూనికేషన్లు, మీడియా కోఆర్డినేటర్ హోదాలో ఉన్నారు. కౌసల్య మాత పుట్టింట ఓ ఆడపడుచుకు పట్టిన గతి ఇది. ఇక్కడ స్త్రీకి రక్షణ లేదు. పురుషులు అహంకారంతో ప్రవర్తిస్తున్నారు. ఆడపడుచులను అణచివేస్తున్నారు. వాటి గురించి నేను వెల్లడిస్తాను' అని అంతకు ముందు ఆమె ట్వీట్ చేశారు. ఛత్తీస్‌గఢ్‌ను కౌసల్య పుట్టినిల్లుగా చెబుతారు. అయితే ఇలాంటి ఒక ఘర్షణ జరిగినట్టు తన దృష్టికి రాలేదని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ సచిన్ పైలట్ వ్యాఖ్యానించడం విశేషం. మహాలక్ష్మీ వందనం పేరుతో మహిళలకు ఏటా లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇస్తున్న కాంగ్రెస్, తన పార్టీలోని మహిళలకు జరుగుతున్న అన్యాయం గురించి మాత్రం మాట్లాడడం లేదని ఛత్తీస్‌గఢ్ బీజేపీ అధికార ప్రతినిధి కేదార్ గుప్తా వ్యాఖ్యానించారు. ★


శ్రీపాద వల్లభుడి ఆశీర్వాదాలతో
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు
మన పిఠాపురం అసెంబ్లీ అభ్యర్థి
ఈవిఏం పై 4వ నెంబర్ నొక్కి అఖండ మెజారిటీతో గెలిపిద్దాం
గాజు గ్లాస్
గుర్తుకే మన ఓటు
పోలింగ్ తేది
మే 13
శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గారు
మన కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి
ఈవిఏం పై 9వ నెంబర్ నొక్కి అఖండ మెజారిటీతో గెలిపిద్దాం
పవన్ కళ్యాణ్ గార్ని లక్ష మెజారిటీతో గెలిపిద్దాం!
పిఠాపురానికి బంగారు భవిష్యత్తునిద్దాం!!
డా. బుర్రా వి. కృష్ణం రాజ్



వికసిత ఆంధ్ర - వికసిత భారత్
ఇది మోడీ గ్యారంటీ
పోలింగ్ తేది
మే 13
ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరగాలంటే
డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి
డా. బుర్రా వి. కృష్ణం రాజ్
(బీజేపీ కన్వీనర్, పిఠాపురం, కాకినాడ పార్లమెంట్)
ఆంధ్రలో 6 పార్లమెంట్ మరియు 10 అసెంబ్లీ కూటమి అభ్యర్థులను
కమలం గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిద్దాం



మత ప్రాతిపదికన రిజర్వేషన్లు తీసుకువస్తామని కాంగ్రెస్/ఇండీ కూటమి ఏ మేనిఫెస్టోలోను చెప్పలేదు. నిజమే. కానీ మైనారిటీలను, ప్రధానంగా ముస్లింల బుజ్జగింపు విధానంలో ఆ పార్టీకి, ఇండీ భాగస్వాములకు ఉన్న చరిత్ర అదే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో చేసిన ప్రయోగాలను బట్టి కాంగ్రెస్‌కు అధికారమిస్తే అప్పుడు దేశమంతా ముస్లింలకు రిజర్వేషన్‌లు అమలు చేస్తుందని గట్టిగా నమ్మవచ్చు. ఇదే అంశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'నెట్‌వర్క్ 18'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే ఇతర వెనుకబడిన వర్గాల(ఓబీసీ) రిజర్వేషన్ సౌకర్యం కుదించి, ముస్లిం రిజర్వేషన్‌లు అమలు చేయాలని చూస్తుందంటూ బీజేపీ ఆరోపించడానికి కారణం దాని పూర్వ చరిత్ర, వర్తమాన విధానాలే కారణమని బీజేపీ సీనియర్ నేత స్పష్టం చేశారు.

# ముస్లిం రిజర్వేషన్లనే రద్దు చేస్తాం

'ఆ విషయం (ముస్లిం రిజర్వేషన్) మేనిఫెస్టోలో ఉదహరించలేదు. కానీ సరిగ్గా దీనినే కర్ణాటకలో చేసి చూపించలేదా?' అని ప్రశ్నించారు అమిత్ షా.

'రాత్రికి రాత్రే కర్ణాటకలోని ముస్లింలందరినీ గంపగుత్తగా వెనుకబడిన వారిని చేసేశారు. ఆ వెనుకబాటుతనం గురించి ఎలాంటి సర్వే జరపలేదు. ఎలాంటి కమిషన్‌ను నియమించలేదు. కేవలం మతాన్ని ఆధారం చేసుకుని ఆ వర్గం ప్రజలంతా వెనుకబడిన వారేనని తేల్చిపారేశారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. ఆ రిజర్వేషన్ కోసం ఓబీసీ రిజర్వేషన్‌ను కుదించారు' అని చెప్పారు అమిత్ షా. అంతకు ముందు అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ముస్లిం రిజర్వేషన్ తెచ్చారు. అక్కడ కూడా ఎవరి రిజర్వేషన్ తగ్గించారు? ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్‌లకు కోత పెట్టారు అని ఆయన గుర్తు చేశారు.

మతం ప్రాతిపదికగా రిజర్వేషన్ ఇస్తే దానిని మేం వ్యతిరేకిస్తామని తాను చెబితే ఆ మాటలను వక్రీకరించి వీడియోను మార్పు చేసి ప్రజల ముందుకు తెచ్చారని అమిత్‌షా ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లింలకు కేటాయించిన నాలుగు శాతం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని తెలంగాణలోనే ఏప్రిల్ 23న జరిగిన సంకల్ప సభలో ఆయన అన్నారు. దీనిని మొత్తం రిజర్వేషన్ సౌకర్యాన్ని ఎత్తివేస్తారని అన్నట్టుగా మార్పు చేశారు. దీని మీద పెద్ద రగడ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా ఢిల్లీ పోలీసుల నుంచి నోటీసులు వచ్చాయి. ఆ నకిలీ వీడియోలోని మాటల ఆధారం గానే ముఖ్యమంత్రి నోరు జారారు. కానీ మత ప్రాతిపదికన కేటాయించిన ఆ నాలుగు శాతం రిజర్వేషన్‌లను రద్దు చేసి వాటిని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు ఇస్తామని అమిత్ షా చెప్పారు.


ఇటీవల తెలంగాణలోని జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచారం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ (మే 3) కూడా ఈ విషయం లేవనెత్తారు. తాను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్‌లకు వ్యతిరేక మంటూ కాంగ్రెస్ ప్రచారం చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వాళ్లు (కాంగ్రెస్) ఓటు బ్యాంక్ కోసం రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారు. కానీ వాళ్లు ఒక విషయం తెలుసుకోవాలని అనుకుంటున్నాను. దళితులకీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు కేటాయించిన రిజర్వేషన్‌లు, మత ప్రాతిపదికగా ముస్లింలకు కట్టబెడతామంటే నేను జీవించి ఉన్నంత వరకు కూడా అది సాధ్యం కానివ్వను' అని హెచ్చరించారాయన.

రాహుల్‌గాంధీ మీద అమిత్‌షా ఇంటర్వ్యూలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆ యువరాజు భారత రాజకీయాల స్థాయిని రోజురోజుకీ దిగజార్చుతున్నారని అన్నారు. ఇలాంటి విషయాలను వాళ్లు పార్లమెంటులో చర్చకు తీసుకురాలేరు. వాళ్లు చేసేదల్లా గందరగోళం సృష్టించడమే. బాయ్‌కాట్‌లు చేయడమే. చర్చలలో పాల్గొనరు. ప్రజలు ఏం మాట్లాడుతున్నారో గమనించరు. అయినా బయట కొచ్చి తమకు న్యాయం జరగడం లేదని గగ్గోలు పెడతారు అని అమిత్‌షా విమర్శించారు. ఈ సందర్భంలోనే ఆయన ఇంటర్వ్యూ చేసిన పత్రికా రచయితకు కూడా చురక వేశారు. ప్రజాస్వామ్యం అంటే ఆరోగ్యవంతమైన చర్చ ఉండాలి. కానీ మీ వంటివారు వారిని(విపక్షాలను) ఏమీ ప్రశ్నించరు. వారిని కూడా వారి వైఖరి గురించి ప్రశ్నించాలి. కానీ మీరు మమ్మల్ని మాత్రమే అడుగుతారు. వారిని ఏమీ అడగరు' అన్నారు హోంమంత్రి.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల విషయంలో రాహుల్ వైఖరిని కూడా అమిత్‌షా తప్పు పట్టారు. 'రాహుల్ గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదు. మిగిలిన చోట్ల మేం ఈవీఎంలతో మాత్రమే విజయం సాధిస్తే, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో ఎందుకు ఓడిపోయాం? అలాగే తమిళ నాడులో కూడా. ఈవీఎంలను ట్యాంపర్ చేసి నెగ్గేటట్టయితే ఏళ్ల తరబడి మేం కేరళలో ఎందుకు గెలవలేకపోతున్నాం? బెంగాల్‌లో ఎందుకు ఓడిపోయాం? ఇలాంటి రాజకీయాలని ఏమనాలి?' అని ప్రశ్నించారాయన. ఈ వాస్తవాలను భారతీయులంతా చక్కగా అర్థం చేసుకుంటున్నారు. కానీ రాహుల్ గాంధీ సలహాదారులను ఆ శత వసంతాల పార్టీ ఎందుకు మార్చడం లేదో అర్థం కాదు అని చురక వేశారాయన.

400 సీట్లు రావాలని బీజేపీ పిలుపునివ్వడం, దానితో రాజ్యాంగాన్ని మార్చేస్తారని విపక్షాలు దాడికి దిగడం గురించి ప్రశ్నించగా, 'మేం ఈ పదేళ్లలో ఏం చేశాం? ఏనాడూ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేయలేదు. మేం చేసినదల్లా 370 అధికరణం రద్దు చేశాం. ట్రిపుల్ తలాక్‌ను నిషేధించాం. మా బలాన్ని ఉమ్మడి పౌరస్మృతిని తేవడానికి ఉపయోగించాం. బ్రిటిష్ కాలానికి చెందిన కాలదోషం పట్టిన చట్టాలను రద్దు చేశాం. అబద్ధాలు చెప్పు. ఆ అబద్ధాలని పెద్ద గొంతుతో చెప్పు. పదే పదే అబద్ధాలే వల్లించు అన్నది రాహుల్ విధానమని అమిత్‌షా విమర్శించారు. ★


మన దేశంలో ప్రతిపక్షాలు సెక్యులరిజం అనే సాలెగూడులో చిక్కుకున్న తర్వాత దేశ సంస్కృతి, సంప్రదాయాలు పట్ల స్పృహ కోల్పోవడమే కాదు, రాముడు ఒక ఊహాత్మక వ్యక్తి అని వాదించే వరకూ వెళ్లిపోయాయి. వారి దృష్టిలో పురాణాలు కూడా కాల్పనిక గాథలే! రామాయణంలో గిరిజన మహిళ శబరికి ఉన్న ప్రాముఖ్యం గానీ, ఆమె ప్రేమగా పెట్టిన ఎంగిలి పండ్లను రాముడు ప్రేమగా ఆరగించడంలోని ఆంతర్యం గానీ తెలియదు. కనుకనే కాంగ్రెస్ నేత రాహుల్ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గిరిజన మహిళ కనుకనే ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించలేదనే అబద్ధపు ప్రచారాలు చేస్తూ వచ్చారు. గిరిజన మహిళ కనుకనే ఆలయ ప్రవేశం కల్పించలేదనే భ్రమను సృష్టించే యత్నం చేశారు.



# అయోధ్య రాముని సన్నిధిలో రాష్ట్రపతి ముర్ము

ఈ అసత్య ప్రచారాలకు తెరదించుతూ మే నెల 1వ తేదీన రాష్ట్రపతి ముర్ము బాలరాముని సందర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రపతి ముర్ము గర్భగుడిలోకి వెళ్లి పూజలు నిర్వహించారు. దీనిని ప్రతిపక్షాలు గుర్తించాలి. ప్రాణప్రతిష్ఠ సందర్భంలో ప్రధాని మోదీ ఎక్కడ అయితే నిలబడి పూజలను నిర్వహించారో, రాష్ట్రపతి కూడా అక్కడే నిలబడి పూజలు చేసి, హారతి ఇచ్చారు. ఈ పర్యటనలో రాష్ట్రపతి సరయు హారతిలో పాల్గొనడమే కాదు, హనుమాన్‌గడిలకు వెళ్లి అక్కడ ఆంజనేయుడికి కూడా పూజాదికాలు నిర్వహించారు.

ఆమె గిరిజన మహిళ కనుక ఆమెకు ఆలయం లోకి ప్రవేశం ఉండదన్న స్థాయిలో రాహుల్ గాంధీ చేసిన ప్రచారం ఈ ఒక్క పర్యటనతో ఛిద్రమై పోయింది. ప్రస్తుతం కులగణన పిచ్చితో రెచ్చిపోతున్న రాహుల్ గాంధీ పచ్చ కామెర్ల కళ్లకు ఆమె ప్రాణ ప్రతిష్ఠకు వెళ్లకపోవడానికి కారణం ఆమె కులమే. అన్య మతాలు మినహా అన్ని కులాల వారికీ భారతదేశంలో ఆలయ ప్రవేశం అమలులో ఉన్న విషయమే. అయితే, ఏ కులం వారు వెళ్లినా అక్కడ ఆలయ సంప్రదాయాలను మాత్రం పాటించి తీరాలన్న నిబంధన ఉన్నది, ఉంటుంది. ఇదేమీ అసహజం కాదు కూడా. కనీసం ఆలయ ఆవరణలో అయినా మన సంస్కృతీ సంప్రదాయాలు కనిపించాలని కోరుకోవడంలో ఏ మాత్రం తప్పులేదు కదా?




రాష్ట్రపతి ముర్ము అయోధ్యలో శ్రీరామ్‌లల్లాను దర్శనం చేసుకున్న సందర్భంగా మాట్లాడుతూ, ‘గుజరాత్‌లో జరిగిన ఒక సభలో రాష్ట్రపతి ముర్ము గిరిజన మహిళ కనుకనే ఆమెను ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించలేదంటూ చేసిన వ్యాఖ్యలను శ్రీరామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి, ట్రస్టీ హోదాలో నేను తీవ్రమైనవిగా పరిగణిస్తున్నాను. ఈ ఆరోపణలు, వ్యాఖ్యలు అసత్యమైనవి, నిరాధారమై నవి, పక్కదోవపట్టించేవి. రాష్ట్రపతి ముర్మును, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను ఇద్దరినీ ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానించం. షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులవారు, అత్యంత నిరుపేదలను కూడా ఆహ్వానించాం. వారంతా వచ్చారు కూడా...’ అంటూ ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ఈ సందర్భంగా వివరణ ఇవ్వడం గమనార్హం.

ఆధ్యాత్మిక, మత విశ్వాసాలు వ్యక్తిగతమైన విషయాలన్న అవగాహన ఉన్నది కనుకనే, రాష్ట్రపతి తనకు నచ్చిన సమయంలో, వ్యక్తిగతంగా ఎటువంటి హడావిడీ లేకుండా వచ్చి శ్రీరాముని సందర్శించు కున్నారన్న విషయం నిర్వివాదం. తనకు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, ఆలయ సందర్శనం పట్ల ఉన్న విశ్వాసాన్ని ఆమె బహిరంగంగా ప్రదర్శించారు. శ్రీరాముని సందర్శించుకున్న తర్వాత, ఆమె తన అనుభవాన్ని సోషల్ మీడియా వేదిక ‘ఎక్స్’పై పోస్టు చేశారు. “ అయోధ్య రామ మందిరంలో దివ్యమైన రామ్‌లల్లా విగ్రహాన్ని సందర్శించినప్పటి భావనలను నేను వర్ణించలేకపోతున్నాను. రామాయణంలో శ్రీరాముడు కేవత్‌తో జరిపిన సంభాషణను, శబరి తను కొరికి మరీ తన రాముడికి ఏరి ఏరి తియ్యటి రేగిపళ్లను ఇవ్వడం వంటి హృదయాన్ని స్పృశించే ఘట్టాలను గుర్తు చేసుకున్నాను. సమాజ విస్తృతమైన హితం కోసం వ్యక్తులందరూ కృషి చేయాలని ప్రోత్సహించే మన సమాజపు సాంస్కృతిక విలువలకు నిలువెత్తు రూపమే రామమందిరం. ఈ యుగంలో, కాలంలో, దేశ సమగ్రాభివృద్ధి, పురోగతిలో భాగం కావడం మన అదృష్టం” అని పేర్కొన్నారు.

గిరిజన మహిళ ముర్మును భారతదేశ తొలి పౌరురాలిగా దేశమంతా అంగీకరించి, స్వాగతించింది. ఆమెను రాష్ట్రపతిగా ప్రతిపాదించి, గెలిపించి, గౌరవించింది భారతీయ జనతా పార్టీ. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ పదే పదే ఆమె గిరిజనురాలని దేశానికి గుర్తు చేయడమే కాదు, దానిని ఆయుధంగా చేసుకుని బీజేపీని, ఆమెను కూడా ప్రత్యక్షంగా, పరోక్షంగా అవమానిస్తూ వస్తున్న రాహుల్ గాంధీకి చెంపపెట్టులా తన పర్యటనతో సమాధానం చెప్పారు.

– జాగృతి డెస్క్


మీ ఓటు
11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను
5వ స్థానానికి తీసుకొచ్చింది
ఇది మన
మోదీ
గ్యారెంటీ
ఈసారి మీ ఓటుతో
భారత్ ప్రపంచంలో
3వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా
అవతరిస్తుంది
మరోసారి
అభివృద్ధి చేసే సర్కార్
మరోసారి మన
మోదీ సర్కార్
కమలం పువ్వుకు ఓటేద్దాం
బిజెపిని గెలిపిద్దాం
Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi


కమలం గుర్తుకే ఓటేద్దాం !
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం...!!
కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ
బీజేపీ అభ్యర్థి
డా॥ వంశి తిలక్ గారిని
అత్యధిక మెజారిటీతో
గెలిపిద్దాం
పోలింగ్ తేది
13-05-2024


ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
కమలం గుర్తుకే ఓటేద్దాం!
వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
అరూరి రమేష్ గారిని
అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం!
పోలింగ్ తేది : 13-05-2024



**తాము ప్రత్యక్షంగా పాల్గొనకపోవచ్చు. కానీ తమ ముందుతరాలు, ఆ ముందుతరాలు పట్టువిడవకుండా శతాబ్దాలపాటు పోరాడి సాధించుకున్న రామమందిరంలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠను చూసి భారతీయులు పులకించారంటే అతిశయోక్తి కాదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారివరకూ సామాన్య ప్రజలు ఒక ఆ పుణ్య కార్యక్రమాన్ని ఉత్సవంలా జరుపుకున్నారు. ప్రతిపక్షాలు... ముఖ్యంగా కాంగ్రెస్ మాత్రం ఆహ్వానం అందినా ఆ కార్యక్రమంలో పాల్గొనలేదు. బుజ్జగింపు ధోరణికి తోడు హ్రస్వదృష్టితో తీసుకున్న నిర్ణయం ప్రస్తుత ఎన్నికలలో వారి మెడకు చుట్టుకుంటున్నది. మెజారిటీ హిందువుల మనోభావాలను పరిగణనలోకి తీసుకోకుండా మైనార్టీలు, వామపక్షవాదుల కోసం వారు తీసుకున్న ఈ నిర్ణయం వారిని కొన్ని తరాలపాటు వెంటాడనుంది.**

# ప్రాణప్రతిష్ఠ గైర్హాజరీ

ఆలయ నిర్మాణానికి, ఏర్పాట్లకు బాధ్యత వహించిన శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సహా దేశం నలుమూలలకు చెందిన ప్రముఖులందరికీ ఆహ్వానాలు పంపింది. అయితే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సీనియర్ నాయకులు సోనియాగాంధీ, అధీర్ రంజన్ చౌదరి కార్యక్రమానికి గైర్హాజరవ్వాలని నిర్ణయించుకున్నారు. ప్రాణప్రతిష్ఠను ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ వ్యవహారంగా అభివర్ణించడమే కాదు, మతమనేది వ్యక్తిగత విషయమంటూ కాంగ్రెస్ పార్టీ ఈ ఆహ్వానాన్ని మన్నించలేదు. ఈ సందర్భంగా విడుదల చేసిన తన అధికారిక ప్రకటనలో కాంగ్రెస్, "...మతమనేది వ్యక్తిగత విషయం. కానీ, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీలు అయోధ్యలో ఆలయాన్ని ఎప్పుడో రాజకీయ ప్రాజెక్టుగా మార్చివేశారు. నిర్మాణం పూర్తికాని ఆలయాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ముందస్తుగానే ప్రారంభించాలనుకోవడం ఎన్నికల లబ్ధి కోసమే. 2019లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఉంటూనే, శ్రీరాముడిని ఆరాధించే కోట్లాదిమంది ప్రజల మనోభావాలను గౌరవిస్తూనే, శ్రీ మల్లిఖార్జున ఖర్గే, శ్రీమతి సోనియాగాంధీ, శ్రీ అధీర్ రంజన్ చౌదరి ఈ ఆర్‌ఎస్‌ఎస్/ బీజేపీ కార్యక్రమానికి ఆహ్వానాన్ని గౌరవపూర్వకంగా తిరస్కరిస్తున్నారు" అని పేర్కొంది.

**ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని రాజకీయం చేసే యత్నం**


ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకావడాన్ని తిరస్కరించడమే కాదు, దానిని రాజకీయ చేసి, బీజేపీపై బురదజల్లేందుకు యత్నించి కాంగ్రెస్ భంగపడ్డ వైనం మనకు తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గిరిజన మహిళ కనుకనే ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమెను ఆహ్వానించలేదంటూ, గుజరాత్‌లో జరిగిన ఒక సభలో రాహుల్ గాంధీ ఆరోపించడం పట్ల శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఖండించారు. షెడ్యూల్డు కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన వర్గాలవారు, కటిక దరిద్రంలో ఉన్నవారికి కూడా ఆహ్వానాలు వెళ్లాయని వారు హాజరయ్యారన్న విషయాన్ని, మందిర నిర్మాణంలో పాలుపంచుకున్న నిర్మాణకార్మికులు కూడా కార్యక్రమానికి హాజరైన సంగతిని ఆయన గుర్తు చేశారు. వాస్తవానికి జనవరి 12వ తేదీన విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలోక్ కుమార్, ఆర్‌ఎస్‌ఎస్ నాయకుడు రామ్‌లాల్, రామమందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఒక బృందంగా వెళ్లి రాష్ట్రపతి శ్రీమతి ముర్మును ఆహ్వానించారు. కానీ, రాహుల్ మాత్రం ఆమె ఆదివాసీ కనుకే ఆమెను ఆహ్వానించలేదంటూ ఇంకా గోబెల్స్‌లా ప్రచారం చేస్తూనే ఉన్నారు. కాగా, ఇటీవలే రాష్ట్రపతి ముర్ము అయోధ్యను దర్శించి పూజాదికాలను నిర్వహించారు.

**కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి**

చరిత్రాత్మక ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాలుపంచుకోకూడదన్న కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం సొంత పార్టీలోనే చాలామందికి రుచించ లేదు. అసంతృప్తిని రగిల్చి అనేకమంది వరుస రాజీనామాలు చేయడానికి కారణమైంది. సనాతన వ్యతిరేక వైఖరితో పార్టీ పట్ల తమకు భ్రమలు తొలిగి పోయాయంటూ రాజీనామా చేసిన నాయకులు, కార్యకర్తలు పేర్కొనడం గమనార్హం. సనాతన ధర్మం పట్ల పార్టీ వైఖరి పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రవాహంలా పార్టీని వదిలిపెడుతున్న వారిని నిలవరించడం ఎలాగో తెలియక కాంగ్రెస్ పార్టీ స్తంభించినట్టు కనిపిస్తోంది. ఇది ఒక ఎత్తు అయితే, ఢిల్లీలో కాంగ్రెస్‌పై ఆరోపణలు, నిందల ఆధారంగా ఏర్పడిన ఆప్ పార్టీతో పొత్తుపెట్టుకున్నందుకు, కన్హయ్యకుమార్ వంటి అభ్యర్థిని నిలిపినందుకు నిరసనగా ఢిల్లీలో రాజీనామాల పరంపర కొనసాగు తున్నది. ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు అరవిందర్ సింగ్ లవ్లీ, నీరజ్ బసోయా తమ పదవులకు చేసిన రాజీనామాలు దీనిని ప్రతిఫలిస్తున్నాయి.

ఇటీవలే, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అయిన గౌరవ వల్లభ్ నాయకత్వం పట్ల అసంతృప్తిని, అసహనాన్ని వ్యక్తం చేస్తూ పార్టీ పదవులన్నింటికీ రాజీనామా చేసి వార్తలలోకెక్కిన విషయాన్ని చూశాం. సనాతన వ్యతిరేక నినాదాలకు తాను మద్దతు ఇవ్వలేనని నిస్సహాయతను వ్యక్తం చేస్తూ, దేశంలో సంపదను సృష్టిస్తున్నవారిపై పార్టీ వైఖరిని వల్లభ్ విమర్శించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను ఉద్దేశించి రాసిన లేఖలో పార్టీ ఆర్థిక వైఖరి తమను ఎలా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నదని పట్టి చూపుతూ, అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠకు గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా విమర్శించారు. తన హిందూ అస్తిత్వాన్ని నొక్కి చెప్తూ, సనాతనానికి సంబంధించిన అంశాలపై పార్టీ మౌనం పట్ల తన



# సెగలు



**సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్**

నిరాశను వ్యక్తం చేశారు. ఈ కారణాలే, ఆయన ఏప్రిల్ 4వ తేదీన భారతీయ జనతాపార్టీలో (బీజేపీ) చేరాలన్న నిర్ణయానికి కారణమయ్యాయి.

అదే పంథాలో, బీహార్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ శర్మ కూడా అయోధ్యలో కార్యక్రమంలో పాల్గొనేందుకు కాంగ్రెస్ తిరస్కరించడమే తాను బీజేపీలో చేరడానికి నిర్ణయాత్మక కారణమైందని పేర్కొన్నారు. రామమందిర నిర్మాణానికి తన మద్దతును నొక్కి చెపుతూ సనాతనుల సమస్యల పట్ల కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించారు.

ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి గౌర్హాజరు కావాలన్న అధిష్ఠానం నిర్ణయాన్ని విమర్శించి నాయకత్వం ఆగ్రహానికి గురైనవారు ఆచార్య ప్రమోద్ కృష్ణమ్. ఈ విమర్శతోనే ఆయన బహిష్కృతులయ్యారు. ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యక్తం చేసిన భావనలను పునరుద్ఘాటిస్తూ, సోషల్ మీడియాలో కృష్ణమ్ చేసిన వ్యాఖ్యలు రాముడు, దేశం పట్ల అతడి నిబద్ధతను నొక్కి చెప్పాయి.

ఒలంపిక్ పతక గ్రహీత, బాక్సర్ అయిన విజేందర్ సింగ్ కూడా కాంగ్రెస్‌ను విడిచి బీజేపీలో చేరిపోవడం ఆ పార్టీకి షాకిచ్చింది. అతడిని మధురలో హేమామాలినికి వ్యతిరేకంగా నిలబెడతాయనే పుకార్లు షికార్లు చేస్తున్న సమయంలో సింగ్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఉన్న కారణం అనూహ్యం కాదు.

గుజరాత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అర్జున్ మోధ్‌వాడియా, కాంగ్రెస్ అధికార ప్రతినిధి, గుజరాత్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా మాజీ అధిపతి రోహన్ గుప్తా వంటివారు పార్టీని విడిచివెళ్లడం అన్నది,–కీలక సామాజిక, సాంస్కృతిక అంశాలతో కాంగ్రెస్ పార్టీ విడివడడం వల్ల అందులో పెరుగుతున్న అసంతృప్తికి సంకేతమని చెప్పవచ్చు.

ఇక యూపీఏ ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేయడమే కాదు, రాహుల్ ప్రియాంకలకు సన్నిహితమని భావించే పలువురు నాయకులు నేడు బీజేపీలో క్రియాశీలకంగా పనిచేస్తుండడం మనం గమనించవచ్చు. తన కుటుంబానికి గల ఐదున్నర దశాబ్దాల బంధాన్ని తెంచుకొని మిలింద్ దేవరా ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేనలో చేరగా, కేరళలో ఏకే ఆంటోనీ కుమారుడు అనిల్ ఆంటోనీ బీజేపీలో చేరి ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. యూపీఏలో మంత్రి పదవులు నిర్వహించిన జ్యోతిరాదిత్య సింథియా, జితిన్ ప్రసాద, ఆర్‌పిఎన్ సింగ్, సునీల్ జాఖడ్, అశ్వినీ కుమార్, హార్దిక్ పటేల్ వంటి వారు కాంగ్రెస్‌ను విడిచిపెట్టడమే కాదు, బీజేపీలో అత్యంత సులువుగా ఇమిడిపోయారు.

**ఈ స్థితికి సైద్ధాంతిక అయోమయమే కారణమా?**

నాయకత్వం, సంస్థాగత విషయాలతో పాటు, రామ మందిరం, అదానీ– అంబానీ అంశాలతో ముందుకు వచ్చిన సైద్ధాంతిక అంశాలైన 'సెక్యులరిజం', 'సోషలిజం' అన్న భావనలతో కాంగ్రెస్ పార్టీ కుస్తీ పడుతున్నదన్నది వాస్తవం.

ఇటీవలి కాలంలో కాంగ్రెస్ పార్టీని విడిచివెళ్లిన సీనియర్ నాయకులలో సంజయ్ నిరుపమ్ ఒకరు. కాంగ్రెస్ పార్టీలో వామపక్షవాదుల ప్రభావం ఇంకా తీవ్రంగానే ఉందని నిరుపమ్ ఆరోపించారు. సిద్ధాంతపరంగా కమ్యూనిజంకు 1991లో కాలం చెల్లిపోయినా, 'నెహ్రూవియన్ సెక్యులరిజం' జీవిత కాలం 70 ఏళ్ల తర్వాత కూడా ఉనికిలో ఉంది. 'రాహుల్ గాంధీ చుట్టూ అనేకమంది వామపక్ష వాదులు పరిభ్రమిస్తుంటారు, వారి ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. అటువంటి వ్యక్తులు రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంపై ఎవరూ ప్రశ్నలను లేవనెత్తకపోయినా, కేవలం కాంగ్రెస్ లేఖ మాత్రమే (కార్యక్రమానికి హాజరు కావడాన్ని తిరస్కరిస్తూ) దానిని బీజేపీ దుష్ప్రచారమని ఆరోపించింది. ఇలా, ఆ ఆధ్యాత్మికక్షణాలు అందకుండా పార్టీ చేసింది' అని సంజయ్ నిరుపమ్ విమర్శించారు.

**పార్టీలో ఏకాభిప్రాయం లేదు**

ప్రాణప్రతిష్ఠకు ఆహ్వానం అందినప్పుడు దానిని తిరస్కరించే ముందు కనీసం వర్కింగ్ కమిటీలో కూడా దీనిని చర్చించలేదన్న విషయాన్ని రాజకీయ విశ్లేషకులు రషీద్ కిద్వాయి పేర్కొనడం గమనార్హం. 'ఆర్గనైజర్' పత్రికతో మాట్లాడుతూ, ఒకవేళ దానిపై చర్చ జరిగి ఉంటే ఒక ఏకాభిప్రాయం వచ్చి ఉండేదని, ఆ తర్వాత ఎవరూ వేలెత్తి చూపే అవకాశం ఉండేది కాదని అభిప్రాయడ్డారు.

రెండేళ్ల కిందట మేలో జరిగిన కాంగ్రెస్ చింతన శిబిరాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఉదయపూర్‌లో జరిగిన ఈ శిబిరంలో ఉత్తర, మధ్య భారతదేశానికి చెందిన 150మంది పార్టీ ప్రతినిధులు జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలలో దహీ హండీ, నవరాత్రి, గణేశ్ చతుర్థి వంటి పండుగలను, క్రతువులను జరిపేందుకు అనుమతి కోరారు. అయితే, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ప్రతినిధులు కొందరు దీనిని వ్యతిరేకించడంతో ఈ ప్రతిపాదన అటకెక్కింది. జైరామ్ రమేష్, ఇతరులు దీనిని సాకారం కానివ్వలేదు. కాంగ్రెస్‌పై పెరుగుతున్న వామపక్ష ప్రభావం, నాయకత్వ అంశాలను గురించి మాట్లాడుతూ, నాయకత్వ స్వభావాన్ని బట్టే పార్టీని చూస్తారు. చాలామంది పార్టీ స్వభావాన్ని మార్చేందుకు యత్నిస్తారు కానీ అంతిమంగా నిర్ణయం నాయకత్వానిదే. ఇందిరాగాంధీ పాలనా కాలంలో కూడా వామపక్షాల ఉనికి ఎక్కువగా ఉండేది. కానీ ఎవరు ఇందిరను వామపక్ష వాది అనలేదు కదా? ఆఖరకు జవాహర్‌లాల్ నెహ్రూ కూడా కమ్యూనిస్టులను ఆమడదూరంలో ఉంచారు, జాతి ప్రయోజనాల విషయంలో ఎప్పుడూ దృఢసంకల్పంతో ఉన్నారు,' అని ఆయన వివరించడం గమనార్హం.

"కాంగ్రెస్ నేడు దేశ ప్రజల మనోభావాలను గుర్తించి, వినియోగించుకో వడంలో విఫలం కావడమే కాదు, దేశ రాజకీయాలలో సీదాగా ప్రయాణించేం దుకు మార్గాన్ని కనుగొనడం పట్ల విముఖంగా ఉంది. ఏమైనా, పార్టీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో పనిచేస్తోంది, కనుక దాని వ్యవస్థలలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉండాలి. కర్ణాటకలో, తెలంగాణలో విజయాలను రాహుల్ గాంధీకి ఆపాదిస్తే, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో పరాజయాలకు అతడే బాధ్యతను, విమర్శలను స్వీకరించాలని కిద్వాయ్ అభిప్రాయపడ్డారు. భారతీయ ఆత్మను గమనించడంలో, గౌరవించడంలో గడచిన ఏడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ దారుణమైన అలసత్వాన్ని చూపుతున్నది. అదంతా వేరు. ఇప్పుడు బాలక్ రాముడి ప్రాణప్రతిష్ఠ ఆహ్వానాన్ని నిరాకరించడం ద్వారా తన పాత వైఖరిని పునరావృతం చేసింది. కానీ ఇది దిద్దుకోలేని తప్పిదం. ఆ వాస్తవాన్ని ఇప్పటికీ ఆ పార్టీ గుర్తించదని అనిపించడం లేదు.

– 'ఆర్గనైజర్' నుంచి


ఫిర్ ఏక్‌బార్ మోదీ సర్కార్
అబ్ కి బార్ చార్ సౌ పార్
తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన
నరసాపురం లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
భూపతిరాజు శ్రీనివాస వర్మ
(M.A, M.A, M.L.I.Sc,B.L)
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం.!
బ్యాలెట్ నెం. 3
కమలం గుర్తుకే ఓటేద్దాం
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం
పోలింగ్ తేది
13-05-2024



# ఓట్ జిహాద్‌కు పిలుపు

భారతభూమి అంతటా వివిధ రూపాలలో దిగిపోతున్న జిహాద్ కోరలు ఎన్నికల వేళ బయట పడుతున్నాయి. ఆ కోరలకు మతోన్మాదులు, వారి పోషకులు మరింత పదును పెట్టాలని కూడా చూస్తు న్నారు. లవ్ జిహాద్, భూజిహాద్ ఇప్పటికే దేశంలో స్వైర విహారం చేస్తున్నాయి. వాటి ఫలితాలు ఏమిటో మనం చూస్తున్నాం. లవ్ జిహాద్‌కు తాజా ఉదాహరణ కర్ణాటకలో జరిగిన నేహా హిరేమఠ్ అనే యువతి దారుణ హత్య. మతం మారబోనని చెప్పినందుకు ఆమె ప్రియుని రూపంలో ఉన్న ముస్లిం మతోన్మాది కళాశాల ప్రాంగణంలోనే, పట్టపగలే చంపేశాడు. 2024 లోక్‌సభ ఎన్నికలలో విజయం పట్ల ఆశలన్నీ దాదాపు ఉడిగిపోయిన క్షణంలో ముస్లిం మతో న్మాదులు, వాళ్ల తైనాతీ సెక్యులర్ పార్టీలు, పాక్ భక్తులు ఓట్ జిహాద్ అస్త్రాన్ని వెలికితీశారు. సెక్యుల రిజం గురించి, రాజ్యాంగ పరిరక్షణ గురించి నిరంతరం ఊదరగొట్టే కాంగ్రెస్, ఎస్‌పీ, ఆర్జేడీ నోళ్లు పడిపోయాయి. బీజేపీని ఓడించాలంటే ముస్లింలంతా గంపగుత్తగా ఓట్ జిహాద్ చేయండి అని ఒక కాంగ్రెస్ మహిళా నేత బాహాటంగానే పిలుపునిచ్చారు. లెస్సపలికితివి అంటూ అక్కడ ఉన్న సెక్యులర్ బిరుదాంకితులు మెచ్చుకున్నారు. కానీ విపక్షం ప్రజాస్వామిక విలువలు పాతాళం కంటే కిందికి దిగిపోయాయని ఈ మాటలు రుజువు చేన్నాయి.

ఉత్తరప్రదేశ్‌లోని ఫరూకాబాద్‌లో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి తరఫున ఎన్నికల ప్రచారం జరిగింది. అందులో మారియా అలామ్ అనే ముస్లిం మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడారు. ఆమె మాటలు దిగ్భ్రమ గొలుపుతాయి. ప్రస్తుత పరిస్థితులలో బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చడానికి ఓట్ జిహాద్ ఏకైక మార్గమని మారియా అలామ్ సుస్పష్టంగానే చెప్పారని ఇండియా టుడే వెబ్‌సైట్ కూడా పేర్కొన్నది. ఈ పిలుపు మీద కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్ కూడా. ముస్లింలంతా మూకుమ్మడిగా ఓట్ జిహాద్‌ను నిర్వహించండి అని ఆమె బాహాటంగానే పిలుపు నిచ్చారు. ఇండీ బ్లాక్ అభ్యర్థి, సమాజ్‌వాదీ నాయకుడు నావల్ కిశోర్ శాఖ్యా తరఫున ఆమె ప్రచారం చేశారు.

పిలుపు ఓట్ జిహాద్ అని. కానీ మధ్యలో ఈ మతోన్మాదాన్ని కప్పిపుచ్చడానికి జాతీయ సమైక్యత, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, మానవతా దృక్పథం, దీని పరిరక్షణ ఆవశ్యకత వంటివి కూడా ఆమె తన ప్రమాదకర ఆలోచనకు అద్ది ఒక ప్రమాదకర ధోరణిని ఈ ఎన్నికల ద్వారా మన ప్రజాస్వామ్య వ్యవస్థలోకి చొప్పించే ప్రయత్నం చేశారు. 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని ప్రజలు అంటున్నారు. కానీ నేను అనేదేమిటంటే, మానవత్వమే ప్రమాదంలో పడిపోయింది. మానవత్వం మీద దాడి జరుగుతున్నది. ఈ పరిస్థితులలో దేశాన్ని రక్షించుకోవాలంటే, గంగా-జమునా ఉమ్మడి సంస్కృతిని పరిరక్షించుకోవాలంటే ఓటు హక్కును తెలివిగా వినియోగించాలి. ఎవరి ప్రభావానికి లోను కాకూడదు. ఎలాంటి ఉద్వేగాలలోను పడిపోకూడదు' అంటూ అసలు విషయంలోకి వచ్చారు. 'సంఘి ప్రభుత్వాన్ని' దించడానికి ముస్లింలు వ్యూహాత్మకంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి. తత్తరపాటు లేకుండా ఓటు వేయాలి. ప్రస్తుతం దేశాన్ని ఏలుతున్న ఈ ప్రభుత్వాన్ని కూల్చడానికి ముస్లింలు ఎలాంటి ఉద్వేగాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి' అని మారియా అన్నారు. ఆ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముఖేశ్ రాజపుత్‌ను సమర్ధిస్తున్న ముస్లింలను సామాజికంగా బహిష్కరించమని కూడా ఆమె ఫత్వాలాంటి సూచన చేశారు. సల్మాన్ ఖుర్షీద్ అధ్యక్షతనే జరిగిన ఈ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్, సమాజ్‌వాదీపార్టీ నాయకులు, ప్రముఖులు కూడా ఉన్నారు. వీరంతా కూడా మారియా చెప్పిన మాటలు చాలా విలువైనవని వెంటనే అంగీక రించేశారు.

మారియా మాటలతో సహజంగానే బీజేపీ ఒక్కటే, మండిపడింది. ఓటర్లను హిందువులు, ముస్లింలు అంటూ విభజిస్తున్నారని విమర్శించింది. కొందరు రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రచారం పోలింగ్‌కు ముందు కాంగ్రెస్, ఎస్‌పీ లేదా ఇండీ కూటమి ఓట్ జిహాద్ అంశాన్ని ముందుకు తెచ్చి బీజేపీకి కొత్త ఆయుధాన్ని అందించాయని భావిస్తున్నారు. ఇంతకీ ఇంతటి మతోన్మాదాన్ని ప్రదర్శించిన మారియా అలామ కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ ఖుర్షీద్ దగ్గర బంధువు. ఫరూకాబాద్ ఉపన్యాసం కేసులో ఈయనని కూడా చేర్చారు పోలీసులు. మరి ఆ ప్రచార సభకు ఈయనే ముఖ్య అతిథి కదా! ఖుర్షీద్ ఘనత తక్కువేమీ కాదు. సీఏఏకి వ్యతిరేకంగా నాడు షాహీన్‌బాగ్‌ను సందర్శించి ఈయన ముస్లిం వనితలందరికీ సంఘీభావం ప్రకటించారు. అప్పుడు ఒక ముస్లిం బాలిక మోదీనీ, అమిత్‌షాని చంపేస్తానంటూ మాట్లాడింది ఈయన సమక్షంలోనే కూడా. ఇప్పుడు తన మేనకోడలి మాటలను ఖుర్షీద్ తమాషాగా సమర్ధించారు. తాను అలాంటి మాటలు ప్రయోగించడం మానేశానని, వాటిని జనం తప్పుగా అర్థం చేసుకుంటున్నారని జిహాద్ అనే పని పట్ల తనకు ఉన్న అవ్యాజమైన ప్రేమను చాటారు. జిహాద్ అంటే ఒక ప్రత్యేక పరిస్థితికి వ్యతిరేకంగా జరిపే యుద్ధమని మాత్రమే అర్థమని ఆయన భాష్యం చెప్పారు. అలాగే మారియా ఉద్దేశం కూడా ఓటుహక్కుకు ఏర్పడిన ప్రమాదాన్ని నివారించడ మేనని కూడా వ్యాఖ్యానించారాయన. మారియా మాటలు ఇండీ కూటమికి వినిపించలేదా అని బీజేపీ అధికార ప్రతినిధి సహజంగానే ప్రశ్నించారు.

గుజరాత్‌లోని ఆనంద్‌లో ఓట్ జిహాద్ మీద ప్రధాని మోదీ చేసిన ప్రతి విమర్శ గమనించదగినది. 'ఈ లోక్‌సభ ఎన్నికలలో అసలు వ్యూహం ఏమిటో ఆ మహిళా నాయకురాలి గొంతు ద్వారా ఇండీ కూటమి బయటపెట్టింది.

ఓట్ జిహాద్‌కు పాల్పడాల మని ఇండీ కూటమి ముస్లింలను ప్రేరేపిస్తున్నది. ఈ పిలుపు ఏదో మదర్సాలో చదువుకున్న చిన్నారి నోటి నుంచి రాలేదు. విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చింది. ఇండీ కూటమి చెబుతున్నదేమిటి? ముస్లింలంతా ఏకమై ఓట్ జిహాద్ చేయాలనే. ఆ కూటమి ప్రజాస్వామ్యాన్ని అవమానించింది. రాజ్యాంగాన్ని కించపరిచింది' అని అన్నారాయన. మారియ ప్రకటనను ఇంతవరకు ఏ కాంగ్రెస్ నాయకుడు ఖండించలేదని కూడా ప్రధాని అన్నారు.

లవ్, భూ, ఇప్పుడు ఓట్- జిహాద్ అనే (పవిత్రయుద్ధం) మాట ముందు ఉన్న విశేషణం ఏదైనా అది మతోన్మాదానికి చెందిన పదబంధం. దీనిని ఏ సెక్యులరిస్టు ఖండించడం లేదు. ఏ పత్రికా రచయిత పట్టించుకోవడం లేదు.

జిహాద్ అనేది నిజంగా ఖుర్షీద్ చెప్పినంత గౌరవ ప్రదమైన అర్థం కలిగిన మాటేనా? జడ్ఏ భుట్టో భారత్ మీద ప్రకటించినది వేయేళ్ల జిహాద్. దీనిని ఏమనాలి?

★




ఇంకా కొన్నేండ్లు పోయాక పురిటి నొప్పులంటే డాక్టర్ ఇంజక్షనిచ్చాకే వస్తాయనీ, శిశోదయాలు వృశ్చిక సంతానం సామెతను గుర్తు చేస్తూ కడుపు కోస్తేనే సాధ్యమనీ. ప్రసవం అంటే జననాంగాల ద్వారా కాక, పొట్ట కోస్తేనే జరుగుతుందనీ అనుకుంటారు. గర్భంలో ఉయ్యాలలూపిన పాపాయిని అంత భద్రంగా, పురిటి నొప్పులతో బద్దలు చేసి, శిశువుకు ఎలాంటి అపాయం రాకుండా, తలను క్రిందికి దించి, తల్లి కనుకూలంగా ఉమ్మినీటితో శిశోదయం జరుగుతుంది.

శిశుకేక విన్న తల్లి దేహం పుచ్చపువ్వులా పులకరించి, గుండెల్లో పాల సంద్రాల్ని నిలుపుకుని, తన బిడ్డ ఆకలి తీర్చే సాధనంగా తయారవుతుందనేది అంతా మరిచేపోయారు.

రక్తసిక్తధారలలో, మాయపొరను చీల్చుకుంటూ మంత్రసాని చేతుల్లోకి జరిగేవి శిశోదయాలు. ఇప్పుడు.. కృత్రిమంగా ఇంజక్షన్లతో నొప్పులు తెప్పించి పురుళ్లు పోస్తున్నారు.

అందుకే నేటి మెటర్నటి హోమ్స్ సేవాకేంద్రాలు కావు. పక్కా వ్యాపార కేంద్రాలు. వాటికి సంబంధించిన చర్చలే జరుగుతున్నాయక్కడ.

డాక్టర్ వరద, రోజు మొత్తం పేషంట్లతోనే గడుపుతుంది. వారి సమస్యలూ వింటుంది. అందుకు శాస్త్రీయ పరిష్కారాలు సూచిస్తుంది. వారి అవసరాల్ని తన అనుభవానికి ఆధునికతను జోడించి తన చదువుతో వైద్యరంగంలో వెలిగిపోతున్నది.

హాస్పిటల్ నుండి వెళ్లగానే, రిలాక్సయి, తన గదిలో, పుస్తకాలతో, కంప్యూటర్లతో కుస్తీ పడుతుంది. ప్రయోగాలు చేస్తుంది. ఆరోజు, ఐ.వి.ఎఫ్. పద్ధతిలో



ఫలదీకరించిన పిండాన్ని ఓ తల్లి కడుపులో ప్రవేశ పెట్టి, మరో పిండాన్ని ట్యూబ్‌లో పెంచుతూ మార్పుల్ని పరిశీలిస్తున్నది. ఒకసారి సిస్టర్ పొరపాటో, డాక్టర్ అజాగ్రత్తో మరే కారణమోగాని, టెస్టుట్యూబ్‌లోని బేబికి ఆక్సిజన్ అందలేదు.

వరద చూస్తుండగానే రెండు నెలల ఆ న్యూ బేబి శ్వాస ఆగిపోయింది. ఆ 'ప్రతిసృష్టి'లో అండాన్ని ఇచ్చిన అమ్మాయి ముక్త అని తెలిసి బాధపడింది.

డాక్టర్ వరద,"ముక్తా! టేకిటీజీ! ఇది ప్రయోగం. మనం అన్నిటికి అనుభూతుల్ని జోడించి చూడొద్దు!" అంటూ ఆ ట్యూబర్స్ బేబిని గ్లవుస్ వేసుకున్న చేతులతో, గోడలోంచి రాలిపడిన ఇటుకను తొలగించినట్లుగా అతి సునాయసంగా తీసి సిస్టర్ కందించింది.

రోజు ప్రయోగాలతో కుస్తీ పడుతుంది వరద. అంతవరకూ ప్రాణంతో కదిలిన జీవి. అప్పుడు తను చూస్తుండగానే నిర్జీవమైపోయినా అదో తేలికపాటి సంఘటనగా చూసింది.

ఆ ప్రయోగంలో ఆమెకు ప్రాణాలు గడ్డి పరకతో సమానం.

అవన్నీ చూస్తూ "మాతో మీకు పనేమిటి డాక్టర్? ఎస్.ఎమ్.ఎస్. పంపించారు" అడిగింది గీర.

"చిన్న పని. మాకు ఆరోగ్యవంతమయిన ఎగ్ డోనర్స్ కావాలి. మానవ దేహంలోని స్త్రీ శరీర నిర్మాణంలోని రెండు అండాశయాల్లోంచి రెండు అండాలు నెలకొకటి చొప్పునా, విడుదలవుతాయి. ఆ అండం, వీర్యకణంతో కలిసి, ఫలదీకరణం చెంది, పిండంగా మారుతుంది.

"ఆ ఫలదీకరించిన పిండం, అద్దె అమ్మ గర్భంలో పెంచబడి, శిశువుగా మారుతుంది. అయితే, ప్రస్తుతం ఒకరికి సంతానం కావటానికి ఒక అండం అవసరం. అండం అవసరమయిన పార్టీ శరీరంలో ఎక్స్‌ఎక్స్ క్రోమోజోములు మాత్రమే ఉన్నాయి. కాబట్టి, ఆమెకెన్నిసార్లు గర్భం వచ్చినా అమ్మాయే పుడుతుంది. కాబట్టి 'వై' క్రోమోజోముల ఫలదీకరించిన అండాన్ని, ఆమె గర్భంలో ప్రవేశ పెట్టటానికి 'అండం' కావాలి. ఆ ప్రయోగానికి ఒప్పుకుని, ఎగ్ డొనేట్ చెయ్యగలరా? అవసరమయినంత ప్రతిఫలం ముడుతుంది.'' వ్యాపార లావాదేవీలను అనుకరించి మాట్లాడుతున్నా, పక్కా వ్యాపారవేత్తలా ఉంటారామె కూడా.




## సంబరాజు లీల (లట్టుపల్లి)

"ఓ.కె. అంతవరకూ బాగానే ఉంది. కానీ ఈలాంటి ప్రయోగాలకు కాలేజి అమ్మాయిలనే ఎందుకు ఎంచుకుంటున్నారు?" ప్రశ్నించింది నాన్సీ.

"సింపుల్. వారికి పెళ్లికాదు. అండాలు వృథా అవుతాయి." చెప్పింది, నవ్వి.

ఒక్కసారిగా ఆమెలోని వ్యాపార ధోరణికి ప్రాణాలుపోయాల్సిన డాక్టర్, అంత తేలిగ్గా ప్రకృతిని తన చేతుల్లోకి తీసుకుని సహజత్వానికి విరుద్ధంగా విజ్ఞానాన్ని మలుచుకున్న తీరుకు ఆశ్చర్యపోయారు.

"దానికి, ఎంత 'పే' చేస్తారు?" వరూధిని అడిగింది.



"మీరు అడిగినంత! ప్రొఫెషనల్స్ అయితే, వారికి ఫిక్స్‌డు రేట్లున్నాయి. మీరు పెళ్లికాని అమ్మాయిలు. అందులోనూ అవసరాలున్న వాళ్లు. అవతల పార్టీకి అవసరముంది. ఇక్కడ జరిగేది మీరిచ్చే 'అండం' ఐ.వి.ఎఫ్ పద్ధతిలో, అంటే, శుక్రకణాన్ని, అండాన్ని – ల్యాబ్‌లో ఫలదీ కరించి, గర్భాశయంలో ప్రవేశ పెట్టటం. 'ఎగ్' డోనర్‌కు, ఎలాంటి పురుష స్పర్శ ఉండదు. అయితే, నేను ప్రస్తుతం కాల్ చేయడానికి కారణం, ఒక జంట ఏ బేబి అయినా సరేనంది. మరో జంటకు మాత్రం ప్రత్యేకించి అబ్బాయి కావాలిట."

"అలా కూడా ఉంటుందా?" ఆశ్చర్యంగా అడిగింది కల్పలత. "మేబీ. ప్రయోగం చెయ్యాలి" చెప్పింది డాక్టర్ వరద.

**'జాగృతి' నిర్వహించిన కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**

“ఇలాంటి షరతులున్న ప్పుడు, డబ్బు ఇవ్వటం, ఎంతలో ఉంటుంది?” నాన్సీ అడిగింది.

“అవి.. ఎలా ఉన్నా, మీ అవసరాలు, డిమాండ్స్ చెప్పండి” అంది వరద.

“ఒక్కో అండానికి, మూడులక్షల వరకు, డిమాండ్ చేస్తాం” చెప్పింది నాన్సి.

“అంత కుదరదు. అయితే, రెండు వరకు ఇప్పించగలం. అది చాల రహస్యంగా ఉంటుంది. అటు ఆ వైపు జంటను మీరు చూడరు. మిమ్మల్ని వాళ్లు చూడరు. ఇద్దరి మధ్య మీడియేటర్‌ను నేనే. వాళ్లకు బేబినిప్పించి, మీకు అనుకున్న డబ్బు, ఇచ్చి పంపగలనంతే” వివరించింది వరద.

“అది.. మీవరంగా మాకూ సమస్య లుంటాయిగా! అవి పునరుత్పత్తికి సంబంధించినవి. మా భావి సంసారిక జీవితానికి సంబంధించినవి. మా దాంపత్యంలో మాతృత్వ జీవితానికి సంబంధించి నవి. ఉండవుగా?”

“అలాంటి ఏ సమస్యలూ రావు. ముందే పదిహేను రోజులూ, ప్రాజెస్తాన్ మాత్రలు, బలవర్ధక మైన ఆహారం, వైటమిన్.. అన్నీ ఇస్తాం. దాని వల్ల సరోగసి మదర్‌కు ఎలాంటి పునరుత్పత్తి సమస్యలు రావు. రెండోది, డొనెట్ చేసే గర్భస్థ పిండం అనువుగా పెరగటానికి. దీని ప్రభావంతో గర్భాశయంలోని లోపలి పొరలు గట్టిపడి ఆరోగ్యంగా ఉంటాయి. ఆ ఆరోగ్యం ముందు ముందు మీకూ ఉపయోగపడుతుంది” చెప్పింది.

“అలాంటి ఏ సమస్యలూ రావు. ముందే పదిహేను రోజులూ, ప్రాజెస్తాన్ మాత్రలు, బలవర్ధక మైన ఆహారం, వైటమిన్.. అన్నీ ఇస్తాం. దాని వల్ల సరోగసి మదర్‌కు ఎలాంటి పునరుత్పత్తి సమస్యలు రావు. రెండోది, డొనెట్ చేసే గర్భస్థ పిండం అనువుగా పెరగటానికి. దీని ప్రభావంతో గర్భాశయంలోని లోపలి పొరలు గట్టిపడి ఆరోగ్యంగా ఉంటాయి. ఆ ఆరోగ్యం ముందు ముందు మీకూ ఉపయోగపడుతుంది” చెప్పింది.



“సరోగసి మదర్స్ ఎన్నిసార్లు గర్భం ధరించ వచ్చు?” అడిగింది గీర.

“మూడుసార్ల కన్నా ఎక్కువగా సరోగసిగా ఉండకూడదు. అద్దె అమ్మలు మూడుసార్లు మాతృదానం చేయవచ్చని ఇండియన్ కౌన్సిలాఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ పర్మిషనిచ్చింది.

“దానికి కొన్ని మార్గదర్శక సూత్రాల్ని రూపొందించింది. అవి– ఒకటి సరోగసి మదర్‌కు నలభై ఐదు సంవత్సరాలు మించకూడదు. రెండు, బంధువులే ఈ బాధ్యత తీసుకుంటే ఇద్దరు తల్లుల మధ్య, తరాల వ్యత్యాసం ఉండకూడదు” చెప్పింది వరద.

“పుట్టే బిడ్డపై హక్కులు ఎవరికుంటాయి?” నాన్సి ప్రశ్నించింది.

“అద్దె గర్భంలోని శిశువుపై హక్కులన్నీ అద్దెకు తీసుకున్న తల్లిదండ్రులవే! అయితే, మరో సంవత్సరంలోపలే, మరోసారి గర్భాన్ని ధరించవచ్చు. అది వారి స్వంతానికి కూడ ఉండవచ్చు” వివరించింది వరద.

“ఎవరికైనా ఈ విషయం తెలిస్తే, అద్దెతల్లి భవిష్యత్తు పాడవదా?” ప్రశ్నిం చింది భద్రి.

“లేదు. అంతా చాలా రహస్యంగా, డాక్టర్ పర్యవేక్షణలో ఉంటుంది. కొత్తదనాన్ని ఆహ్వానించటంలో బెరుకు ఉండి, సంప్రదాయం, ఆచారాలు, సంస్కృతి మట్టి కలుస్తాయనే భయమూ ఉంటుంది. మానవసంబంధాలు దెబ్బ తింటున్నాయనే వాదనా ఉంది” చెప్పింది వరద.

“ప్రసవ సమయంలో గాని, ఇతరత్రా, ఏమైనా ఆరోగ్య సమస్యలు వస్తే...?” కల్పలత ప్రశ్నించింది.

“ప్రసవ సమయంలోగాని, లేదా ఇతర సమస్యల వల్ల ఏమైయినా జరిగినా, మరణించినా ఇన్సూరెన్స్ ఉంటుంది. మా సెంటర్స్‌కు, అంటే, సంతాన సాఫల్య కేంద్రాలకు, ఇండియన్ కౌన్సిలాఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్స్ పర్మిషనిచ్చింది” వివరించింది వరద.

జాలిపడ్డారంతా, అది విని.

కేవలం డబ్బుకోసం ఇంత కష్టపడి ఎవరి బిడ్డనో తనదిగా భావించి తొమ్మిది నెలలు మోసి, మరణిస్తే, ఇన్సరెన్స్‌తో సరిపెడతామా? ప్రసవమంటేనే స్త్రీకి పునర్జన్మ అంటారు.

“అఫ్‌కోర్స్ తప్పదు. అన్ని ఆర్థిక ఒప్పందాల్లాగే ఇదీనూ. వీటిల్లో, అనుబంధాలకు తావుండదు. నిజంగా తన సొంత బిడ్డకు తల్లయినా ఈ బాధ తప్పదుగా? దానిలాగే ఇదీనూ. తేడా ఏమిటంటే, సొంత బిడ్డయితే ప్రేమానుబంధాలతో పెంచుకుంటుంది. అద్దెబిడ్డను మోస్తే, పేగు తెంచుకు పుట్టిన బిడ్డతో బంధం తెంచుకుని, డబ్బు తీసుకుని వెళ్లిపోతుందంతే!” ఎలాంటి భావాలు లేకుండా చెప్పేసింది వరద.

“ఒకవేళ ఎంత కష్టపడ్డా జన్యుపరంగా వికటించి శిశువు మరణిస్తే....” భయంగా అడిగింది వరూధిని.

“తప్పదు, శిశువు జన్మిస్తే ఎలా స్వీకరిస్తారో, రెండో దానినీ అద్దెకు తీసుకున్న దంపతులు భరించాల్సిందే. డబ్బు ఇవ్వాల్సిందే” చెప్పింది వరద.

“ఓ.కె. డాక్టర్! నమస్తే!” లేచారంతా.

“అన్ని సందేహాలు తీరాయిగా?” అడిగింది డాక్టర్ వరద నవ్వుతు.

“తీరాయి!” వాళ్లు చిరునవ్వును సమాధానంగా ఇచ్చి వెళ్లారు.

* * *

డాక్టర్ వ్యాస్, మొదటిసారి విశ్రాంతి సమయంలో ఆ విషయం ఆలోచిస్తున్నాడు. ఇంత వరకతడు ఇలాంటి సమయం దొరికితే, మరో రాకెట్ ప్రయోగ నిర్మాణం గురించి ఆలోచించేవాడు. అతని మెదడు నిండా దాని నిర్మాణం, ప్రయోగం, ప్రయోజనం, పెట్టుబడి అంచనా, రాడార్స్ లాంటివే నిండిపోయేవి.

అతడీ రోజే ప్రభుత్వాలు తన ఉనికిని గుర్తించి, భావితరాల్లో తన తెలివి తేటల్ని, దేశ ప్రయోజనాల కోసం, స్టోర్ చేసుకోవచ్చన్న ఆలోచనల్ని అమల్లో పెట్టటానికి ప్రపంచ ప్రభుత్వాల ప్రపోజల్స్ గురించి, ఆలోచిస్తున్నాడు.

‘నా స్వంత ప్రయోజనం కోసం చేసే ఈ ఆలోచన.. ఇదే మొదటిది – చివరిది కావాలి!’ అనుకున్నాడు.

నిజానికి, డాక్టర్ వ్యాస్, ఇప్పటివరకు యౌవనం వచ్చాక ఈ ఇరవై ఏండ్లలో ఎప్పుడూ ఆలోచించలేదు. కుటుంబమంటే తనకు బంధనమైపోతుందని దాని నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తూ వచ్చాడు. అందులోనూ శృంగారపరమైన కోరికలకు తావివ్వ లేదు. అతనికే ఆశ్చర్యంగా ఉంటుందప్పుడప్పుడు. పసిపిల్లలపై, అమ్మాయిలపై, వ్యక్తిగతంగా, సామూహికంగా జరుగుతున్న అత్యాచారాల గురించి చూస్తుంటే, వింటుంటే మరీను.

కోరిక, వ్యామోహం ఇంత హేయమైనవా?

ఇంతగా ఉచ్ఛం నీచం తెలియకుండా ఉంటాయా? సమయం, వయసు తారతమ్యం ఏవి ఆలోచించరా అనిపిస్తుంది.

అతనికిప్పుడనిపిస్తుంది. నిజమే! తప్పేముంది. తను ‘క్లోనింగ్’ద్వారానో, లేదా జన్యుపరంగా స్పెర్మ్ డొనేషన్‌తో మరో శాస్త్రవేత్తని దేశానికందించొచ్చు. నిజానికి, ఓ పౌరుడిగా అది తన బాధ్యత కూడా. భారతదేశానికి, ప్రపంచానికి శాస్త్రవేత్తల అవసరం ఎంతో ఉంది.

అయితే తనింతవరకు ఎలా ఉన్నాడు?

**(సశేషం)**

# సాహిత్యం ముసుగులో హిందుత్వంపై దాడి

వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో ఎన్నికలవేళ... సాహిత్యం ముసుగులో ... సదస్సుల పేరిట హిందుత్వంపై దాడి జరిగింది. వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో "సమూహ" సెక్యులర్ రైటర్స్ ఫోరం ఏప్రిల్ 28న 'లౌకిక విలువలు – సాహిత్యం' అనే అంశంపై తెలంగాణ రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో హిందువుల ఆరాధ్యదైవం రాముడిని 'సాహిత్య రాముడు– రాజకీయ రాముడిగా' వ్యక్తీక రిస్తూ రిటైర్డ్ తెలుగు ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే,'డీకోడింగ్ రామాయణం' అన్న అంశంపై మాట్లాడటం వివాదానికి దారితీసింది. హిందూ దేవి, దేవతల గురించి ఈ సదస్సులో వ్యంగ్యంగా మాట్లాడారన్న విషయం తెలియడంతో క్యాంపస్‌లో ఉన్న ఏబీవీపీ విద్యార్థులు పలువురు సదస్సు జరుగుతున్న సెనేట్ హాల్లోకి ప్రవేశించి సదస్సును అడ్డుకొని ఫ్లెక్సీని చించి వేసి నిర్వాహకులతో వాదనకు దిగారు. దీంతో కేయూలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సదస్సు నిర్వాహకులు పోలీసుల సహకారంతో ఏబీవీపీ విద్యార్థులను సెనేట్ హాల్ నుండి బయటకు పంపి సదస్సును యథావిధిగా నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో విశ్వవిద్యాలయాలలో ఇలాంటి సదస్సులకు అనుమతి ఇచ్చిన యూనివర్సిటీ అధికారులపై మొదట కేసులు నమోదు చేయాలని ఏబీవీపీ విద్యార్థులు తమను అడ్డుకొని బయటకు పంపిన పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సదస్సు నిర్వహించిన నిర్వాకులపై, సదస్సులో హిందూ దేవి, దేవతలను వ్యంగ్యంగా చిత్రీకరిస్తూ మాట్లాడిన వారిపై పోలీసులు తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి అధికార కాంగ్రెస్‌పక్షాన బరిలో ఉన్న కడియం కావ్యకు మద్దతుగా కేయూలో సాహితీవేత్తలను ఒక తాటిపైకి తీసుకురావడానికి విరసం, అరసం, తెరసంతో పాటు పలు వామపక్ష భావజాలం కలిగిన సాహితీ సంస్థలు కలిసి ఈ సదస్సు నిర్వహించినట్లు సమాచారం తమ వద్ద ఉందని ఏబీవీపీ విద్యార్థులు ఆరోపించారు. ఎన్నికలవేళ పవిత్రమైన విశ్వవిద్యాలయంలో ఇలాంటి సదస్సులు నిర్వహించి ఉద్రిక్తతకు కారకులైన వారిపై, అలాగే ఈ కార్యక్రమానికి అనుమతి ఇచ్చిన కేయూ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌పై కూడా కేసులు నమోదు చేయాలని ఏబీవీపీ కోరింది.

### వీసీ, రిజిస్ట్రార్‌లపై ఫిర్యాదు

సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ పేరుతో నిర్వహించిన సదస్సుకు ఎలక్షన్ అధికారుల అనుమతిలేదని, దాదాపు 300 మంది హాజరైన సదస్సులో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి పాల్గొని ప్రసంగించారని, ఈ సమావేశం నిర్వహణకు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ మౌఖికంగా అనుమతి ఇవ్వడం ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంగించినట్లేనని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎలక్షన్‌అధికారులకు హనుమకొండకు చెందిన డాక్టర్ ప్రసాద్ ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వాలు నిషేధించిన సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సదస్సు అకడమిక్ సమావేశం కాదని, ఇది పూర్తిగా రాజకీయ సమావేశం అని, ఈ సమావేశంలో" సాహిత్య రాముడు– రాజకీయ రాముడు," "డీకోడింగ్ రామాయణ" అనే అంశాలపై హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడిని రాజకీయ దృష్టితో చూస్తూ అసభ్యంగా, వ్యంగ్యంగా మాట్లాడుతూ హిందువుల మనో భావాలను దెబ్బతీసేలా చేశారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో అకడమిక్ సమావేశాలు జరగాల్సిందిపోయి, రాజకీయ సదస్సుల నిర్వహణకు అనుమతి ఇచ్చిన వి.సి ప్రొఫెసర్ రమేష్‌పై, అందులో పాల్గొని ప్రసంగించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డిపై వెంటనే జిల్లా ఎలక్షన్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ సదస్సును అకడమిక్ సదస్సుగా చిత్రీకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. సదస్సు జరపడంలో ఉద్దేశాన్ని గమనించాలని, ఈ సదస్సులో యూనివర్సిటీలోని సాహిత్య విభాగాలైన తెలుగు, హ్యూమానిటీస్, హిందీ, ఆంగ్లం విభాగాల నుండి ఎవరు హాజరు కాలేదని, కనీసం యూనివర్సిటీలో ఉన్న రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు కూడా హాజరు కాలేదని తెలిపారు. ఇతర యూనివర్సిటీల నుండి సాహిత్య విభాగాలకు సంబంధించిన టీచర్లు కూడా హాజరు కాలేదని మరి ఇటువంటి సదస్సు ఏ విధంగా అకాడమిక్ సదస్సు అవుతుందని ఆయన ప్రశ్నించారు. వామపక్ష భావజాలం కలిగిన 300 మంది ప్రతినిధులు మాత్రమే ఈ సదస్సుకు హాజరయ్యారని, అంతే కాకుండా ఈ సదస్సులో రాముడిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని, ఇది అకాడమిక్ సమావేశం ఎలా అవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### నేటి యువతకు మార్గదర్శి శ్రీరాముడు

నేటి యువతకు మార్గదర్శి శ్రీరాముడు అని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త నందివాడ అనంత లక్ష్మి అన్నారు. ఏకశిలా వైభవ మండలి, హనుమకొండ ఆధ్వర్యంలో మే 4న నయీమ్ నగరంలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల ఆడి టోరియంలో 'రామో విగ్రహవాన్ ధర్మః' అనే అంశంపై రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. ప్రారంభ సమావేశానికి సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,





ప్రసంగిస్తున్నవారు డా॥ అనంతలక్ష్మీ, డా॥ కసిరెడ్డి వేంకటరెడ్డి

డాక్టర్ గన్నమరాజు గిరిజామనోహర్ బాబు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఐ.సి.హెచ్.ఆర్ న్యూఢిల్లీ పూర్వ చైర్మన్ ఆచార్య యల్లాప్రగడ సుదర్శన్‌రావు, ప్రధాన వక్తగా ఆధ్యాత్మిక ప్రవచన కర్త నందివాడ అనంతలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీరాముడు ప్రపంచానికే ఆదర్శ మానవుడు అనే అంశంపై ప్రధాన వక్తగా విచ్చేసిన నందివాడ అనంతలక్ష్మి మాట్లాడుతూ, రాముడు ఆదర్శ పురుషుడని ఆయన జీవితం, ఆయన వ్యక్తిత్వం నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రామాయణం పుక్కిట పురాణం కాదని ఇతిహాసం అన్నారు. రాముడి ఆధారాల గురించి కొంతమంది ప్రశ్నించడం ఈ దేశంలోని మెజారిటీ ప్రజల మనోభావాలను అవమానపరిచేలా ఉందన్నారు. శ్రీరాముడి జీవితంతో ముడిపడిన అనేక అంశాలు నిత్యజీవితంలో మనకు ఎదురవుతూ ఉంటాయని, రామాయణం చదివితే వీటన్నిటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సహకారంతో నంగునూరి నాగరాజు, పెనుతోట ప్రమోద్ రూపొందించిన బజరంగీ ద పవర్ ఆఫ్ హిందూ అనే పాటను ఆవిష్కరించారు.

మే 5న జరిగిన సంగోష్టిలో ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఏకశిలా మండలి ప్రధాన కార్యదర్శి సుధీర్ ఆర్య, సౌమిత్రి లక్ష్మణాచార్య తదితరులు పాల్గొన్నారు. ★




22

# రామరావణ యుద్ధం భౌతిక, మానవతావాద ప్రతీక

గగనం గగనాకారం
సాగరం సాగరోపమ।
రామరావణయోర్యుద్ధం
రామరావణయోరివ॥

సముద్రానికి వారధికట్టటంతో, వానర సైన్యం సముద్రాన్ని దాటి, లంకలోకి ప్రవేశించింది. రామరావణ యుద్ధం మొదలైంది. రామరావణ యుద్ధం అంటే ఏమిటి? రావణుడు ఫక్తు భౌతిక వాదానికి ప్రతీక. పరమ శివభక్తుడు కదా అనవచ్చు. పది శిరస్సులను కోసి పరమేశ్వరుడికి ఇచ్చాడు కదా అనీ అనవచ్చు. తపస్సువేరు. జ్ఞానం వేరు. తపస్సు వేరు. ధర్మంవేరు. తపస్సు వేరు, నీతి వేరు. రావణుడు తపస్సంపన్నుడే, కాదని ఎవరన్నారు? ఘోరమయిన తపస్సు చేశాడు. దేవతలను వశం చేసుకున్నాడు. గ్రహాలన్నింటినీ గుప్పిటిలో పెట్టుకున్నాడు. ప్రకృతి శక్తులపై విజయం సంపాదించిన సైంటిస్టు. విశ్వ రహస్యాలను అన్నింటినీ అవగతం చేసుకున్నవాడు. అది ఎందుకు ఉపయోగించింది? పరస్త్రీ వ్యామో హానికి పనికి వచ్చింది. పర రాజ్యాపహరణానికి పనికి వచ్చింది. చిట్ట చివరకు పార్వతీపరమేశ్వరులు నృత్యం చేస్తున్న కైలాసగిరిని సయితం ఎత్తి అవతల పారేద్దామన్న అహంకార ప్రకటనకు పనికి వచ్చింది. అంటే ఏమిటి? ఈ సృష్టి మొత్తాన్ని సంహరించి వేస్తానన్న స్థితికిపోయింది రావణుడి మనఃస్థితి. ధర్మాధర్మాలతో పనిలేదు. మంచిచెడ్డలతో నిమిత్తం లేదు. నీతిలేదు. నియమంలేదు. ఇది భౌతికవాదం కాక మరేమిటి?

ఇంకోటి కూడా ఉంది. రావణాసురుడు వాలితో ఒకసారి యుద్ధానికి దిగాడు. వాలి మాత్రం తక్కువ తిన్నాడా? ఇద్దరూ ఇద్దరే, రావణుడు ఓడిపోయాడు. ఇద్దరూ ఒప్పందం చేసుకున్నారు. "మనం కార్యాలను సమానంగా పంచుకుందాం. రాజ్యాలను సమానంగా అనుభవిద్దాం. ధనాన్ని సమానంగా విభజించు కుందాం. సుఖాలు అనుభవిద్దాం. అచ్చమయిన కమ్యూనిజం ఇది. ఇది కుదిరేదా పెట్టేదా? ఇద్దరూ ఎవరికి వారు నేను మూర్ఖుడిని అంటే నేను మూర్ఖుడిని అనే రకం. ఇలా అమెరికా, రష్యా, అరబ్ దేశాల సమష్టి స్వరూపమయిన వచ్చి భౌతిక వాదానికి ప్రతీక రావణుడు. రావణుడు తన సైన్యంతో మోహరించి నిల్చున్నాడు.

ఇక రాముడి సంగతి. రాముడు ధర్మానికి ప్రతినిధి. కేవలం మోక్షవాది కాదు రాముడు. "నాకు ఈ లోకంతో పనిలేదు. ముక్కు మూసుకుని ఎక్కడో కూర్చుని ఆత్మానందంలో మునిగి ఉంటాను" అని అనుకోడు. అలాగని కేవలం భౌతికవాది కూడా కాదు. రెంటి సమన్వయం. ఒక్క మాటలో.. మానవతావాది. ఈ లోకంలో సుఖాలు అనుభవించ వలసిందే. అయితే వాటిని అనుభవించేటప్పుడు పరలోకం కూడా ఉన్నదని తెలుసుకోవాలి. మనం చేసే పనులకు మనమే ఫలితం అనుభవించవలసి ఉంటుందనే సత్యాన్ని గుర్తించాలి. పునర్జన్మ ఉంటుందని గ్రహించాలి. భౌతిక సుఖాలతోపాటు భగవంతుణ్ణి చేరే మార్గాన్ని కూడా తెలుసుకోవాలి (ఈ రెంటి సమన్వయమే మానవతావాదం).

రావణుని జయించాలంటే కేవలం భౌతికవాదమో, ఆధ్యాత్మికవాదమో పనికిరాదు. ఈ రెంటి సమన్వయతత్త్వం కావాలి. (మానవతావాదం అంటే రాముడే మానవతావాదం. మానవతావాదం అంటే ధర్మమే) మానవతావాదాన్ని జయించే శక్తి రావణునికి లేదు. ఎన్ని శక్తులు సంపాదించినా మానవులను ఎదిరించే శక్తి సంపాదించలేదు, సంపాదించలేదు. రావణునిలాంటి వారికి అలాంటి శక్తి ఉండదు. మానవులపట్ల, మానవత్వం పట్ల రావణునికి హేయదృష్టి. అదే అతని ప్రాణానికి ముప్పు తెచ్చిపెట్టింది. మానవులుగా జన్మించి, మానవ సమాజంలో ఉంటూ రాక్షసులుగానో, దేవతలుగానో మాత్రమే జీవిస్తామంటే అలాంటి వారికి మానవ సమాజంలో నూకలు చెల్లాయనే చెప్పవలసివస్తుంది. రామరావణ యుద్ధంలో మనకు సుస్పష్టమయ్యే విషయం ఇదే.

–వైశంపాయన

జాగృతి జనవరి 1982 సంచిక నుంచి

ఆధ్యాత్మికం

సప్త ఋషులు

# భూతదయాపరుడు కశ్యపుడు



బ్రహ్మ మానస పుత్రులలోని ఆరుగురిలో ఒకరైన మరీచి కుమారుడు కశ్యపుడు. ప్రజాపతుల్లో ముఖ్యుడు. ధర్మపరుడు. ఆయన రచించిన స్మృతి (కాశ్యప స్మృతి)జంతువధ వల్ల కలిగే పాపాలు, వాటి నివారణకు అనుసరించ వలసిన ప్రాయశ్చిత్తాలను వివరించింది. సర్ప బెడద ఎక్కువగా ఉన్న ఆ కాలంలో బ్రహ్మదేవుని గురించి తపస్సు చేసి 'జీవ సంజీవని' మంత్రాన్ని పొంది సర్పదృష్టి సోకినవారిని కాపాడరని పౌరాణిక కథనం. ఆయనకు 'అరిష్టనేమి' అనే పేరు ఉంది.

ఒకసారి త్రికాలవేది అయిన సిద్ధుని దర్శించిన కశ్యపుడు ఆయనను గురువుగా భావించి బ్రహ్మ విద్యారహస్యం, యోగా విద్యా విధానం, పరతత్త్వం గురించి తెలుసుకొని మార్గోపదేశం పొందారు. అలా సిద్ధ సందర్శనా సమ్యక్ జ్ఞానాన్ని పొంది, లోకాలకు మేలు చేస్తూనే తపస్సు కొనసాగించి బ్రహ్మర్షి అయ్యారు. పరశురాముడు క్షత్రియ సంహారం చేసిన తరువాత, తాను జయించిన భూమిని కశ్యపునికి అప్పగించగా, ఆయన దానిని మిగిలిన రాజ వంశాలకు అందచేశాడు.

దయాహృదయులకు జగమంతా తన కుటుంబమనే భావన కలుగుతుందనేందుకు ఈ మహర్షి నిదర్శనం. శాపగ్రస్తుడైన పరీక్షిత్తు మహారాజుప్రాణాలు కాపాడలన్న తపన అలాంటిదే.

# బలగాల విభాగంలోనూ భగవానుడి ధర్మనిరతి

22




కురుక్షేత్రం సంగ్రామంలో తన సాయం కోరిన దుర్యోధనఅర్జునులకు బలగాన్ని పంచడంలో శ్రీకృష్ణుడు అనుసరించిన విధానాన్ని ఎవరెంత వ్యాఖ్యానించినా ఆ చర్య వెనుక ధర్మకాంక్షే దాగుంది.

యుద్ధానికి సహాయం ఆపేక్షించి దుర్యోధనార్జునులిద్దరూ కృష్ణుని దగ్గరకు ప్రవేశించారు. కృష్ణుడు అర్జునుడికే సహాయం చేయాలని తలంచాడు. అందుకని దుర్యోధనుడి రాక గమనించగానే నిద్రపోతున్నట్టు నటిస్తూ పడుకున్నాడు. అర్జునుడు రాగానే రావడానికి కారణం ప్రశ్నించాడు. ఈ నీతిని గురించి ఏమనాలి? క్షుద్రమైన తత్వ మూలంగా పరీక్షించేవారు. దీన్ని కపటం అంటారు. కానీ ప్రపంచమంతా ముక్త కంఠంతో దీన్ని ధర్మమని చాటుకున్నది. 'మహాసంధి' సూత్రాలననుసరించి పూర్ణసైన్యాన్ని దుర్యోధనుడికి ఇచ్చాడు. తాను పాండవులవైపునకు. ఈ సైన్యం కౌరవ పక్షంలో ఉండి చేసిన సహాయం ఎలాంటిదో మనం విచారించనక్కరలేదు.

భగవాన్ కృష్ణుడు ధర్మమని దేనిని ప్రవచించాడో అది ఆయన యుద్ధంలో స్పష్టంగా తేలింది. యుద్ధంలో శస్త్రం ముట్టనని ప్రతిజ్ఞ పట్టిన కృష్ణుడే భీష్మునిపై కత్తికట్టాడు. ప్రతిజ్ఞా భంగం ఒక మహాపాపమని ప్రాజ్ఞులు అంటున్నా శ్రీకృష్ణుని మాత్రం ఇంతవరకు 'పాపి' అని ఎవరూ అనలేదు. 'రాష్ట్రోద్ధరణ' చేసి తీరుతానని ఆయన కఠోర ప్రతిజ్ఞను స్వీకరించాడు. ఆ స్ఫూర్తికి అనుగుణంగా చేసే ప్రతి కార్యమూ ధర్మబద్ధమే. ఒక మహావ్రతాన్ని స్వీకరించిన మనుజుడు అన్యవ్రతాలను వెంటనే పరిత్యజించుతాడు. అవి మహావ్రతమునకు ప్రతిబంధకములైతే.

కౌరవపక్షంలో ఉన్న సమస్త మహారథుల సంహారాన్ని గురించిన కథ యావత్తు అందరికీ తెలిసిందే. బాణసంధానం కూడా చేయనట్టి సందర్భంలో, శిఖండి అండతో భీష్మవధ జరిగింది. ఏదో ఒక ఏనుగును చంపి 'అశ్వత్థామ హత్య' అనే అసత్యవార్తను కల్పించి, ధర్మరాజంతటి సత్యవాది నోటకూడా "అశ్వత్థామ హతోవరోహ కుంజరోవా" అని అనిపించి, దుఃఖాతిశయం వల్ల ద్రోణుడు శస్త్రసన్యాసం చేసి హతుడయ్యాడు.

మాయ పన్ని 'సంధ్య'ను సృష్టించి తలఎత్తిన జయద్రథుని, చితిమీడపడి నశింపనున్న అర్జునుడు వధించాడు. రథం భూమిలో కుంగినప్పుడు కర్ణుని వధించాడు. గదాయుద్ధ నియమాలకు వ్యతిరేకంగా తొడల మీద కొట్టించి ఆతన వధకు కారణమయ్యాడు. పైపై సమీక్షలవల్ల ఇవి అన్యాయాలుగా, అధర్మాలుగా కనిపించడం సహజం, కాని ఇవి సంపూర్ణ న్యాయ సమ్మతాలూ, ధర్మబద్ధాలున్నూ.

ఈలాంటి ఆచరణ ద్వారానే సంవత్సరాల తరబడి అనేక మంది రుషులూ మునులూ పరిరక్షించుతూన్న ధర్మ రాజ్య స్థాపితం పొందింది. మహర్షి వ్యాసుడు దేని కొరకు దుఃఖిస్తూ.

**ఊర్ధ్వ బాహుర్విరౌ ఘ్యేష**
**నచ కశ్చిచ్ఛృణోతుమే**
**ధర్మాధర్మశ్చ కామశ్చ**
**సధర్మః కింనసేన్యతే**

అని అంటూండేవాడో అట్టి ధర్మ రాజ్యాన్ని తన ఈ నీతి ద్వారా భగవాన్ శ్రీకృష్ణుడు స్థాపించాడు. అలాంటి మహాపురుషుణ్ణి అధర్మ ప్రవృత్తిగలవాడని కానీ, అసత్యవాది అనికాని ఎలా అనగలం? ఆయన సత్యవచనం ఉచ్చరించినంత మాత్రాన ఉత్తరాగర్భస్థ మృత పరీక్షిత్తు జీవితుడైనాడే! ఇది చాలదా ఆయన సత్యవాదిత్వాన్ని నిరూపించడానికి? ఇంతవరకు తామన్న ఒక్క మాటకూడా యదార్థంగా తేలని ఈనాటి మహాసత్యవాదులంతా దీన్ని పొల్చిచూచుకుంటే ఎంతో మేలు. అప్పుడు వారు 'సత్యం' అంటే వాస్తవికంగా ఏమిటో తెలుసుకోగలుగుతారు.

**'జాగృతి'**
**31-08-1956 సంచిక నుంచి**

---

శమీకముని కుమారుడు శృంగి శాపకారణంగా పరీక్షిత్తు మహారాజు ఏడు రోజులు మాత్రమే జీవిస్తాడని తెలుసుకున్న కశ్యపుడు తన తపోశక్తితో ఆయనను కాపాడాలని సంకల్పించి, హస్తినకు బయలుదేరాడు. దారిలో బ్రాహ్మణ వేషంలో కనిపించిన తక్షకుడు ఆయన గురించి అడిగాడు. 'కశ్యప వంశంలో పుట్టినవాడిని. నా తపశ్శక్తితో భయంకరమైన సర్పజాతిని నాశనం చేసి జీవజాల ప్రాణాలు కాపాడాను. తక్షకుడు అనే సర్పరాజు పరీక్షిత్తు మహారాజును కాటువేసి చంపుతాడని తెలిసింది. గొప్పరాజు, మహాత్ముడైన పరీక్షిత్తును కాపాడేందుకు వెళుతున్నాను' వివరించాడు. దానికి ఆ బ్రాహ్మణుడు తానే తక్షకుడినని, తన విషజ్వాలలకు ఆహుతైన వారిని విధాత కూడా కాపాడలేడని అంటూ, తన శక్తిని నిరూపించేందుకు సమీపంలోని ఒక వృక్షాన్ని కాటేశాడు. దాంతో ఆ చెట్టుతో పాటు దానిపై ఉన్న పక్షులు రెప్పపాటులో భస్మమయ్యాయ. ప్రతిగా కశ్యపుడు తన మంత్రబలంతో ఆ భస్మంపై నీరు చల్లగా, చెట్టుతో పాటు దానిపై గల పక్షి సంతతి కళకళలాడుతూ కళ్ల ముందు నిలిచింది. కశ్యపుడి శక్తి సామర్థ్యాలను గ్రహించిన తక్షకుడు, 'శృంగి శాపం తిరుగులేనిది. పరీక్షిత్తు మహాత్ముడైనా విధి రాతను తప్పించ సాధ్యం కాదు. ఈ విషయంలో ఇద్దరం నిమిత్త మాత్రులమే. నేను తక్షకుడిగా వెళుతున్నానే తప్ప ఆయన పట్ల వ్యక్తిగత ద్వేషం లేదు. కనుక నీవు నా కార్యానికి అడ్డురావద్దు' అని నచ్చచెప్పి తిప్పిపంపాడు. విధిరాత శిరోధార్యంగా భావిస్తూ, లోకాలకు మేలు చేస్తూనే తమస్సును కొనసాంచి బ్రహ్మర్షి అయ్యారు.


–రామచంద్ర రామానుజ

---

## వివేకానంద సూక్తిశతి

**Men, Men these are waned; everything else will be ready, but strong, vigorous, believing young men, sincere to the backbone, are wanted. A hundred such and the world becomes revolutionised.**

వజ్రతుల్యమైన వందమందేచాలు
మార్చగలను భరతమాత గతిని
యువకులార రండి యువసేనదండుగా
వినుడి స్వామి సద్వివేక వాణి !!





బండిరాజుల శంకర్

'మాతృ' అంటే అపారశక్తి, అద్భుత సంపద.

పూజనీయ, ఆదరణీయ.

వందనం అనేది గౌరవ అభివాదం, ఆత్మీయ అభినందనం.

మాతృవందనం = అపురూప తేజోమయ వనితామూర్తులకు ప్రణుతులు, ప్రశంసనం, ప్రస్తుతి, సంస్తవం. భారతీయ భాగ్య దీప్తి, జాతీయ విస్ఫూర్తి.

యుగయుగాల మానవజాతికి ఉజ్జీవనం

జగజగాల జాగృత జ్యోతికి సంభావనం


అపూర్వ సత్కార గ్రహీతలందరికీ శతాభిషేకం.

సారస్వత లోకాన అత్యంత విశిష్ట ప్రక్రియ. నాటి – నేటి మేటి కలాలకు, కళలకు, సత్కృతులతో భావితరాల కవయిత్రులు / రచయిత్రులకు మేలిమి బాట. భాగ్యనగరంలోని తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్టు ఉమ్మడి నిర్వహణలో షష్టిపూర్తి కలం బలానికి పురస్కృతి. వర్సిటీ ఆవరణలోని కళామందిరంలో సాంస్కృతిక, విద్య, భాష, పాలన రంగాల సుప్రసిద్ధుల సమక్షాన ఇంతటి విలక్షణత. ప్రత్యేకించి ఆహ్వానించి సన్మానించడం ఇది మూడో వసంతమైనా, ఇంతమందికీ ఏకీకృత వేదిక ఇదే ప్రథమం. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు మరెన్నో ప్రాంతాలు; విదేశాల్లోని తెలుగువారందరికీ పర్వదినోత్సాహం కలిగించిన శుభ సందర్భం, బహు సంతోషదాయకం. ప్రధాన నిర్వాహక మహిళామణులు అయినంపూడి శ్రీలక్ష్మి, రాణి నల్లమోతు మాటల్లో....చరిత్రాత్మక తరుణం. గడచిన రెండు సంవత్సరాల్లో ఏర్పాటు చేసిన పురస్కార వేడుకలకు కొనసాగింపుగా ఇప్పటివారి సంఖ్యనీ కలిపితే వందమందిపైగా ప్రజ్ఞాధురీణలను సారెతో అభిషేకించినట్లు!



# మాతృ 'వంద'నం

ఏడు దశాబ్దాల వయసుపైబడిన స్త్రీ రత్నాలను, కలం అలంకృతులను సన్మానించుకోవడంతో పరిపూర్ణత సమకూరింది. మాతృ'వంద'నంగా ఇదంతా రికార్డు సృజించింది. శతవసంత ప్రతిబింబ తెన్నేటి మాణిక్యాంబ, వాగ్గేయ లహరి కర్ర, సంగీత వ్యవహర్తగానేకాక; రచనా వ్యాసంగాన విస్తృత. ఆ మహనీయతతో పాటు పలు అవార్డుల విజేత బీనాదేవిని, ప్రాచీన భాషకు ఆధునికత అద్దిన అరుణావ్యాస్‌ని, ప్రయోగశీల శోభారావు తదితరులను సత్కరించారు. ఏటా 70 పురస్కారాల ప్రదానం యూనివర్సిటీ సంప్రదాయం. అలా 70 ఏళ్లు పైబడిన ప్రతిభావంతులను శతాధికంగా సత్కరించుకోవడం మహత్తర అనుభూతిని పరిపోషించింది. కీర్తికిరీటాన ఇదే కలికితురాయి అని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడు కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టు రమేష్ అభివర్ణించారు. నిర్వహణపరంగా ఎంతో సంతృప్తి, సంతోషం పెంచిన చక్కని కార్యక్రమమని భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ అంతరంగ తరంగం.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్

కలలన్నీ పరిపూర్ణమైన వేళ అని శ్రీలక్ష్మి, నేత్రానంద ప్రదాయకమని రాణి వ్యక్తీకరించారు. సరస్వతీ సమర్చనగా భావించిన మరెందరో సహాయ సహకార సమన్వయాలందించడంతో ప్రాంగణ మంతటా కళకళలూ, తళతళలూ. విద్యాబోధనల విఖ్యాత గౌరి తంగవేలు, అక్షరమకరంద అరవింద, నవీన కథాగానాభిలాషి ఆకెళ్ళ విశాలాక్షి, మహాక్షర ఝరి శ్రీలక్ష్మి ఉంగుటూరి, ఆధ్యాత్మిక రచనా సమాలోచన బుగ్గారపు సులోచన, విభిన్న భావనల పూదోట ఉమాదేవి ఆచంట, సామాజికాంశాల విలక్షణి ద్రోణంరాజు సుబ్బలక్ష్మి, కథల కీలకదీవి డి.సుజాతాదేవి ఆహ్వానిత ప్రముఖులు.

ఇంకా – శాస్త్రాంశాల ధీర విజయలక్ష్మీ ధారా, రచనా సాహిత్య వరలక్ష్మి, మన్నిక కథనాల ముదిత మన్నె లలిత, హృదయభాషి లలితాదేవి మాడభూషి, లలితా సహస్రనామ రాణేశ్వరి ముదిగొండ మల్లీశ్వరి, భారతీయతా ప్రవచనవేణి సత్యవాణి, ఛందస్సుల రచనాంశాల ఉమాదేవి జంధ్యాల, కావ్య చూడా మణులు సత్యవాడ సోదరీమణులు, నాటి సాహిత్యరామ ముదిగొండ సీతారామమ్మ, భక్తి శతక సుమబాల మున్నంగి లలితకళ, ప్రత్యేకతల గంగ ఓల్గా, రుబాయిల కొమ్మ మరుదాడు అహల్యమ్మ, గేయమాలికాదేవి చాడా లలితాదేవి, సారస్వత వారధి దివాకర్ల రాజేశ్వరి... సన్మానితులు.

సామాజిక సేవల రాణి పసుమర్తి పద్మజవాణి, అన్నమార్య శోధనాఝరి శోభాదేవి రేవూరి, రూపకల్పనలకోన మీనా, నవ్యతలపుట్టి పాప ఎర్రంశెట్టి, పద్యనాటక గరిమ ఉప్పలపాటి కుసుమ, సేవారచనల సాగుబడి సంధ్య గోళ్ళమూడి, ధ్యానసాగరమంజరి జీవీ రాజేశ్వరి, ధారావాహికల స్ఫూర్తి భవానీ కృష్ణమూర్తి, వార్తా విషయిక సంచారి అఖిలేశ్వరి, సాహిత్య వనిత సుమన్‌లత; కల, గళకారి ఝాన్సీ కేవీకుమారి; భావ వ్యక్తీకరణల ప్రబల జానకీ ప్రభల, బహుభాషా భూషణ పుట్టపర్తి నాగపద్మిని, పత్రికా రంగవరమాల తిరుమల నీరజ, సాహితీభారతి సి.భవానీదేవి, చామంతుల మత్తడి బి.లీలారెడ్డి – సహా సన్మానిత ప్రఖ్యాతులెందరో.



వయోధిక రీత్యా, జ్ఞాన ఆధిక్యతపరంగా సభావేదికను సుసంపన్నం చేసిన వారెందరో. హైదరాబాద్‌తోపాటు రాజమండ్రి, విశాఖపట్నం, మచిలీపట్నం, ఢిల్లీ, గుర్గావ్; అదేవిధంగా అమెరికాలోని కలంయోధులకు / కళామూర్తులకు గృహాల్లో సత్కారాలయ్యాయి. జార్ఖండ్‌లో కూడా.

పురస్కృతుల స్వీకర్తల్లోనూ పలువురు తమ ప్రాంతాలకు సంబంధించి ప్రదాతలుగా ఉంటు న్నారు. మాడభూషి లలితాదేవి రెండు దశాబ్దాలుగా కథల సంపుటాలకు పురస్కారాలందిస్తున్నారు.మరో ప్రత్యేకత ఏమిటంటే, 75 వత్సరాలు దాటిన సారస్వత మూర్తుల గురించిన పుస్తకాల ప్రచురణ. ఆకాశవాణిలో ధారావాహికంగా అందించిన 150మంది పైగా ధీమంతుల జీవన సందేశాల పుస్తకానికి సహసంపాదకత్వం వహించారు అయినంపూడి శ్రీలక్ష్మి. తన అక్షరయాన్ సంస్థ ద్వారా ఇదివరలోనూ గౌరవ సన్మానాలు నిర్వర్తించిన నేపథ్యముంది. ఆ అనుభవం అనిర్వచనీయమని చెప్తుంటారు నేటికీ. వయసులవారీగా 100, 94, 88, 86,85,80,78,76,75,74,73,72, 71,70... ఇవన్నీ 'మాతృవందనం' అందుకున్నవారి వయో వివరాలు! అప్పటికీ, ఇప్పటికీ పట్టిన కలాన్ని పక్కనపెట్టనివారున్నారు. కళారాధనలోనే జీవితాల్ని చరితార్థం చేసుకుంటున్నవారూ ఎందరెందరో.


అందుకే–

మాతృ అంటే అపారశక్తి, అద్భుత సంపద, ఉజ్జీవనం, సంభావనం.

మునుపు పురస్కృతుల గ్రహీతల్లో – చిలుకూరి శాంతమ్మ, తుమ్మల, చలసాని వసుమతి, రాజ్యలక్ష్మి పోలాప్రగడ, అన్నంగి వెంకట శేషలక్ష్మి, సుశీలభట్టు, విజయభారతి, యల్.సీత, కె.వి.కృష్ణకుమారి, జయప్రద, పెద్దకూరి, చాగంటి కృష్ణకుమారి, సి.ఉమాదేవి, లక్ష్మీరాఘవ, పి.యస్.ఎం.లక్ష్మి, మాణిక్యాంబ, జి.యస్.లక్ష్మి, అమృతలత ఉన్నారు.

వారిలోని మరికొందరు: టి.సి.వసంత, లక్క రాజు నిర్మల, విద్యావతి, ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి, కమలాకర రాజేశ్వరి, వేముగంటి శుక్తిమతి, విజయలక్ష్మి పండిట్, పెబ్బలి హైమవతి, స్వాతి శ్రీపాద, పొత్తూరి విజయ (లక్ష్మి, మణినాథ కోపల్లె, కొల్లూరు వెంకటరమణమ్మ, ఆచంట హేమలతాదేవి, రంగి కమల.

ఇంకా – వాసిరెడ్డి కాశీరత్నం, శారదా శ్రీనివాసన్, డి.కామేశ్వరి, హైమావతి భీమన్న, శారదా అశోక్‌వర్ధన్, చక్రవర్తుల లక్ష్మీ నరసమ్మ, చింతపల్లి వసుంధరా రెడ్డి, ముక్తేవిభారతి, సరస్వతి, పునుగోటి, ముదిగంటి సుజాతారెడ్డి, పరిమళా సోమేశ్వర్, పోల్కంపల్లి శాంతాదేవి, ఆలూరి విజయలక్ష్మి, ఇంద్రగంటి జానకీబాల, మంథా భానుమతి, తమిరిశ జానకి, రాజీవ్, జ్యోత్స్నా, శీలాసుభద్రాదేవి.



అయినంపూడి శ్రీలక్ష్మి, రాణి నల్లమోతు

అదేవిధంగా ఇంకొందరు: యన్.అవరీతలక్ష్మి, వావిలికొలను రాజ్యలక్ష్మి, సుమతీ నరేంద్ర, గంటి భానుమతి, కె.ఎ.ఎల్.సత్యవతి, వనం సావిత్రీనాథ్, తిరునగరి దేవకీదేవి, సుజలగంటి, తెన్నేటి సుధాదేవి, రంగరాజు పద్మజ, కేతవరపు రాజ్యశ్రీ. ఈ అందరూ అప్పట్లో సన్మానాల ద్వారా నవ యువతరంలో నూతనోత్సాహానికి కారకులయ్యారు. ప్రాయంలో, ప్రతిభా వైదుష్యంలో మిన్నగా నిలిచిన ఆ తత్వం వేదికముందు ఉన్న అసంఖ్యాకులకు నేత్రానందం అందించింది. వీనుల విందునూ కలిగించి, అనుభవశక్తిశీలతను చాటిచెప్పింది.

తాజాగా, ఈ సన్మానోత్సాహం పెద్దతరంలోని యువస్వభావానికి కీలక సూచికగా ప్రభవించింది. ***'తల్లీభారతి వందనం, నీ ఇల్లే మా నందనం / మేమంతా నీ పిల్లలం, నీ చల్లని ఒడిలో మల్లెలం / తెలుగుజాతికీ అభ్యుదయం, నవభారతికే నవోదయం / మీకు జయం జయం, అనుసరిస్తాం మేమందరం'*** అనేంతగా గౌరవభక్తిపూరిత వాతావరణం వెల్లివిరిసింది. నాడూ నేడూ అదే ఉత్తేజం, అంతే సముల్లాసం. ★

# డీప్ ఫేక్ –

**డీప్ ఫేక్.. కొన్నాళ్లుగా విరివిగా వినిపిస్తోన్న మాట. అయితే, సెలబ్రిటీలు.. ముఖ్యంగా సినిమా సెలబ్రిటీలు, మహిళలకు సంబంధించిన వీడియోలతో మాత్రమే డీప్ ఫేక్ ప్రయోగాలు చేసేవారు. జనంలో తాము పాపులర్ కావాలనో, లేదంటే ఎదుటివాళ్లను ఆట పట్టించాలనో, కాదంటే ఏదో ఒక సెన్సేషన్ సృష్టించే ఉద్దేశ్యంతోనో ఆకతాయి పనులకు పాల్పడేవాళ్లు. కానీ, ఇప్పుడు ఎన్నికల వేళ.. ఆకతాయిలు, ప్రత్యర్థులు బరితెగిస్తున్నారు. ప్రజల్లో ఎదుటివారిని కించపరిచే విధంగా కావాలనే డీప్ ఫేక్ టెక్నాలజీని వినియోగించుకుంటున్నారు. ఓటర్లను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.**



గడిచిన దశాబ్దం.. దశాబ్దంన్నర కాలంగా ఎన్నికల ప్రక్రియలో నైతికత అనేది మాయమవుతోంది. నిజాయతీ, ముక్కుసూటితనం, న్యాయంగా ఎదుర్కోవడం అనే అంశాలు భూతద్దం పెట్టి వెతికినా ఒకటీ అరా మినహా కనిపించడంలేదు. ఎక్కడ చూసినా, ఏ సభలో గమనించినా.. ఏ నాయకుడి ప్రసంగంచూసినా అనైతికత, ప్రత్యర్థి పార్టీలపై విద్వేష పూరిత ప్రసంగం, లేనివి ఉన్నట్లు.. ఉన్నవి లేనట్లు భ్రమించేలా చేయడం వంటివే గోచరిస్తున్నాయి.

ఇక, దశాబ్దకాలం నుంచి చూస్తే.. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువైపోయింది. ప్రతి ఎన్నికల్లోనూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియాను విరివిగా వినియోగించుకుంటున్నాయి. ప్రజలను తమవైపునకు తిప్పుకునేందుకు, ఓటర్లను ఆకర్షించేందుకు, తమ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసేలా చూసేందుకు సామాజిక మాధ్యమాలను ఎక్కువగా వినియోగించుకుంటున్నాయి.అయితే, కొన్ని పార్టీలు సోషల్ మీడియాలో తమ ప్రచారాన్ని పాజిటివ్ దృక్పథంతో పాటు.. తమ పార్టీ గొప్పలు చెప్పుకోవడానికి, ఉన్న పరిస్థితులను వివరించడానికి మాత్రమే వినియోగించుకుంటున్నాయి. కానీ, కొన్ని పార్టీలు మాత్రం విలువలు మరిచిపోతున్నాయి. తప్పుడు ఫోటోలు, తప్పుడు వీడియోలు, తప్పుడు కంటెంట్‌ను, తప్పుదారి పట్టించే కంటెంట్‌ను ప్రచారం చేయడానికే తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుంటున్నాయి. ఇన్నాళ్లుగా ఇమేజ్‌ల రూపంలోనో, వీడియోల రూపంలోనో, తప్పుదారి పట్టించే కంటెంట్ రూపంలోనో ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేసేవారు. అయితే, గూగుల్ ఫ్యాక్ట్‌చెక్ ట్రైనర్లు, గూగుల్ ఫ్యాక్ట్‌చెక్ ఎక్స్‌పర్ట్‌లు ఆ ఫేక్‌న్యూస్‌ను డీబంక్ చేసేవారు. కానీ, తొండముదిరి ఊసరవెల్లి అయినట్లు ఫేక్ న్యూస్, మిస్ ఇన్ఫర్మేషన్, డిస్ ఇన్ఫర్మేషన్ కాస్తా.. మరింత డీప్‌గా తయారయ్యింది. డీప్‌ఫేక్ వీడియోలు తయారు చేసేదాకా వచ్చింది. నాయకులు చేసిన ప్రసంగాన్ని తప్పుదారి పట్టించే విధంగా మార్పులు, చేర్పులు చేస్తున్నారు. అందరూ దానిని నిజమని నమ్మే మాదిరిగా తయారుచేస్తున్నారు. సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో షేర్ చేస్తూ ,ప్రజలను, ఓటర్లను, సోషల్ మీడియా వాడకందార్లను తప్పుదోవ పట్టిస్తున్నారు.

ఈ సార్వత్రిక ఎన్నికల్లోనూ ఈ తరహా అనుభవం ఎదురయ్యింది. కాంగ్రెస్‌పార్టీ నేతలు, సోషల్ మీడియా బాధ్యులు బరితెగించారు. ఏకంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలనే తప్పుదోవ పట్టించారు. ఆయన ప్రసంగాన్ని డీప్‌ఫేక్ వీడియోగా మార్చేశారు. వాస్తవానికి ఆయన చేసిన ప్రసంగమే అయినా.. అందులో నుంచి కొంత భాగాన్ని తొలగించి వక్రీకరించారు. ఫలితంగా తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీని డీప్ ఫేక్ ఇష్యూ వెంటాడుతోంది. ఏకంగా ఢిల్లీ పోలీసుల నుంచి సాక్షాత్తూ ముఖ్యమంత్రి సహా మరో నలుగురికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు.

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గత నెలలో బీజేపీ మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావు ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. ఆ తర్వాత సిద్దిపేట బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మైనారిటీలకు కూడా రిజర్వేషన్లు కల్పించారని, తాము తొలగించి, ఆ మొత్తాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సర్దుబాటు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ వీడియో క్లిప్‌ని కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్ డీప్ ఫేక్ సాఫ్ట్‌వేర్‌తో అమిత్‌షా ప్రసంగాన్ని మొత్తం ఎడిట్ చేసింది. మైనార్టీల ప్రస్తావన లేకుండా.. చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను ఎత్తివేస్తామని అమిత్‌షా అన్నట్లుగా మార్చివేసి, ఆ వీడియోను కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పోస్ట్ చేశారు.

అమిత్ షా ప్రసంగంగా రూపొందించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాన్ని కాంగ్రెస్‌పార్టీ నేతలు మరింతగా షేర్ చేస్తూ.. దేశంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే.. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు ఎత్తివేస్తారంటూ ప్రచారం చేశారు. అయితే, వీడియో కేంద్ర హోం మంత్రికి సబంధించినది కావడంతో.. ఆ మంత్రిత్వ శాఖ పరిశీలించి, అది నకిలీ వీడియోగా గుర్తించింది. ఆ శాఖతో పాటు, బీజేపీ బాధ్యులు కూడా ఢిల్లీ పోలీసులకు ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులతో ఢిల్లీ పోలీసులు ఈ డీప్‌ఫేక్ వీడియో అంశంపై ఏప్రిల్ 27వ తేదీన కేసు నమోదు చేశారు. ఇండియన్ పీనల్ కోడ్ – సెక్షన్ 153,465, 469, 171, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ – చట్టంలోని సెక్షన్ 66 కింద ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ వీడియోను అప్‌లోడ్ చేసిన, షేర్ చేసిన సోషల్ మీడియా అకౌంట్ల సమాచారం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ పోలీసులు ఎక్స్, ఫేస్‌బుక్‌కి నోటీసులు పంపించారు.

తొలుత ఈ డీప్‌ఫేక్ వీడియోను తెలంగాణ కాంగ్రెస్ అఫీషియల్ ఎక్స్ హ్యాండిల్ లో పోస్ట్ చేసినట్లు గుర్తించారు. ఆ తర్వాత ఆ వీడియోను మిగతా రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా టీమ్‌లు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనేతలు తమ ప్లాట్‌ఫామ్‌లకు షేర్ చేసినట్లు నిర్ధారణకు వచ్చారు.

ఈ క్రమంలోనే ఏప్రిల్ 29వ తేదీన ఢిల్లీ పోలీస్ స్పెషల్ సైబర్ యూనిట్ అధికారులు హైదరాబాద్‌లో కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్ గాంధీభవన్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా బృందానికి చెందిన నలుగురికి నోటీసులు జారీచేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్ చార్జి మన్నె సతీశ్‌తో పాటు.. ఆ టీమ్ సభ్యులు నవీన్, శివకుమార్, తస్లీమాను విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చారు. అలాగే, తన ఎక్స్ హ్యాండిల్‌లో ఆ వీడియో పోస్ట్ చేశారన్న కారణంగా సీఎం రేవంత్‌రెడ్డికి కూడా నోటీసులిచ్చారు. మే 1వ తేదీన ఢిల్లీ పోలీసుల ముందు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో సీఎం చిక్కుల్లో పడ్డారు.

మే 13వ తేదీన లోక్‌సభ ఎన్నికలకు ప్రచారం జరుగుతున్న సమయంలో.. ఢిల్లీ పోలీసులు నోటీసులు జారీచేయడం, విచారణకు వెంటనే హాజరు కావాలని పేర్కొనడంపై చర్చ జరిగింది.

**సుజాత గోపగోని, 6302164068**

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్



ఎన్నికలున్నాయన్న కారణంగా గడువు అడిగినా ఢిల్లీ పోలీసులు గడువు ఇవ్వలేదని టీపీసీసీ లీగల్ టీమ్ చెబుతోంది. మే 1న సీఎం రేవంత్‌రెడ్డి గానీ, నోటీసులు అందుకున్న సోషల్ మీడియా టీమ్ గానీ ఢిల్లీ వెళ్లలేదు. అయితే, అదేరోజు.. టీపీసీసీ లీగల్ టీమ్ ఢిల్లీ పోలీసులకు లేఖ పంపించింది. ఆ నోటీసులను పరిశీలిస్తున్నామని, విచారణకు హాజరు కావడానికి పదిహేను రోజులు గడువు కావాలని ఆ లేఖలో పేర్కొంది.

ఇదే సమయంలో ఈ వ్యవహారంలో ఊహించని ట్విస్ట్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కేంద్ర



హోం శాఖ మంత్రి అమిత్ షా డీప్‌ఫేక్ వీడియో కేసు కొత్త మలుపు తిరిగింది. నిందితులను అరెస్ట్ చేసేందుకు ఢిల్లీ పోలీసులు ఈనెల రెండో తేదీన హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు చేరుకున్నారు. అయితే, వారిని అంతకుముందే హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో, ఈ కేసులో హైడ్రామా మొదలైంది. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్ చార్జి మన్నె సతీశ్, కన్వీనర్ నవీన్‌తో పాటు.. ఆ టీమ్‌కు చెందిన తస్లిమా, గీత, శివను సిటీ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు అదుపులోకి తీసుకుని సీసీఎస్ ఆఫీస్‌కు తరలించారు. ఊహించని ఈ పరిణామంతో ఢిల్లీ పోలీసులు బిత్తరపోవాల్సి వచ్చింది. మొత్తానికి ఈ పరిణామం ఢిల్లీ పోలీస్ వర్సెస్ తెలంగాణ పోలీస్‌గా తయారయ్యింది. ఢిల్లీ పోలీసులు వస్తున్నారని తెలుసుకొని.. ముందుగానే తెలంగాణ సీసీఎస్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు భావించారు. దీంతో నిందితులను ఎలా అరెస్ట్ చేయాలన్న దానిపై ఢిల్లీ పోలీసులు సందిగ్ధంలో పడిపోయారు. సాయంత్రం దాకా సీసీఎస్ పోలీస్ స్టేషన్ ముందు పడిగాపులు కాసారు. ఢిల్లీ పోలీసులు తిరిగివెళ్లకపోవడంతో.. సాయంత్రం దాకా కాంగ్రెస్ సోషల్ మీడియా టీమ్‌ను ప్రశ్నించిన సీసీఎస్ పోలీసులు.. సాయంత్రానికి వాళ్లను అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ పోలీసుల అరెస్టును నిరోధించేందుకే తెలంగాణ పోలీసులు వాళ్లను ముందుగానే అరెస్ట్ చేశారన్న వాదనలు అప్పుడు వినిపించాయి.

డీప్‌ఫేక్ వీడియో అంశం తీవ్ర చర్చనీయాంశం కావడం.. రోజురోజుకీ రిజర్వేషన్ల రద్దు వివాదం రాజుకుంటున్న నేపథ్యంలో అమిత్ షా స్పందించారు. రాహుల్ గాంధీ తమపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశం ఉంటే బీజేపీ ఈ పదేళ్ల పాలనలో చేసేదని చెప్పారు. కానీ తమ ప్రభుత్వానికి అలాంటి ఆలోచన లేదని అమిత్‌షా స్పష్టత ఇచ్చారు. ఆయనతో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఈ రిజర్వేషన్ల వివాదంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన ఆయన, సీఎం పేరును ప్రస్తావించ కుండా రిజర్వేషన్ల విషయంలో ఆర్ఎస్ఎస్‌పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. స్వార్థంతో ఆర్ఎస్ఎస్ మీద మాట్లాడుతున్నారని, వివాదం సృష్టించి లబ్ధిపొందాలని చూస్తున్నారని.. కొట్టిపారేశారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తి అవాస్తవమని క్లారిటీ ఇచ్చారు. రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అవసరమైనంత కాలం రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు.

మరోవైపు.. అమిత్‌షా డీప్‌ఫేక్ వీడియో ఎక్కడ నుంచి వచ్చిందనే విషయం బయటపడింది. ఆ ఫేక్ వీడియోను మొదట పోస్ట్ చేసినది తెలంగాణ నుంచేనంటూ సోషల్ మీడియా సంస్థ 'ఎక్స్' ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులకు నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక ఆధారంగా ఢిల్లీ పోలీసులు చర్యలు చేపట్టారు. మొదట పోస్ట్ చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. అయితే, ఆ వీడియో ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు ముందు పోస్ట్ చేశారన్న దానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎక్స్, ఫేస్‌బుక్‌లను స్పెషల్ సెల్ పోలీసులు ఆదేశించారు. ఈ మేరకు 'ఎక్స్' సంస్థ ప్రాథమిక నివేదిక ఇచ్చింది. ఒక ల్యాండ్‌లైన్ ఐపీ అడ్రస్ నుంచి ఈ వీడియో పోస్ట్ అయినట్టుగా పేర్కొంది. దీంతో ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు మళ్లీ 'ఎక్స్'కు లేఖ రాశారు. కచ్చితంగా ఎవరి ఐపీ అడ్రస్ నుంచి వచ్చింది? ఎక్స్‌లో పోస్ట్ చేసిన తర్వాత ఎంతమంది వీక్షించారు? ఎవరెవరు షేర్ చేశారు? కామెంట్లు/లైకులు తదితర సమగ్ర వివరాలు ఇవ్వాలని కోరారు. మరోవైపు.. ఈ డీప్‌ఫేక్ వీడియో ప్రసంగం సృష్టికర్తను అరెస్టు చేశారు. అమిత్ షా వీడియోను ఏఐసీసీ సోషల్ మీడియా విభాగం జాతీయ సమన్వయకర్త అరుణ్‌రెడ్డి డీప్‌ఫేక్ చేశారని పోలీసులు నిర్ధారించారు. ఆయనను అరెస్ట్ చేశారు. దీని వెనుక కాంగ్రెస్ ప్రముఖుల హస్తం ఏమైనా ఉందా అనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

మెదక్ సభలో అమిత్ షా చేసిన ప్రసంగానికి సంబంధించిన వీడియోను అరుణ్‌రెడ్డి ఎడిట్ చేసినట్లు చేసి, ఆ వీడియోను ఏఐసీసీ, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేశారని ఢిల్లీ పోలీసులు చెప్పారు. వీడియో సృష్టికర్త అరుణ్‌రెడ్డి కాగా దాన్ని వైరల్ చేసింది మాత్రం తెలంగాణకు చెందిన వ్యక్తేనంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'ఎక్స్' ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులకు నివేదించింది.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**




సార్వత్రిక, రాష్ట్రశాసనసభ ఎన్నికల సందర్భంగా ఎన్‌డిఏ కూటమి ప్రజాగళం పేరుతో రాష్ట్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం బిజేపీ, తెదేపా, జనసేన కార్యకర్తల్లో మంచి జోష్‌ను నింపింది. బీజేపీ తరపున ప్రధాని నరేంద్రమోదీ రాజమండ్రి, అనకాపల్లిలో మే 6న జరిగిన సభల్లో ప్రసంగించారు. పీలేరు, విజయవాడల్లో 8న రోడ్‌షోలో పాల్గొన్నారు. ధర్మవరంలో మే 5న జరిగిన సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కడప జిల్లాలో, కర్నూలు జిల్లా ఆదోని సభల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొన్నారు. బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, ఎన్‌డిఏ లోక్‌సభ, అసెంబ్లీ అభ్యర్థులు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు లక్షలాది జనం సభల్లో పాల్గొన్నారు. 40 డిగ్రీల పైనే ఉన్న ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయక నాయకుల కోసం వేచి ఉండి తమ మద్దతు తెలిపారు. కూటమి నాయకులకు జేజేలు పలుకుతూ తమ మద్దతును తెలియచేస్తూ, రాష్ట్రాన్ని ఆవహించిన దుష్టపాలన పోవాలనే ఆకాంక్షను వెల్లడించారు. ప్రజాగళం వేదికలపై కూటమి నాయకులు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. పాలించడం చేతకాక ఎన్నికల్లో ఓట్ల కొనుగోలుకు సంక్షేమ పథకాల పేరుతో నగదును బదిలీ చేసినట్లు ఆరోపించారు. అయిదేళ్లుగా రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు,అధికారపక్ష నాయకుల భూకబ్జాలు, అవినీతి, ల్యాండ్, వైన్, మైన్, శాండ్ దోపిడీని ఎన్‌డిఏ నాయకులు ప్రస్తావిస్తూ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు.

# జగన్..

దేశ, రాష్ట్రాల అభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యమని, ఈ ఎన్నికల్లో రెండు చోట్ల ఎన్డీయే కూటమి అధికారంలోకి రాబోతోందని బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అవినీతిని జెట్ స్పీడ్‌తో పరిగెత్తించిందని, అభివృద్ధి సున్నా, అవినీతి వంద శాతమని రాజమహేంద్రవరం, అనకాపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో వ్యాఖ్యానించారు. 'వైసీపీ సర్కారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. వైసీపీ ప్రభుత్వానికి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ తెలియదు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసింది. కేంద్ర ప్రాజెక్టుల అమలులో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేసింది. పోలవరం కోసం కేంద్రం రూ.15వేల కోట్లు ఇచ్చింది. కానీ, ఆ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది. రాజధానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇవ్వాలనుకుంది. కానీ, కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందుకోలేక పోయింది. మూడు రాజధానులు పేరిట ఏపీని లూటీ చేశారు. రాష్ట్రంలో మద్యం నిషేధిస్తామని అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ హామీని విస్మరించి మద్యం సిండికేట్‌గా తయారైంది. దిల్లీ- ముంబయి కారిడార్ మాదిరి విశాఖ-చెన్నై కారిడార్ నిర్మాణం చేపడతాం. చెన్నై-కోల్‌కతా హైవే, రాజమహేంద్ర వరం విమానాశ్రయం ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఏపీకి మోదీ గ్యారంటీ, చంద్రబాబు నేతృత్వం, పవన్ విశ్వాసం ఉన్నాయి. కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కూటమికి ఓటేయండి " అని మోదీ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, పదేళ్ల క్రితం దేశాన్ని కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేసిందని విమర్శించారు. ఈడీ.. ఈడీ.. అంటూ ఇండియా కూటమి గగ్గోలు పెడుతోందని, కాంగ్రెస్ నేతల వద్ద గుట్టల కొద్దీ డబ్బు బయట పడుతున్నాయని, ఆ పార్టీ నేతల డబ్బును మెషీన్లు కూడా లెక్కపెట్టలేక పోతున్నాయి. రాజమహేంద్రవరం సభలో ప్రధాని మోదీ, ముందుగా గోదావరి మాతకు, ఆదికవి నన్నయ్యకు ప్రణామాలు చెబుతూ 'ఇక్కడి నుంచే ఇప్పుడు కొత్త చరిత్ర లిఖించబోతున్నాం' అంటూ మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు.

అవినీతి ప్రభుత్వం ఇంటికి వెళ్లడం ఖాయమని, ఈ ఎన్నికల్లో 25 లోక్‌సభ, 160 స్థానాల్లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీఏ గెలుపును ఎవరూ ఆపలేరని, వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా తమ కూటమి ముందుకు సాగుతుందన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన కలయికతో అమరావతి, పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, తెలుగుభాష




అమలు, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకుని ప్రజలకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్ అంటూ ధ్వజమెత్తారు. వైసీపీ ఉత్తరాంధ్ర ద్రోహి అని, సాగునీటి ప్రాజెక్టుల కోసం టీడీపీ హయంలో రూ.2500కోట్లు ఖర్చు పెడితే, జగన్ ప్రభుత్వం రూ.500కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ప్రజల భూముల పత్రాలపై జగన్ ఫోటో ఎందుకని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఎంత డబ్బు ఖర్చుపెట్టినా జగన్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం అమలవుతున్న పోస్టల్ బ్యాలెట్‌లో కూడా ఉద్యోగులంతా కూటమికే ఓట్లు వేస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.

భారతదేశమే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా మోదీ పట్ల ఆదరణ పెరుగుతోందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. భారత శక్తిని ప్రపంచానికి చాటిన గొప్ప పాలనాధ్యక్షుడు మోదీ అని, ఆయన కారణంగానే భారత్‌కు శత్రుదేశాలపై పోరాడ గలిగిందని ప్రశంసించారు. ఆర్టికల్ 370 రద్దు విప్లవాత్మక నిర్ణయంగా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల మోదీ చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం రాష్ట్రంలో అమలుచేస్తున్న పథకాల పేర్లను జగన్ తన ఇష్టానుసారంగా మార్చేసుకున్నారన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ, దేశానికి నరేంద్ర మోడీ అవసరం ఎంతైనా ఉందని, భారత్‌ను సుస్థిర ఆర్థికాభివృద్ధి కలిగిన శక్తిగా మార్చడంలో ఆయన మేధస్సు ప్రపంచాన్ని ఆకర్షించిందన్నారు. దేశంలో తయారీ

**టీఎస్. భూషణ్**






# అవినీతిలో 'జెట్'

రంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ, ఏపీలో మూడు పార్టీల కలయికను చారిత్రాత్మక అవసరంగా అభివర్ణించారు. దుష్ట పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు. నరేంద్రమోదీ స్ఫూర్తి, చంద్రబాబు యుక్తి, పవన్ కల్యాణ్ శక్తి ప్రస్ఫుటంగా కనిపిస్తోందన్నారు. అయిదేళ్లుగా ఈ ప్రభుత్వం అన్నివర్గాలను దెబ్బ తీసిందని, పేదలపై ఆర్థికభారాలు మోపిందని, ప్రకృతి వనరుబను దోపిడి చేసినట్లు ఆరోపించారు.

**జగన్ సర్కార్ అవినీతి మయం: అమిత్ షా**

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తీవ్ర అవినీతిలో మునిగిపోయిందని, భూకబ్జాలు, మద్యం, ల్యాండ్, మైన్స్ మాఫియా చెలరేగిపోయాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. ఈ గూండాగిరి, అరాచకాలను అరికట్టేందుకు, రాజధానిగా అమరావతిని పునర్నిర్మించేందుకు, తిరుమల వేంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడేందుకు, ఉన్నతమైన తెలుగు భాషను పరిరక్షించేందుకే బీజేపీ,తెదేపా, జనసేన కూటమిగా ఏర్పడినట్లు ధర్మపురి ప్రజాగళ సభలో చెప్పారు. జగన్ సర్కారు ఇంగ్లిషు మీడియం పేరుతో తెలుగును అంతం చేయాలని చూస్తోందని, కానీ బీజేపీ ఉన్నంత వరకు తెలుగు భాషకు ఎలాంటి ప్రమాదం లేదని అన్నారు. 'పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడిలాంటిది. రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం దీనిని మంజూరు చేయగా, జగన్ మోహన్‌రెడ్డి తన అవినీతితో దీనిని ముందుకు సాగకుండా చేశారు. రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను జగన్ పూర్తిగా నిర్లక్ష్యం చేశారు పనుల్లో జాప్యానికి ఆయన అవినీతే కారణం. రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ నాయకత్వంలో ప్రభుత్వాలు ఏర్పాటైన రెండేళ్లలో పోలవరంను పూర్తి చేసి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తాం. ఏపీలోని మొత్తం 25 ఎంపీ స్థానాలలో కూటమి అభ్యర్థులను గెలిపించండి. హంద్రీనీవా సుజల స్రవంతి, ఇతర ప్రాజెక్టులను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం. చంద్రబాబునాయుడు అభివృద్ధికి చిరునామా. రాష్ట్ర విభజన తర్వాత విభజిత ఏపీకి గట్టి పునాదులు వేసి, రాష్ట్రాన్ని ఆర్థికంగా పటిష్టం చేశారు. కానీ... జగన్ వచ్చి ఈ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు. జగన్ పాలనలో ఏపీలో అభివృద్ధి శూన్యం. పెట్టుబడులు సున్నా.. అవినీతి మాత్రం కొండంత! రూ.13.50 లక్షల కోట్లు అప్పు తీసుకొచ్చి జనం నెత్తిన మోపారు. మౌలిక సదుపాయాలు కల్పించలేదు. రాష్ట్రంలో ల్యాండ్ మాఫియా పెట్రేగిపోతోంది. మద్యపాన నిషేధం చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. అది చేయకపోగా.. మద్యం సిండికేట్ అవినీతికి పాల్పడుతున్నారు. ఆరోగ్యశ్రీకి నిధులు ఇవ్వక పోవడంతో ఆస్పత్రుల్లో పేదలకు అడ్మిషన్ ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. లోక్‌సభకు సంబంధించి ఇప్పటికే రెండు విడతల్లో జరిగిన పోలింగ్‌లో మోదీ సెంచరీ కొట్టేసి ముందంజలో ఉన్నారు. మూడో విడతలో 400 సంఖ్యను దాటబోతున్నాం. తెలంగాణలోనూ కమల వికాసమే! ఏపీలో చంద్రబాబును సీఎంను చేయాలి. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోనే అభివృద్ధి జరుగుతుంది' అని అమిత్‌షా అన్నారు.

**గొప్ప రాష్ట్రం అప్పుల మయం: రాజ్‌నాథ్‌సింగ్**


ఉత్తరాదితో పోల్చితే ఎంతో గొప్పగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైసీపీ అసమర్థ పాలన కారణంగా అప్పుల్లో కూరుకుపోయి పేద రాష్ట్రంగా మారిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులన్నీ దుర్వినియోగం చేసిన జగన్‌కు పాలించే అర్హత లేదని, రాష్ట్రంలో డబులింజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం ఎర్రగుంట్ల మండలం తిప్పలూరులో జరిగిన ఎన్డీయే కార్యకర్తల సమావేశంలో, కర్నూలు జిల్లా ఆదోనిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని, ఇకపై దాన్ని సాగనివ్వబోమని పేర్కొన్నారు. కేంద్ర పథకాలు రాష్ట్రంలో సక్రమంగా అమలు కావడంలేదని మండిపడ్డారు.

ఏపీలో పేదల కోసం 21 లక్షల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేస్తే జగన్ ప్రభుత్వం నిర్మించింది కేవలం 2లక్షల గృహాలు మాత్రమేనని విమర్శించారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, అందుకే ఆయనతో కలసి పనిచే స్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పాలనంతా అవినీతి మయమని రాజ్‌నాథ్ ఆరోపించారు. రాష్ట్రానికి రూ.14,500 కోట్లు అమృత్ మిషన్ కింద ఇంటింటికి తాగునీటి కుళాయి ఇవ్వాలని నిధులు మంజూరు చేస్తే కేవలం రూ.1,400కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. భారత్ ఒకప్పుడు బలహీనమైన దేశంగా ఉండేదని, ప్రస్తుతం పక్క దేశాలు మనదేశం వైపు కన్నెత్తి చూడాలంటేనే భయపడే స్థాయిలో ఉన్నాయన్నారు. ఇతర దేశాల్లో కూడా భారతీయులు అంటే గౌరవంగా చూస్తున్నారని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**

# కెవ్వు కేరళీయం

**కేరళ సీపీఎం, కాంగ్రెస్ ఇండీ కూటమికి తొలి అడుగులు వేశాయి. చిత్రంగా ఇండీ అక్కడే అకాల మరణం పొందింది. ఏప్రిల్ 26న రెండో దశలో పోలింగ్ పూర్తి చేసుకున్న కేరళ ఈ ఎన్నికలలో చిత్రవిచిత్రాలను ప్రదర్శించింది. వయనాడ్‌లో పోటీ చేస్తున్న రాహుల్ గాంధీని కేరళ సీపీఎం అక్షరాలా కాకులు పొడిచినట్టు పొడిచింది. ఆయనలో అపారమైన ఓటమి భయాన్ని కూడగట్టింది. ఆయన అమేథీలో కూడా పోటీ చేస్తారని వార్తలు వస్తున్నాయి.**




కేరళలో 'ఇండియా' కూటమి సభ్యులైన కాంగ్రెస్, సీపీఎం మధ్య జరుగుతున్న మాటల యుద్ధం మరింత వేడెక్కింది. తాజాగా సీపీఎం మద్దతు ఉన్న ఇండిపెండెంట్ ఎమ్మెల్యే పీవీ అన్వర్.. రాహుల్ గాంధీ డీఎన్ఏను పరిశీలించాలి అంటూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు.

గాంధీ–నెహ్రూ వారసుడివి కదా! కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్తర భారతదేశంలో బీజేపీతో తలపడ వలసిన వాడివి! వయనాడ్ ఎందుకు పరుగెత్తు కొచ్చావ్ అంటూ ఆది నుంచి వామపక్ష ద్వయం రాహుల్‌ను వేధించింది. రాహుల్ కూడా పెద్ద పెద్ద మాటలతోనే ఎదురుదాడికి దిగారు. ఈ నేతలంతా పాత గోడవలని తిరగదోడుతున్నారు. ఇంతకంటే రసవత్తరమైన ఘట్టం సరిగ్గా పోలింగ్‌కు ముందు చోటు చేసుకుంది. బీజేపీ కేరళ ఇన్‌చార్జ్ ప్రకాశ్ జవదేకర్‌ను తాను కలుసుకున్నట్టు వామపక్ష కూటమి కన్వీనర్ ఈపీ జయరాజన్ ప్రకటించి సంచలనం సృష్టించారు. ఈ సమావేశం కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌కు తెలిసే జరిగింది అంటున్నారు కాంగ్రెస్ నాయకులు. ఏ విధంగా చూసినా ఈ ఎన్నికలలో కేరళ కొత్త పరిణామాలను వీక్షించింది.

ఏప్రిల్ 19న కొజికోడ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తుంటే కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌కి జైళ్లు గుర్తుకొచ్చాయి. విజయన్ మీద కూడా కేసులు ఉన్నాయి. ఆయన కుమార్తె మీద బంగారం స్మగ్లింగ్ కేసు ఉచ్చు బిగుస్తున్నది. వీటి కారణంగానే చాలాకాలం క్రితమే ఆ రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన అధికారిని లోపల వేశారు. విజయన్‌కు జైలు తప్పదన్న సంకేతాలు ఆ మధ్య వచ్చాయి. విజయన్, 'మాకు జైలు జీవితం కొత్త కాదు, మీ నానమ్మ (ఇందిర) ఎమర్జెన్సీ రోజులలో మమ్మల్ని (సీపీఎం) దాదాపు సంవత్సరన్నర జైల్లో ఉంచింది' అంటూ రాహుల్‌కి గుర్తు చేశారు. జైలుకు పంపుతారన్న భయం మోదీకి సంబంధించినదైతే, రాహుల్ నానమ్మను విజయన్ ఎందుకు గుర్తు చేసుకున్నట్టు? ఒక కారణం ఉంది. ఇటీవలనే బీజేపీలో చేరిన మహారాష్ట్ర కాంగ్రెస్ నేత అశోక్ చవాన్‌కీ, విజయన్ వ్యాఖ్యకీ గతితార్కిక సంబంధం వంటిదే ఉంది. కేసులు ఎక్కువైపోయిన అశోక్ బీజేపీలో చేరడానికి ముందు సోనియా దగ్గరకు వెళ్లి, నేను ఈ వయసులో జైలుకు వెళ్లలేను అని వలవల ఏడ్చాడట. అంటే తాను బీజేపీలోకి వెళ్లిపోవడానికి ఆ శైలిలో అనుమతి తీసుకున్నాడని కమ్యూనిస్టుల భాష్యం. మేము అశోక్‌లా శోకించం, చిర్నవ్వుతో జైలుకు పోతాం అన్నదే విజయన్ కవి హృదయం. అశోక్ విలాపం గురించి ఒక సభలో పేరు చెప్పకుండా రాహుల్ ప్రస్తావించారట. పోలింగ్ వేళ సీపీఎంలో కాంగ్రెస్ లోపాల గురించి జ్ఞానోదయం జరిగింది. పౌరసత్వ సవరణ చట్టం తెస్తామని బీజేపీ ప్రభుత్వం ప్రకటించినప్పుడు కాంగ్రెస్ ఎందుకు నోరెత్తలేదంటూ విజయన్ ఇప్పుడు ఆవేశ పడుతున్నారు.

ఇండీ భాగస్వామి అని కూడా చూడకుండా రాహుల్ సీపీఎం శీలాన్ని దారుణంగా శంకించారు. అన్నేసి ఆరోపణలు ఉన్నా విజయన్‌ని బీజేపీ ఎందుకు ఒక్కమాట కూడా అనడం లేదు? సీపీఎం అంటే బీజేపీకి బీ టీం అనేశారు. విజయన్ తక్కువా ఏమిటి? మీ బావ వాద్రా మీద బీజేపీ ఎప్పుడు ఆరోపణలు మానేసింది? ఆయన సంస్థ రూ. 170 కోట్లు పెట్టి ఎలక్టోరల్ బాండ్స్ కొనుగోలు చేశాకే సుమ అని తగిలించారు. ఇంకో అడుగు ముందుకేసి, ఈ దేశాన్ని పాలించే సత్తా తనకు కాస్తో కూస్తో ఉందని రాహుల్ ప్రజల ముందు రుజువు చేసుకోవాలన్నారు సీపీఎం నేత. రాహుల్ నుంచి ప్రజలు ఏం ఆశిస్తున్నారో చెప్పేశారు. రాహుల్ ఉత్తర భారతదేశంలోనే ఉండి, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ను ఓడించాలని ప్రజలంతా ముక్తకంఠంతో అనుకుంటున్నారట. ఇంకా, అసలు రాహుల్‌కి శత్రువులం మేమా (సీపీఎం), కమలమా? అని నిలదీస్తున్నాను అన్నారు. కేంద్ర నిఘా సంస్థలు విజయన్ అరెస్టు చేయకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నాయో చెప్పాలంటూ ప్రియాంకా వాద్రా కూడా అన్నయ్యతో గళం కలిపారు. ప్రియాంక చాలా పెద్ద జోక్ వేశారు అన్నారు విజయన్.

రాహుల్! నీకు మా సీనియర్ నాయకుడు అచ్యుతానందన్ చక్కని బిరుదు ఇచ్చారు, గుర్తుందా? అని విజయన్ అడిగారు. మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ పదేళ్ల క్రితం 'అమూల్ బేబీ' అంటూ రాహుల్‌కి నామకరణం చేసినా ఇవాల్టికీ బేబీలాగే ఉన్నాడని చెప్పడమే విజయన్ ఉద్దేశం. అని ఆరోపణలు ఉన్న పినరయ్ విజయన్‌ను ఇంతవరకు దర్యాప్తు సంస్థలు ఎందుకు అరెస్టు చేయలేదంటూ రాహుల్ ప్రశ్నించడం సీపీఎం తట్టుకోలేకపోయిందనే చెప్పాలి. కేరళ ఎడథనట్టుకారలో జరిగిన ఎల్‌డీఎఫ్ స్థానిక శాఖ సమావేశంలో పీవీ అన్వర్ అనే సీపీఎం నాయకుడు ఇంకా దారుణమైన వ్యాఖ్యలు చేశాడు. "నెహ్రూ– గాంధీ కుటుంబంలో ఇలా మాట్లాడేవారు ఉన్నారా? నెహ్రూ వంశంలో పుట్టి ఇలా మాట్లాడతారా? ఈ విషయంలో నాకు సందేహాలు ఉన్నాయి. రాహుల్‌గాంధీకి డీఎన్ఏ పరీక్ష చేయాలి. రాహుల్‌కు నెహ్రూ వారసుడిగా ఉండే అర్హతే లేదు' అని తేల్చారాయన. ప్రధాని మోదీకి రాహుల్ ఏజెంటుగా వ్యవహరిస్తున్నాడేమోనన్న అనుమానం కూడా మనందరికీ రావాలి అన్నాడు అన్వర్. దీని మీద కాంగ్రెస్, మోదీని ప్రసన్నం చేసుకోవడానికి మరీ ఇంతగా దిగజారాలా విజయన్ అని నిలదీసింది. కేరళ అసెంబ్లీలో విపక్ష నాయకుడు, అంటే కాంగ్రెస్ పక్ష నేత వీడీ సతీశన్, 'కేరళలో పినరయ్ విజయన్ బీజేపీ బాకాలా పనిచేస్తున్నారు'

అనేశారు. బీజేపీకీ, సీపీఎంకీ మధ్య ఉన్న ఈ బంధాన్ని ఈ ఎన్నికలలో ప్రజలే బయటపెడతారని కూడా శపించారు. ఎన్‌డీఏ వంటి నియంతృత్వ వ్యవస్థ మీద యుద్ధం ప్రకటించిన రాహుల్‌ మీద విజయన్‌ యుద్ధం చేస్తాననడమేమిటీ అంటారు సతీశన్‌. నెల్లాళ్ల నుంచి పినరయ్‌ ఒకటే ఉపన్యాసం దంచుతున్నారు. అందులో ఎక్కడైనా మోదీ మీద పల్లెత్తు మాట ఉందా? అంటున్నారు.

రాహుల్‌ ప్రత్యర్థిగా వయనాడ్‌లో పోటీ చేస్తున్న అనీ రాజా (సీపీఐ) భర్త డి. రాజా కూడా నోరు చేసుకోక తప్పలేదు. వయనాడ్‌ సీపీఐ అభ్యర్థి అనీ రాజా భార్య. 'పినరయ్‌ విజయన్‌ని ఈడీ ఇంకా అరెస్టు చేయడం లేదేమిటని ప్రశ్నిస్తూ, అరెస్టు చేస్తే బాగుంటుందన్న అర్థం వచ్చేటట్టు మాట్లాడుతున్న రాహుల్‌కు ఆ ప్రకటన వెనక్కి తీసుకోమని కేసీ వేణుగోపాల్‌ (కాంగ్రెస్‌ ప్రధాన కార్యదర్శి) వంటివారు తొందరగా హితవు చెప్పాలని, రాహుల్‌ని అలా వదిలేయకూడదని రాజా కోరారు. పైగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నీ, జార్ఖండ్‌ ముఖ్యమంత్రి హేమంత్‌ సొరెన్‌ని ఈడీ పట్టుకుపోయింది. ఈ నేపథ్యంలో రాహుల్‌ వంటి జాతీయ నాయకుడి నోటి నుంచి ఇలాంటి ప్రకటనలు జాలువారితే ఈడీకి మరింత ఉత్సాహం వచ్చే ప్రమాదం లేదా అంటారు రాజా.

రాజాకి ఇంకొక అనుమానం కూడా వచ్చి ఉండాలి. 2019 ఎన్నికలలో రాహుల్‌ ప్రధాని అభ్యర్థిగా యూపీఏ బరిలోకి దూకింది. బొక్క బోర్లాపడింది. అందుకే కాబోలు యూపీఏ కొత్త అవతారం 'ఇండీ' ఈసారి ఆ పొరపాటు చేయలేదు. అయినా రేవంత్‌రెడ్డి వంటి కొందరు అత్యుత్సాహంతో రాహుల్‌ జూన్‌ మొదటివారంలో ప్రధానిగా



అనీ రాజా (సీపీఐ), సురేంద్రన్‌ (బీజేపీ)

ప్రమాణం చేస్తారని ప్రకటించారు. రేవంత్‌ చెప్పారు కాబట్టి తాను ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని రాహుల్‌ నమ్ముతున్నారేమోనని రాజాకి అనుమానం వచ్చి ఉండాలి. ఇక్కడ పోటీ తీవ్రమైనదే. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్‌ ఇక్కడ అనీ, రాహుల్‌లతో తలపడ్డారు. వామపక్షాల ఓట్లు రాహుల్‌కు పడతాయని ఇంకా ఆశించడం కష్టం.

ఇన్ని అన్నా, చివరికి నికార్సయిన వాస్తవం చెప్పేశారు రాజా. కేరళలో జరుగుతున్న పోరు లెఫ్ట్‌ డెమాక్రటిక్‌ ఫ్రంట్‌కీ, యునైటెడ్‌ డెమాక్రటిక్‌ ఫ్రంట్‌కి మధ్య మాత్రమే అన్నారు. అంటే పాత పోరే. కానీ బీజేపీ ఫాసిజాన్ని అడ్డుకోవడానికి పొత్తు లేకున్నా కాంగ్రెస్‌కు ఓట్లేస్తామని సీపీఎం నాయకుడు బీవీ రాఘవులు తెలుగునాడులో ప్రతిజ్ఞ చేశారు. ఇక్కడ సీపీఐకీ కాంగ్రెస్‌కీ పొత్తు కుదిరింది. ఎన్ని చెప్పండి! సీపీఎం, కాంగ్రెస్‌ సర్దుబాటు స్వరూప స్వభావాలు, అంటే ఇండీ సర్దుబాట్లు ఎలా ఉన్నాయో చెప్పాలంటే ఒక ప్రహేళికను పూర్తి చేసినంత పని.

కాబట్టి ఇండీ కూటమి దేవుని భూమిలో అకాల మరణం పొందిన సంగతి రుజువైంది. తేలవలసిం దల్లా, ప్రధాని మోదీ చెప్పినట్టు వయనాడ్‌ కూడా రాహుల్‌బాబాను వదలుచుకుంటుందా? అమేథిని ఆశ్రయించక తప్పదా?

– జాగృతి డెస్క్‌



**18వ లోక్‌సభకు జరిగే సార్వత్రిక ఎన్నికల నాలుగవ దశ పోలింగ్‌ మే13న రెండు తెలుగు రాష్ట్రాలలో జరుగుతుంది. రాజకీయ పార్టీలు/అభ్యర్థులు ఎన్నికల్లో గెలవడానికి ప్రచారంలో తీవ్రంగా పోటీ పడినాయి. అమలుకు నోచుకోని హామీలు, ఉచితాలు, ఆర్థిక ప్రలోభాలు చూపుతూ కొన్ని రాజకీయ పక్షాలు ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నం చేశాయి. చివరిక్షణంలో అయినా పోలింగ్‌ బూత్‌కు వెళ్లాలి. ఓటు వేయాలి. ఇందులో యువత పాత్ర సుస్పష్టం.**

# యువ ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర

దేశ జనాభాలో15–29 యేళ్ల యువత 27.5 శాతం ఉన్నారు. వారే జాతి ప్రగతికి సంధానకర్తలు. అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. మన దేశంలో యువత శాతం పెరుగుతుంది. 2020 నాటికే ప్రపంచంలో 'యువదేశంగా' నిలిచింది. జనాభాలో 40 శాతం ఉన్న యువత ముఖ్య మానవవనరు. వారి సృజనాత్మకత, ఉత్సాహం, శక్తి కలసి దేశానికి అద్భుత ఫలితాలివ్వగలవు. దేశగతిని మార్చేందుకు, సామాజిక ఆర్థిక వ్యవస్థలలో మార్పులకు యువత సారథ్యం వహించాలి. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఈ లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో 97 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు.


చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలు. ప్రగతిశీల నాయకులు చట్టసభల్లో కొలువైతేనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి జరిగి జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఓటర్లు నిస్తేజం వీడి, విజ్ఞతతో నిజాయితీపరులను, సమర్థులను, ప్రజాసేవకులను



ప్రతినిధులుగా ఎన్నుకోవాలి. కానీ ప్రభుత్వ నిర్మాణంలో శక్తిమంతమైన పాత్ర నిర్వహించే ఓటు హక్కు వినియోగంలో యువతరం వహిస్తున్న నిర్లిప్తత ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా పరిణమిస్తున్నది. దిగ్భ్రాంతికి గురి చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల వెల్లడించిన వివరాలు ఇందుకు నిదర్శనం.

ఈ సార్వత్రిక ఎన్నికల వేళ తొలిసారి ఓటు హక్కు పొందిన18–19 సంవత్సరాల వయసు గల యువ ఓటర్లు 1.89 కోట్లు. దేశ వ్యాప్తంగా 18 ఏళ్లు నిండి ఓటరుగా నమోదు కావడానికి అర్హులైనవారు 4.90 కోట్ల మంది. ఎన్నికల సంఘం సమాచారం ప్రకారం చూస్తే కేవలం 38 శాతం ఓటర్లే జాబితాలో నమోదైనట్లు తెలుస్తుంది. 62 శాతం యువత ఓటు హక్కు నమోదులో నిర్లక్ష్యం ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తుంది. రాష్ట్రాల వారీగా వారి నిర్లిప్తత గురించి చూద్దాం. బిహార్‌లో 18–19 ఏళ్ల యువతలో కేవలం 17 శాతం మంది కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. కానీ ఆ రాష్ట్రంలో 54 లక్షల మంది యువత ఉన్నారు. వారిలో 9.3 లక్షల మంది మాత్రమే ఓటు హక్కు పొందారు. ఢిల్లీలో అర్హతగల యువ ఓటర్లు 7.20 లక్షలు. నమోదు చేసుకున్నవారు 1.50 లక్షల మంది (21శాతం). ఉత్తరప్రదేశ్‌లో 23 శాతం, మహారాష్ట్ర 27 శాతం యువత పేరు నమోదు చేసుకున్నారు. తెలంగాణలో యువ ఓటర్లు 12 లక్షల మంది. నమోదు చేసుకున్నవారు 8 లక్షల మంది. అంటే 67 శాతం నమోదుతో తెలంగాణ దేశంలో ప్రథమ స్థానం పొందింది. జమ్మూ కాశ్మీరు 62 శాతం, హిమాచల్ ప్రదేశ్ 60 శాతం నమోదు చేయించు కున్నారు. కానీ 12 రాష్ట్రాల్లో 18–19 ఏళ్ల యువ ఓటర్లు ఓటుహక్కు నమోదు 50శాతానికి మించలేదు.

దీనిని అధిగమించడం అనివార్యం. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికలు, ఓటు హక్కు ప్రాధాన్యం మీద పాఠశాలలు, కళాశాల స్థాయిలో సదస్సులు నిర్వహించాలి. విద్యార్థి సంఘాలకి ఎన్నికలు నిర్వహించాలి. ప్రజాస్వామ్య ప్రక్రియ పట్ల విద్యార్థి దశలోనే అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించాలి. గెలుపు ఓటములు నిర్ణయించడంలో ఓటే కీలకం. ఓటు హక్కు నమోదు, వినియోగం పట్ల యువత నిర్లక్ష్యం ఉదాసీనత




**నేదునూరి కనకయ్య**

అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం, కరీంనగర్





విడనాడాలి.

ఈ ఎన్నికల్లో రెండు దశల పోలింగ్ ముగిసింది. తొలి దశలో 65.5 శాతం రెండో దశలో63.5 శాతం పోలింగ్ నమోదైంది. జనాభాకు అనుగుణంగా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా ఓటింగ్ శాతం తగ్గి పోవడం ఆందోళన కలిగిస్తుంది.

రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యం కల్పించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ రాజకీయ పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు ఓటు హక్కు నమోదు, ఓటు తొలగింపు, వినియోగం పట్ల యువతకు అవగాహన కల్పించాలి.


ఎన్నికల మేనిఫెస్టోలో యువత అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన పథకాల ప్రస్తావన లేక పోవడం వల్ల నాయకుల మీద విశ్వాసం కోల్పోవడం తదితర అంశాల వల్ల యువ ఓటర్లు ఓటింగ్ పట్ల ఆసక్తి చూపడం లేదు. దేశ అభివృద్ధికి యువత చోదక శక్తి. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. పోలింగ్ బూత్‌కు ఉత్సాహంగా వెళ్లాలి. ఎన్నికలను పండుగలా చూడాలి. ఎవరో వస్తారు ఏదో చేస్తారనే భ్రమలను విడనాడాలి. 'వికసిత భారత్'లో వెలుగు తెచ్చేటట్లు వజ్రాయుధం వంటి ఓటును వత్తిడులకు, ప్రలోభాలకు లొంగ కుండా తప్పని సరిగా వినియోగించుకోవాలి.

కేంద్ర ప్రభుత్వం నిర్బంధ ఓటు హక్కును ప్రవేశ పెట్టాలి. ఓటు వేయని వారికి ప్రభుత్వ పథకాల అమలు నిలిపివేయాలి. ఓటింగ్‌కు గైర్హాజర్ అయ్యేవారి పట్ల కఠినంగా వ్యవహరించే అంశం గురించి నిర్ణయాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించాలి. ఇతర దేశాల్లో ఓటు వేయని వారికి జరిమానా విధిస్తున్నారు.

"స్వీప్" వంటి కార్యక్రమాల ద్వారా ఎన్నికల సంఘం పోలింగ్ శాతం పెంచటానికి కృషి చేస్తుంది. అయినప్పటికీ ఆశించిన ఫలితాలు రావడం లేదు. నగరాలలో, పట్టణాలలో ఉన్న సంఘ సేవకులు, రచయితలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సినీ ప్రముఖులు, సామాజికవేత్తలను ఓటింగ్ శాతం పెంచటానికి రూపొందించే కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. పబ్లిక్ పార్కుల్లో', ఓటు హక్కు నమోదు, వినియోగం, ప్రాధాన్యంపై చైతన్య సదస్సులు, సమావేశాలు నిర్వహించాలి. రాజకీయాల మీద ఓటర్లకు విశ్వాసం కలిగించాలి. తాము ఎన్నుకోబోయే ప్రభుత్వం తమ ఆశలు ఆకాంక్షలు నెరవేరుస్తుందనే విశ్వాసం పెంచే విధంగా ప్రభుత్వ విధానాల రూపకల్పన కార్యాచరణ ఉండాలి. పాలనలో పౌర భాగస్వామ్యం, పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయతకు పెద్ద పీట వేసే సేవలను, పాలన వ్యూహాలు అమలవుతాయనే విశ్వసనీయత ఏర్పరచాలి.

**నేటియువత నేటి నాయకులే**

'నేటి యువత రేపటి నాయకులు' అనే నినాదాన్ని మానుకొని 'నేటి యువత నేటి నాయకులే ' అన్న స్పృహ రాజకీయ పార్టీలకు కలగాలి. చట్టసభలకు యువత ఎన్నికయ్యే అవకాశం కల్పించి, రాజకీయాల్లో రాణించి, ప్రజాసేవ చేయడానికి రాజకీయ పార్టీలు రాచబాట వెయ్యాలి. అభివృద్ధికర, ఆదర్శవంతమైన భారత్ నిర్మాణంలో అన్ని రంగాలలో దూసుకుపోతున్న యువతకు రాజకీయ రంగంలో ప్రవేశం కల్పించాలి. చట్టసభల్లో అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి. దేశంలో గుణాత్మక మార్పుల ఆవిష్కరణలో యువత శక్తి సామర్థ్యాలతో ముందుకు సాగాలి. యువత మెరుగైన, సుస్థిర రాజకీయాలతో నేరమయ రాజకీయాలను అడ్డుకొని సుస్థిరాభివద్ధి కొరకు కృషి చెయ్యాలి. 'లే, మేలుకో! రాజకీయాలలో ముందుకు సాగిపో. లక్ష్యాన్ని సాధించే వరకు ఆగకు!" అన్న స్వామీ వివేకానంద బోధనల స్ఫూర్తితో యువత నిరంతరం ముందుకు సాగాలి. ★


యువతకు కొత్త అవకాశాలు
ఇది మన మోదీ గ్యారెంటీ
ముద్రా యోజన రుణ పరిమితిని రెట్టింపు చేసి ₹20 లక్షల వరకు పెంచుతాం.
తయారీ రంగం, మౌలిక సదుపాయాలు మరియు అధిక విలువ కలిగిన సేవలు, స్టార్టప్‌లు, పర్యాటక మరియు క్రీడారంగంలో లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు సృష్టిస్తాం.
అట్టడుగు వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తాం మరియు ఉపాధి అవకాశాలను విస్తరిస్తాం.
ప్రభుత్వ నియామకాలను పారదర్శకంగా చేపడుతాం, పేపర్ లీక్ చట్టాన్ని అమలు చేస్తాం.
ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో స్టార్టప్‌లను ప్రోత్సహిస్తాం.
యువతకు నూతన అవకాశాలు కల్పిస్తున్న సర్కార్ మరోసారి
Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi
మరోసారి మన
మోదీ సర్కార్
కమలం పువ్వుకు ఓటేద్దాం
బిజెపిని గెలిపిద్దాం

## కథ

తెల్లవారుజామున ఐదు కావస్తోంది. చలికి గడ్డకట్టిన చీకటి మరింత చిక్కగా తయారైంది. మంచు దుప్పటి కప్పుకున్న చెట్లు ఇంకా నిద్రలోనే జోగుతున్నాయి. మెలకువలో కలిసేందుకు చీకటి కూడా బద్ధకిస్తున్న చలికాలం. ఈ టైంలో ఇంతమంది జనాలకి ఏంపనిరా? అని ఆశ్చర్యంతో చూస్తున్న కరెంటు స్తంభపు దీపపు కళ్లు. అప్పటిదాకా పనిచేసిన పారిశుద్ధ కార్మికులు శ్రమచిందించి రోడ్లకు అద్దిన చెమట తాలూకు మెరుపు ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అదిగో అప్పుడే బలరాం తన కొడుకు ఆదిత్యను బండిమీద కూర్చోబెట్టుకొని కరీంనగర్ బస్టాండుకి బయలు దేరాడు.

అంతకుముందు పావుగంట ఇంట్లో జరిగింది మనం తెలుసుకోవాలి.

"ఇంతచలిలో అవసరమా, పొద్దెక్కాక ఏడింటికో ఎనిమిదింటికో వెళితే కొంపలేం అంటుకుంటాయి" అన్న భార్య కవిత మాటలను అడ్డంగా నరికేసాడు బలరాం.

"కాలేజీవాళ్లు ఇచ్చిన సెలవులు ముష్టి రెండురోజులయితే, దానికి వీడు ముక్కుతూ మూల్గుతూ ఒంట్లో బాగోలేదని, గట్టిగా అడిగితే మనసు బాగోలేదని అడ్డమైన రీసన్స్ చెప్పి రెండు రోజులు కలిపి, ఆ తరువాత మీతో అసలు ఉన్నట్టేలేదు డాడీ అంటూ ఎప్పటిలానే మరోరోజు కలిపి చివరికి ఆదివారం వెళ్లి చేసేదేముందని ఇదిగో వారం మింగేసాడు. ఇంకా వాడిమీద లేనిపోని గారాబంచూపి గబ్బుపట్టించకు"

"అబ్బ, అక్కడ కాలేజీవాళ్లు కూడా మీ అంత కఠినంగా ఉంటారోలేదో .. మీరే వాడి కాలేజీ ప్రిన్సిపాల్ అయినట్టు యమ డిసిప్లిన్" చిరుబురులడుతూ చీరకొంగును విసిరికొట్టింది.


"అవునే సంవత్సరానికి లక్షన్నరఫీజుకట్టి చదువుకోమంటే, నెలకోసారి ఇంటికి వచ్చి ఇలా కాలేజీ ఎగ్గొట్టి చదువులకు నామంపెట్టి పైనుండి ఇక్కడ ఖర్చుపెట్టి సాధించేదేంటో నాకర్థం కాదు?"

"సరేలెండి ఎప్పుడు లెక్కలేనా? పాపం పిల్లవాడు మనల్ని వదిలి హైదరాబాదులో హాస్టల్లో అడ్డమైన గడ్డితింటూ ఎలా ఉంటున్నాడోనని కొంచెం కూడా మీకు రంది లేదు."

"నీలాగా నేనుకూడా రందిపెట్టుకుంటే గుండుకొట్టించుకున్నట్టే. చదువు సంకనాకి వాడు ఎందుకూ కొరగాకుండాపోతే అప్పుడు ఎవడు సమాధానం చెప్పాలి? అదంతా కుదిరేపనికాదుగాని నువ్వు నోరుమూసుకొని లోపలికివెళ్లి వాడిని బయటికిపంపించు."

వచ్చిన ప్రతిసారి తప్పనిసరితంతులా జరిగే ఈ సెండాఫ్ సంభాషణ మళ్లీమళ్లీ వినలేక ఆదిత్య చెవులకు ఇయర్ ఫోన్స్ తగిలించుకొని డాడీ అరుపుకోసం ఎదురు చూస్తున్నాడు.

"ఒరేయ్ ఆదిత్య అవతల బస్సు మిస్సయిందంటే మళ్లీ 300 బొక్క.. పదపద" సైరన్ మోగింది. బ్యాక్



ప్యాక్ తగిలించుకొని 'బై మమ్మీ, చెల్లికి చెప్పు' అంటూ స్కూటర్ వెనుక కూర్చున్నాడు.

స్కూటర్ మెల్లగా నల్లని రోడ్డుమీద చలిచీకటిని చీల్చుకుంటూ ముందుకెళ్తోంది. ఇద్దరిమధ్య మౌనం కూర్చుంది. బస్టాండ్లో రెడీగాఉన్న బస్సెక్కి టికెట్ తీసి కొడుకు చేతిలో పెట్టి పక్కనే ఖాళీ సీట్లో కూర్చున్నాడు. ఆదిత్య పితృబోధకి సిద్ధం ఐపోయాడు.

బలరాం కొడుకును చేతితోతట్టి "ఏరా

# సారీ-నాన్నా!!!

## పెనుగొండ బసవేశ్వర్



వచ్చినప్పటినుంచి ఆన్లైన్‌లోనే ఉంటావు. అమ్మానాన్న లకి దూరంగా ఉంటున్నానని, హైదరాబాదులో ఉన్నప్పుడు మమ్మల్ని మిస్ అవుతున్నట్టు తెగబాధ పడతావు. ఎలావచ్చావో అలాగే వెళ్లిపోతావు. వెళ్లేటప్పుడు ఏ జ్ఞాపకాలనూ మూటకట్టుకోకుండానే ఖాళీ చేతులతోనే వెళ్లిపోతావు. ఏం లాభంరా! నువ్వుమాతో గడుపుతావేమోనని ఎదురుచూస్తాం, కానీ ప్రతిసారి నిరాశే అవుతుంది. సమయం పోతే మళ్లీ రాదురా." బలరాం తనలోని బాధను, కోపాన్ని, ఆవేదనని కొడుకుతో మొరపెట్టుకున్నాడు. బస్సు కదలగానే జాగ్రత్త అంటూ ఒక 500నోటు జేబులోపెట్టి బస్సుదిగి బయలుదేరాడు వాట్సప్ మెసేజ్ సౌండ్ కోసం ఎదురుచూస్తూ. రెండు నిమిషాలు గడిచిందో లేదో సెల్లు ట్రింగ్ అంది. ఆదిత్య నుండి వాట్సాప్ మెసేజ్ 'సారీ నాన్నా'. అలవాటై పోయిన బలరాం మెసేజ్ వంక అలాచూసి ఓ వెర్రినవ్వు నవ్వి ఇంటివైపు వెళ్లిపోయాడు.

* * *

రెండునెలలు గడిచాయి. వన్ ఫైన్ మార్నింగ్ వన్ అండ్ ఓన్లీ సన్ నుండి ఫోన్ "మమ్మీ నాకు విపరీతంగా కడుపునొప్పి. మోషన్స్ ఏమీ తినలేక పోతున్నాను"

"అయ్యో ఆదీ, ఏమైందిరా హాస్టల్ ఫుడ్ పడలేదా?"

''అంటే నిన్నరాత్రి..కొంచెం..బయట ఫ్రెండ్స్‌తో.. లైటుగా.." నసిగాడు

"ఏంట్రా బయటపార్టీనా? అడ్డమైన గడ్డితిని అడ్డగోలుగా తాగితే అంతేమరి. నీదసలే సున్నితమైన కడుపు.. ఆ జంక్ ఫుడ్ తినకురా అంటే వినవు. టాబ్లెట్ వేసుకున్నావా?"

"వేసుకున్న మమ్మీ.. అయినా తగ్గట్లేదు"

"మజ్జిగ ఉంటే బాగాతాగు"

"రాత్రి నుండే తాగడం స్టార్ట్ చేశా."

"ఏం స్టార్ట్ చేశావురా బీరు తాగడమా?"

"అబ్బా కాదుమమ్మీ చల్ల తాగాను, పొద్దున కూడా తాగాను. అయినా కంట్రోల్ అవ్వట్లేదు తట్టుకోలేకపోతున్నా."

"పోనీ హాస్పిటల్ వెళ్లక పోయావా?"

"ఇక్కడ హాస్పిటల్లో నాతో ఎవరుంటారు మమ్మీ, చందూ కూడా లేడు టైముకి."

"మరి ఏంచేస్తావ్రా?"

"నేను వచ్చేస్తా ఇంటికి, రెండు రోజులుండి మోషన్స్ తగ్గగానే వెళ్లిపోతా."

''అమ్మో మీనాన్న ఏమంటాడోరా'' భయంభయంగా చుట్టూచుస్తూ గుసగుసగా అన్నది.

"నువ్వు చెప్పు మమ్మీ నీమాట వింటాడు. నేను వచ్చిన తర్వాత మళ్లీ గొడవ అవొద్దు. అందుకే నీకు ముందే చెప్తున్నా"

"సరేసరే నాన్న..బయలుదేరి వచ్చేయ్ మరి" ఫోన్ పెట్టేసిందోలేదో 'మమ్మీ' అంటూ ఆదిత్య ఇంట్లోకి పరుగున వచ్చి కవితను కౌగిలించుకున్నాడు.

"అమ్మనా భడవా..ఆల్రెడీ వచ్చేసి ఫోన్ చేసావా? ఎంత దొంగనా రాస్కెల్విరా నువ్వూ" అంటూ బుగ్గగిల్లింది. "నా స్వీట్ మమ్మీ"అంటూ ఆదిత్య ప్రేమగా అమ్మను మరింతగా అలుముకున్నాడు.

ఇరవై ఏళ్లు వచ్చినా అరవై ఏళ్లు వచ్చినా అమ్మకౌగిలిలో దొరికే అలౌకిక ఆనందం మరెక్కడా దొరకదు. కొన్ని విలువైన అనుభూతుల సమయాన కాలం కూడా నిశబ్దంగా ఉండి పోతుంది. రెండు మనసుల అలైబలైతో రెప్పపాటు ఇల్లు తల్లిగా మారింది. అమ్మ మనస్సు ఉన్నఫళంగా తడిగా మారింది.


"ఏంట్రా ఇలా చిక్కిపోయావు" అంటూ కొంగుతో కొడుకు మొహం తుడుస్తూ కన్నీళ్లు తుడుచుకుంది.

"మమ్మీ నువ్వు మరీను.. ఈమాటగాని డాడీ ముందు అన్నావంటే వేయింగ్ మిషన్ మీద నిలబెట్టిమరీ కడుగుతాడు"

"సర్లేగాని కాళ్లుచేతులు కడుక్కునిరా భోజనం వడ్డిస్తా". అమ్మ చేతివంటను అమ్మమనసు ప్రేమను కడుపునిండా నింపేసుకుని టాబ్లెట్ వేసుకుని పడుకున్నాడు ఆది.

సాయంత్రం ఆరు కావస్తుంది. బలరాం,సింధు లోపలికివస్తూ గుమ్మంలో ఆదిత్య షూస్ చూసి చూడంగానే అరిచినంత పని చేశారిద్దరూ.. ఒకరు ఆందోళనగా మరొకరు ఆనందంగా.

"ఏంటే నీ పుత్ర రత్నం మళ్లీ దిగబడ్డాడా? ఈసారి ఏం మాయరోగం వచ్చిందట? కాలేజీకి తిన్నగా ఒక రెండునెలలైనా వెళ్లడా వాడు?"



కమలం గుర్తుకే ఓటేద్దాం!
నియోజకవర్గ అభివృద్ధికి
పాటుపడుదాం...!!
పోలింగ్ తేది
13-05-2024
❀ పెట్టుబడి ఖర్చుకు అనుగుణంగా మద్దతు ధర పెంచేందుకు కట్టుబడి ఉన్నాం. విత్తనం నుండి విపణి వరకు రైతులకు అండగా ఉంటాం.
❀ పప్పుధాన్యాలు, వంటనూనెలు, కూరగాయల ఉత్పత్తిలో స్వావలంబన సాధించడం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పిస్తాం.
❀ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా
❀ పిఎం సూర్య ఘర్ యోజన ద్వారా విద్యుత్ బిల్లు అవుతుంది సున్నా
❀ అందరికీ అందుబాటులో వైద్యసేవలు... ఆసుపత్రులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు సెకండరీ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు.



ఫిర్ ఏక్‌బార్ మోది సర్కార్
అబ్ కి బార్ చార్ సా పార్
అదిలాబాద్ లోక్‌సభ
నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
గోడం నగేష్ గారిని
అత్యధిక మెజారిటీతో
గెలిపిద్దాం!

## పోటీకీ ఎంపికైన కథ

ప్రశ్నలు వర్షం కురుస్తుంటే కొడుకు కోసం అడ్డంగా గొడుగులా మారి భర్తవైపు అడుగులేస్తూ 'ఉశ్శో.. మాట్లాడ కండి' అన్నట్టు సైగచేసింది. లోపలికి వచ్చాక కాఫీ, మంచి నీళ్లు అందిస్తూ కొడుకు రాక ఘట్టాన్ని సీరియల్ జీడిపాకం చేయకుండా షార్ట్ ఫిలింలాగా సూటిగా చెప్పింది. ఖర్మ ఖర్మ అని నెత్తి కొట్టుకుంటూ స్నానానికని బాత్రూంలోకి వెళ్లాడు. రాత్రి భోజనానికి రమ్మంటే కడుపులో బాలేదని దుమ్మాకొట్టాడు ఆదిత్య.

మధ్యరాత్రి సుమారు ఒకటిన్నర ప్రాంతంలో బలరాం బాత్రూంకోసం లేచినప్పుడు హాల్లో ఏదో వెలుగు కనిపించింది. అటువైపు వెళ్లిచూస్తే ఆదిత్య సెల్లులో మాట్లాడుతున్నాడు. బలరాంకి కోపం నెత్తికెక్కింది.

"ఒరేయ్ ఆదీ, 24 గంటలు సెల్లు చూసేపనే అయితే ఇక్కడిదాకా రావడం మమ్మల్ని డిస్టర్బ్ చేయడం ఎందుకురా, అక్కడే ఉండొచ్చుగా" గట్టిగా అన్నాడు.

ఉలిక్కిపడ్డ ఆదిత్య "అయ్యో డాడీ మీరింకా పడుకోలేదా? వాటర్ కావాలా?" లేచి ఫ్రిజ్ లోంచి బాటిల్ తెచ్చి ఇచ్చాడు.

"దీనికేం తక్కువలేదు..చీకట్లో సెల్లుచూస్తే కళ్లు దొబ్బుతాయి. చూసింది చాలుగానీ పడుకో"

"తెలుసునాన్నా..సరే, ఒక పదినిమిషాల్లో పడుకుంటాను."

"ఏ.. చెప్పగానే పడుకుంటే ఏమన్నా నామోశీనా. గేమ్ మధ్యలో వదిలేస్తే నష్టమా? అదిఅంత ఇంపార్టెంటా?"

"అదేమీలేదు నాన్న, ఒక పదినిమిషాలు ప్లీజ్.. పడుకుంటా."

"మీరుమారరు అంతే" అనుకుంటూ బెడ్రూమ్ లోకి వెళ్లిపోయాడు.

* * *

ఉదయం 6:30కి లేచి ఒకగంట వాకింగ్ చేసి వచ్చారు భార్యాభర్తలు. వేడివేడి చాయితాగుతూ వరండాలో కూర్చున్నారు.

"పిల్లలు లేచారా?"

"మీరుమరీను.. వాడు ఏఅర్ధరాత్రి పడుకున్నాడో ఏమో! ఇప్పుడప్పుడే లేవడు. సింధుకూడా వాళ్ల అన్నయ్యతో చాలారాత్రి వరకు ఏవో లెసన్స్ చెప్పించుకుంటూ గడిపింది. కాసేపయ్యాక లేపుతాను"

"ఆ మిడ్నైట్ మసాలా కళ్లారా చూసానులే. కాలేజీలో జిమ్ ఉంది, రోజు కాసేపు చేస్తే ఆరోగ్యానికి మంచిది కదా.. అసలే మనిద్దరికీ షుగర్ ఉంది మన పిల్లలకి వచ్చేఛాన్స్ చాలా ఎక్కువ. ఇలా బద్ధకిస్తే ఒబెసిటీ వచ్చి చిన్న వయసులోనే షుగర్ వస్తే వాడిని ఎవరు పెళ్లి చేసుకుంటారు?"

"ఎందుకండీ పిల్లలకోసం మంచిగా మాట్లాడ

పేపర్ ముందేసుకుని కూర్చున్నాడు బలరాం. ఎనిమిదింటికి లేచిన సింధు డాడీ గుడ్ మార్నింగ్ అంటూ కౌగిలించుకుంది. నా బంగారం అంటూ చేతులు చుట్టేసిన బలరాం గారాల బిడ్డను ముద్దుపెట్టుకున్నాడు. నిద్ర సరిపోయిందా బేటా అంటూ తలనిమిరాడు. ఎక్కడ డాడీ...రాత్రి పడుకునేసరికి 12 దాటింది, కానీ అన్నయ్యవల్ల చాలా డౌట్స్ క్లియర్ అయ్యాయి. సరేనాన్న నేను రెడీఅవుతాను అంటూ స్నానానికి వెళ్లిపోయింది.



కుండా అలా శాపాలు పెడతారు?"

"నేను చెప్పేది అక్షరాలా నిజమే, నా బాధంతా షుగర్‌తో మనం పడేబాధలు మన పిల్లలకు రాకూడదనే"

"నేను చెప్తాలేండి.." అంటూ టిఫిన్ చేయడానికి వంటింట్లో దూరింది.

పేపర్ ముందేసుకుని కూర్చున్నాడు బలరాం. ఎనిమిదింటికి లేచిన సింధు డాడీ గుడ్ మార్నింగ్ అంటూ కౌగిలించుకుంది. నా బంగారం అంటూ చేతులు చుట్టేసిన బలరాం గారాల బిడ్డను ముద్దు పెట్టుకున్నాడు. నిద్ర సరిపోయిందా బేటా అంటూ తలనిమిరాడు. ఎక్కడ డాడీ...రాత్రి పడుకునేసరికి 12 దాటింది, కానీ అన్నయ్యవల్ల చాలా డౌట్స్ క్లియర్ అయ్యాయి. సరేనాన్న నేను రెడీఅవుతాను అంటూ స్నానానికి వెళ్లిపోయింది.

"ఏవండోయ్ శ్రీవారు మీరు ఆ పేపర్లో మునిగితే ఇంక బయటికిరారు గానీ ప్రతిరోజులా హడావిడిగా వెళ్లకుండా కాస్త తొందరగా స్నానం చేసి రండి, టిఫిన్ రెడీగా ఉంది"

"ఉండవోయ్ కనీసం హెడ్‌లైన్స్ అన్నా చదవకపోతే ఏదో వెలితిగా ఉంటుంది" వీలైనంత ఎక్కువగా చదివి లేచాడు. ఇంటర్మీడియట్ చదువుతున్న సింధు తనకాలేజీ బస్సురాగానే "డాడీ నేనువెళ్తున్న నువ్వు తొందరగా రెడీ అయివెళ్ళు" వెళ్లిపోయింది.

మధ్యాహ్నం 12:00కి లేచాడు ఆదిత్య. కవిత వంటింట్లో తనకు ఇష్టమైన హిందీ పాటలు వింటూ వంట చేస్తోంది.

"ఏరానాన్న లేచావా ఎలా ఉంది కడుపులో?"

"కొంచెం బెటర్ మమ్మీ"

"సేమ్యా ఉప్మా చేశాను నీకు ఇష్టమని, తింటావా?"

"అబ్బా ఇప్పుడు వద్దులేగానీ కొంచెం మజ్జిగ చేసివ్వు. సేమియా తర్వాత తింటా ఎవరికి పెట్టకు"

"సరేలేరా నీకోసమే పక్కన పెడతాను" మజ్జిగ ఇచ్చింది.

"మీ నాన్నకి నీ గురించే రందిరా..నువ్వు చదువుని ఎక్కడ నిర్లక్ష్యం చేస్తావో అని, బ్యాక్ లాగ్స్ ఉంటే క్యాంపస్ ప్లేస్మెంట్ రాదని ఆయనబాధ. తన కొడుకు తనకంటే బెటర్ పొజిషన్లో ఉండాలని ఆయన కోరిక."

"నాకు తెలుసు మమ్మీ, నేను మిమ్మల్ని చూస్తూ పెరిగాను. ఇంజనీరింగ్ చదివే పిల్లలు హైస్కూల్ పిల్లలలాగా పుస్తకాల పురుగును కాను. అలా అని అందరూ కాలేజీలు ఎగ్గొట్టి బలాదూర్ తిరుగుతానని అనుకోవద్దు."

"నాకు తెలుసురా నువ్వు శ్రద్ధగానే చదువుతావని.. ఎందుకో మీనాన్నకే కొంచెం నమ్మకం తక్కువ... భయం ఎక్కువ."

"డోంట్ వర్రీ! నేను మీకు ఏ విషయంలోనూ చెడ్డపేరు తీసుకురాను ప్రామిస్. నాకు కాస్త లాప్టాప్‌తో పని ఉంది" అంటూ తన రూమ్‌లోకి వెళ్లిపోయాడు. సాయంత్రం 6 దాటిన తర్వాత ప్రతిరోజులాగే ఆఫీస్ నుండి వస్తూవస్తూ కూతుర్ని పికప్ చేసుకుని ఇల్లు చేరుకున్నాడు బలరాం.

"ఏంచేస్తున్నావ్ మేం వచ్చేసాము"

"తెలుసులెండి రోజు అలవాటేగా.. టైం చూసాను మీకు కాఫీ సింధూకి బూస్ట్ ఇదిగో" ఇద్దరికీ అందించి తనుకూడా కాఫీ తాగుతూ కూర్చుంది.

'ఎక్కడా మీ పుత్రరత్నం?' అడిగాడు

"వాడి ఫ్రెండ్ రాహుల్ వచ్చాడండి వాడికి ఆన్లైన్లో ఏదో అప్లై చేసేది ఉందట,అలాగే ఎగ్జామ్ కి ఏదో గైడెన్స్ కావాలని అడిగితే వెళ్లాడు"

"ఇంకేముంది రాత్రివరకు మొహం చూపించరు కదా అయ్యగారు.. ఇది మాకేం కొత్త కాదు కదా.. సరేలే."

యధావిధిగా మరో సాయంత్రం గడిచింది. మరో రాత్రి కూడా తండ్రీ కొడుకులు ఎదురుపడతారే మోనని ఎదురు చూడకుండానే గడిచిపోయింది.

* * *

ఉదయం ఎనిమిది కావస్తోంది. ఆదిత్య రూములో అలారం మోగింది. దిగ్గున లేచి కూర్చున్న

ఆదిత్య అలారం ఆఫ్ చేసి మమ్మీమమ్మీ అంటూ వంటింట్లోకి వెళ్లాడు.

"మమ్మీ మమ్మీ ఈరోజు డాడీని లీవుపెట్టమని అడగొచ్చు కదా...నాకోసం ఒక్కరోజు. డే అంతా కలిసిఉందామే.. చెల్లిని కూడా కాలేజీ ఎగ్గొట్టమని చెప్తాను."

"ఓహో అదాసంగతి, ఇంతపొద్దున లేచాడు ఏంట్రా అని నేను షాక్ అయ్యాను కదరా. కాకపోతే నీబ్యాడ్ లక్."

"ఏంటే ఏమైంది?"

"మీనాన్న పొద్దున ఏడు గంటలకే జంపు.. వాళ్ల యూనియన్ మీటింగేదో ఉందట. లంచ్‌కి కూడారాడట."

"డాడీతో ఒక ముఖ్యమైన విషయం చెబుదామని అనుకున్నానే.. సర్లేకానీ ఏంచేస్తాం."

"ఏంట్రాఅది నాకు చెప్పవా? మీ డాడీకి మాత్రమే చెప్తావా? నేనుకూడా డిగ్రీ చదివానురోయ్. ఏదో మీముగ్గురి సేవలకి ఆటంకం కలుగుతుందని నౌకరి చేయట్లేదు."

"అయ్యో మమ్మీ అలాకాదు డాడీకూడా ఉంటే అందరికీ ఒకేసారి చెబుదామని అనుకున్నా అంతే."

"టిఫిన్ పెట్టనా.. తింటావా?"

"ఉహూ.. వద్దు. అలవాటు లేదుకదా ఇంత పొద్దున తినడం."

"ఎలాగూ మీనాన్నలేరు కాసేపు పడుకోపో."

'వద్దులేవే ఆ కూరగాయలు ఇటివ్వు కోసిస్తా.. నువ్వు పొయ్యి మీద వేసేయ్"

"ఏంఅక్కర్లేదు నేను టకటక చేసేస్తాను కానీ అలాకూర్చుని కబుర్లుచెప్పు. కాలేజీ విశేషాలు ఏంటిరా?"

"ఏముంటాయి అమ్మ రొటీన్.."

"అంటే.. ఫ్రెండ్స్, మరీ ముఖ్యంగా గర్ల్ ఫ్రెండ్స్.. ఎవరితోనైనా ప్రేమలో పడడం అలాంటివి."

"అయ్యబాబోయ్ ఈరోజుల్లో అమ్మాయిలు అబ్బాయిల్ని బకరాలనుచేసి బండ్లమీదఎక్కి సినిమాలు షికార్లుతిప్పి వాడిని పిప్పి పిప్పిచేసి వదిలేస్తున్నారు. అంత ఓపిక నాకులేదు."

"అదేంట్రా కాలేజీలో అంతమంది అమ్మాయిల్లో ఒక్కరు కూడా నచ్చలేదా?"

"నచ్చడం వేరు, ఫ్రెండ్షిప్ వేరు, ప్రేమవేరు అమ్మా, అలాగే జీవిత భాగస్వామిగా ఎన్నుకోవడం వేరు. నేను ఎవరిని ఫ్రెండ్స్ స్టేజిదాటి దగ్గరికి రానివ్వలేదు. రానివ్వాలని అనిపించేంతగా ఎవరూ నచ్చలేదు కూడా."

"ఒకేరా ఈ వయసులో ఇవన్నీ మామూలేకదా అనిఅడిగాను అంతే"

కరీంనగర్లో తనతో ఇంటర్ చదివిన ఫ్రెండ్స్ కలుద్దాం అంటే సాయంత్రం బయటికివెళ్లి డిన్నర్ చేసిబాగా పొద్దుపోయాక ఇల్లుచేరాడు. తర్వాత జరగడానికి కొత్తగా ఏమీలేదు. అందరూ పడుకున్నారు. తాను ల్యాప్టాప్ ముందేసుకుని కూర్చున్నాడు.

* * *

ఉదయం ఐదు గంటల సమయం, గడ్డకట్టిన చలి జనాల్ని గడగడ వణికిస్తోంది. బలరాం ఆదిత్య స్కూటర్ ఎక్కి బస్టాండక్ వెళుతున్నారు. అలవాటైన మౌనాన్ని బలరాం యధావిధిగా బద్దలుచేస్తూ కొడుక్కి బోధ మొదలుపెట్టాడు. "అవున్రా ఆదీ.. వచ్చావు వెళ్లావు అన్నట్లు కాకుండా వచ్చేప్పటికీ వెళ్లేటప్పటికీ కొంచెం తేడా ఉండాలి కదా? ఇంట్లో గడిపిన జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లాలి కదా" ఇలా బస్టాండ్ చేరేంత వరకు ఏదో చెబుతూనే ఉన్నాడు. గాలి శబ్దానికి సరిగ్గా వినపడక పోయినా తను ఏంచెప్తాడో సారాంశం ఆదిత్యకి తెలిసిందే.

బస్టాండ్‌లో బస్సు రెడీగా ఉంది. కొడుక్కి టికెట్ కొనిచ్చి పక్కన ఖాళీసీట్లో కూర్చుందామని అనుకున్నాడు కానీ బస్సు కదలడంతో చేసేదిలేక చెప్పేదిలేక టకటక బాయ్ చెప్పి బయలుదేరాడు. బండి తాళంచెవి కోసం స్వెటర్ జేబులో చేయి పెడితే ఏదో కాగితం తగిలింది. ఏంటబ్బా తీసిచూశాడు. అది ఒక ఉత్తరం, ఆదిత్య వాళ్ల నాన్నకు రాసింది. ఆశ్చర్యంతో చదవడం మొదలుపెట్టాడు.

**ఉదయం ఐదు గంటల సమయం, గడ్డకట్టిన చలి జనాల్ని గడగడ వణికిస్తోంది. బలరాం ఆదిత్య స్కూటర్ ఎక్కి బస్టాండక్ వెళుతున్నారు. అలవాటైన మౌనాన్ని బలరాం యధావిధిగా బద్దలుచేస్తూ కొడుక్కి బోధ మొదలుపెట్టాడు. "అవున్రా ఆదీ.. వచ్చావు వెళ్లావు అన్నట్లుకాకుండా వచ్చేప్పటికీ వెళ్లేటప్పటికీ కొంచెం తేడా ఉండాలి కదా? ఇంట్లో గడిపిన జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లాలి కదా" ఇలా బస్టాండ్ చేరేంతవరకు ఏదో చెబుతూనే ఉన్నాడు.**



"డియర్ డాడీ, మీకు ఎలాచెప్పాలో తెలియక మీ కళ్లలోకి సూటిగా చూస్తూ మాట్లాడలేక ఈలెటర్ రాస్తున్న. మీరంటే నాకు భయం కాదు గౌరవమే, కానీ ఎదురు పడాలంటే ఏదో బిడియం అడ్డుపడుతూ ఉంటుంది. ముఖ్యంగా మీరు నా భవిష్యత్తు గురించి ఆందోళన చెందకండి. నేను బాగానే చదువుతున్నాను. పనిలో పనిగా ఆన్లైన్‌లో కంప్యూటర్ కోర్సులు కూడా నేర్చుకుంటున్నాను. అలాగే వారానికి మూడు రోజులు రాత్రిపూట కాలేజీ పని పూర్తి చేసుకున్నాక అమెరికాలో ఇద్దరు హైస్కూల్ స్టూడెంట్స్‌కి మ్యాథ్స్ ట్యూషన్ ఆన్లైన్లో చెబుతున్నాను. ప్రతి చిన్న అవసరానికి మిమ్మల్ని డబ్బులు అడగకూడదని. ప్రతిరోజు అర్ధరాత్రి వరకు సెల్లు లేదా ల్యాప్టాప్‌తో గడపడం ముఖ్యంగా ఈ కారణాల వల్లే. మొన్ననే అమెజాన్ వెబ్ సర్వీసెస్ (aws) సర్టిఫికేషన్ కూడా సంపాదించాను. అదే విషయం మీకుచెప్పి అందరం కలిసి ఒకరోజంతా సరదాగా గడుపుదామని అనుకున్నాను. కానీ మీరు చాలాపొద్దున్నే వెళ్లిపోయారు. ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులను చిన్నపిల్లలలాగా చూడొద్దు నాన్నా. ప్రతి దానికి తల్లిదండ్రుల మీద ఆధారపడతారని, ప్రతివిషయం వాళ్లకు చెప్పేచేస్తారని అనుకోవద్దు. సెల్లు చూసినంత మాత్రాన సమయాన్ని వృథా చేస్తున్నారని భావించ వద్దు. ఎంతసేపూ సెల్లు చూస్తున్నానని అనుకున్నారు కానీ నేను ఏం చేస్తున్నానని తెలుసుకునే ప్రయత్నం చేయలేదు మీరు. చెప్పినా మీరు నమ్మరని నేనూ చెప్పలేదు.

నేను మీ బిడ్డను. మీరు తలవంచుకునేలా ఏ పని చేయను. నేను చాలాసార్లు మీతో గడపడానికి నా పరిస్థితి మేరకు పరిధి మేరకు ప్రయత్నించాను. మీ ఆఫీస్ బిజీ షెడ్యూల్ వల్ల, యూనియన్ లీడర్‌గా, ఇతర పనుల వల్ల అది సాధ్యపడలేదు. ఈసారి వచ్చినప్పుడు తప్పకుండా రెండురోజులు కనీసం ఒక్కరోజు నాకోసం లీవ్ పెట్టండి. మీతో పూర్తిరోజు గడపాలని నాకూ ఉంటుంది. మిమ్మల్ని సంతృప్తి పరచలేకపోతే బాధపెడితే క్షమించండి.

ఇట్లు మీ ఆదిత్య.

బలరాం గుండె బరువెక్కింది. కొడుకుని సరిగ్గా అర్థం చేసుకోలేకపోయానా అన్నకోణం అతన్ని మరింత బాధ పెట్టింది. వాడు చెప్పింది నిజమే. నా ఆఫీస్, నా యూనియన్ ఫ్రెండ్స్ అని తిరిగానే తప్ప కొడుకు వచ్చాడని వాడి టైమింగ్స్‌తో అడ్జస్ట్ అవ్వడానికి ఒక్కరోజుకూడా సిన్సియర్గా ప్రయత్నించ లేదు. అప్రయత్నంగా బలరాం కళ్లలోంచి రాలిన కన్నీటిబొట్లు ఉత్తరాన్ని కడిగాయి. బస్సు వెళ్లిపోయి రెండు నిమిషాలు గడిచింది. సెల్లులో వాట్సప్ మెసేజ్ శబ్దం ట్రింగ్‌మంది అదే మెసేజ్ 'సారీ నాన్నా'. కాకపోతే ఈసారి ఆదిత్య పెట్టలేదు. ఆదిత్యకు వచ్చింది. ఎవరు పెట్టారో చెప్పాలా? అక్కర్లేదు కదా!

వచ్చేవారం కథ..
**రేపన్నది నీదికాదు**
-కె.వి.లక్ష్మణరావు






అరుణ

# చైల్డ్ సెంటిమెంట్‌తో 'శబరి'



**తమిళనటి వరలక్ష్మీ శరత్ కుమార్ ఇప్పుడు తెలుగులో పలు చిత్రాలలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తెనాలి రామకృష్ణ, క్రాక్, నాంది, యశోద" వంటి చిత్రాలు ఆమెకు నటిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. దాంతో ఇప్పుడు తెలుగులో లేడీ ఓరియంటెడ్ మూవీ 'శబరి'లో నాయికగా నటించింది వరలక్ష్మీ శరత్ కుమార్. విశేషం ఏమంటే... 'శబరి' మే 3న పాన్ ఇండియా మూవీగా జనం ముందుకు వచ్చింది.**

సంజన (వరలక్ష్మీ శరత్ కుమార్) తల్లి చిన్నప్పుడే చనిపోవడంతో తండ్రి మరో వివాహం చేసుకుంటాడు. అయితే సవతి తల్లితో పడక పోవడంతో సంజన హాస్టల్ ఉండి చదువుకుంటుంది. ఆ తర్వాత తాను ప్రేమించిన అరవింద్ (గణేశ్ వెంకట్రామన్)ను వివాహం చేసుకుంటుంది. వాళ్లకు రియా (బేబీ నివేక్ష) అనే పాప పుడుతుంది. కొంతకాలానికి భర్త తనను మోసం చేస్తున్నాడని గ్రహించిన సంజన పాపను తీసుకుని, తన జీవితం తాను గడపడానికి ఊరు వదిలి వెళ్లిపోతుంది. స్నేహితురాలి సాయంతో ఉద్యోగంలో చేరి సింగిల్ మదర్‌గా గడుపుతున్న సమయంలో ఊహించని అవాంతరాలు ఆమెకు ఎదురవుతాయి. సంజన కూతురు రియాను కిడ్నాప్ చేయడానికి సూర్య (మైమ్ గోపీ) ప్రయత్నిస్తుంటాడు. భర్తను కాదని వెళ్లిపోయిన సంజన జీవితంలోని ఈ ఊహించని సంఘటనలకు కారణం ఎవరు? రియాను కిడ్నాప్ చేయాల్సిన పరిస్థితి సూర్యకు ఎందుకు వచ్చింది? అతనితో పోరాడి సంజన గెలవగలిగిందా? అనేది మిగతా కథ.

'శబరి' చిత్రం ఓ సైకలాజికల్ థ్రిల్లర్! దర్శకుడు అనిల్ కాట్జ్ కథను రెండు మూడు లేయర్స్‌గా రాసుకుని, సినిమా సాగుతుండగా ఒక్కో లేయర్‌ను తొలగిస్తూ వెళ్లాడు. సినిమా ప్రారంభంలోనే సూర్య జైలు నుండి తప్పించుకోవడం, సంజనకు సంబంధించిన వివరాలను హాస్పిటల్ నుండి సేకరించడం, అడ్డం వచ్చిన డాక్టర్‌ను, నర్స్‌ను హత్య చేయడంతో కథ ఆసక్తికరంగా అనిపిస్తుంది. ఇక సంజన పాత్ర తెర మీదకు వచ్చాక మరింత వేగం పుంజుకుంది. బాల్యంలోని కష్టాలు, పెరిగి పెద్దయ్యాక చేసుకునే ప్రేమ వివాహం, భర్త నుండి ఎడబాటు, సిటీకి దూరంగా ఉండాలనుకోవడం, అక్కడ ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు... ఇవన్నీ ప్రేక్షకులకు ఆసక్తిని కలిగించేవే. హాస్పిటల్‌లో మిస్ అయిన కూతురును వెతుక్కుంటూ సూర్య... సంజన వెంటపడడమనేది ఆమె భ్రమగా చూపించడంతో కథ మరో మలుపు తిరుగుతుంది. అక్కడ నుండి ప్రేక్షకుల ఊహకు అందకుండానే సాగింది. అలానే ద్వితీయార్థంలో తిరిగి సంజన ఇబ్బందుల్లో పడటం, కూతురును రక్షించుకోవడం కోసం ప్రాణాలను పణంగా పెట్టడం, మిత్రుడు రాహుల్ సాయంతో అడ్డంకులను తొలగించుకోవడంతో కథ సుఖాంత మైంది.

వరలక్ష్మీ శరత్ కుమార్ దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించింది. దాంతో ఆమెకు సౌతిండియాలో చక్కని గుర్తింపే ఉంది. ఈ యేడాది సంక్రాంతి కానుకగా వచ్చిన 'హనుమాన్' మూవీతో ఉత్తరాది వారికి వరలక్ష్మీ పరిచయం అయ్యింది. పైగా ఆమె నటించిన పలు దక్షిణాది చిత్రాలు హిందీలోనూ డబ్ అయ్యాయి. దాంతో కథలోని వైవిధ్యం కారణంగా నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల దీనిని పాన్ ఇండియా మూవీగా నిర్మించారు. ఆ రకంగా దర్శక నిర్మాతలు బడ్జెట్ విషయంలో రాజీపడకుండా దీనిని తెరకెక్కించడానికి ఓ సౌలభ్యం కలిగింది.

బేసికల్‌గా ఇది తెలుగు సినిమానే అయినా... తమిళ నటులు గణేశ్ వెంకట్రామన్, మైమ్ గోపీ కీలక పాత్రలు పోషించారు. వరలక్ష్మీ శరత్ కుమార్ సంజన పాత్రకు చక్కని న్యాయమే చేకూర్చింది. కూతురు కోసం ఎంతకైనా తెగించే తల్లిగా మెప్పించింది. ఆమె సవతి తల్లిగా 'కార్తీక దీపం' ఫేమ్ అర్చన అనంత్ నటించింది. చిన్నప్పటి సంజన పాత్రను అదే సీరియల్‌లో డాక్టర్ బాబు కూతురుగా నటించిన బేబీ కృతిక చేసింది. నిజానికి ఆయా పాత్రధారులను దర్శకుడు సరిగా ఉపయోగించుకోలేదు. సంజన తండ్రి పాత్రను ప్రభు, స్నేహితురాలిగా సునయన, సినిమాలో కీలక పాత్రను శశాంక్ పోషించారు. ఇతర పాత్రలను రాజశ్రీ నాయర్, మధునందన్, రషిక బాలి, వైవా రాఘవ, భద్రం, ఆశ్రిత వేముగంటి, హర్షిణి కోడూరు తదితరులు చేశారు.

ఇది కమర్షియల్ ఎంటర్ టైనర్ కాదు. కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీ. దాంతో సాధారణ ప్రేక్షకులు కోరుకునే సాంగ్స్, ఫైట్స్‌కు ఇందులో చోటు లేదు. అయితే కథానుగుణంగా వరలక్ష్మీ శరత్ కుమార్‌తో కొన్ని పోరాట సన్నివేశాలను చిత్రీకరించారు. అలానే జుంబా డాన్స్ చేయించారు. పాటలు కూడా సందర్భానుసారంగానే నేపథ్యంలో వస్తాయి. గోపీసుందర్ నుండి గొప్ప మెలోడీలను ఊహించలేం. కాకపోతే... సాహిత్యం అర్థవంతంగా ఉంది. ఈ చిత్రానికి కథ, కథనం, మాటలను దర్శకుడు అనిల్ కాట్జ్ సమకూర్చుకున్నారు. రాహుల్ శ్రీవాస్తవ సినిమాటోగ్రఫీ, ధర్మేంద్ర కాకరాల ఎడిటింగ్ ఓకే. డాటర్ సెంటిమెంట్ నేపథ్యంలో రూపుదిద్దుకున్న 'శబరి'లో ఊహకందని మలుపులు ఉన్నా... వాటిని ప్రేక్షకులక కన్వెన్సింగ్‌గా తెలియచెప్పడంలో అనిల్ కాట్జ్ విఫలమయ్యాడు. సినిమాకు 'శబరి' అనే పేరు పెట్టడానికి కారణం కూడా ఎంతో లోతుగా ఆలోచిస్తే కానీ అర్థం కాని పరిస్థితి. అయితే.... టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటనేదే ఈ సినిమాలోని కీలకాంశం కాబట్టి దానిని రివీల్ చేయడం భావ్యం కాదు. ఏదేమైనా నిర్మాత మహేంద్ర నాథ్ ఫిల్మ్ ప్రొడక్షన్ మీద ఆసక్తితో రొటీన్ కమర్షియల్ డ్రామా చేయకుండా ఎంతో కొంత వైవిధ్యమైన చిత్రాన్ని అందించాలని ప్రయత్నించారు. అది ఆయన అభిరుచికి నిదర్శనం. రాబోయే రోజుల్లో ఈ ప్రొడక్షన్ హౌస్ నుండి మరిన్ని మంచి చిత్రాలు వచ్చే ఆస్కారం ఉంది. 'శబరి' లాంటి కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీస్‌ను ఓటీటీలో చూడొచ్చు కానీ పనికట్టుకుని థియేటర్‌కు వెళితే కొంత నిరాశకు గురికాకతప్పదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్




ప్రపంచ క్రీడారంగ చరిత్రలోనే మొదటి మూడు అత్యుత్తమ లీగ్ బ్రాండ్లలో ఒకటిగా మన ఐపీఎల్ నిలిచింది. కేవలం 17 సంవత్సరాల కాలంలోనే బ్రాండ్ విలువ రూ. వేల కోట్లకు చేరింది.రంగం ఏదైనా ముందుగా ఓ బ్రాండ్ ను సృష్టించడం, దానికి అత్యున్నత ప్రమాణాలను జతచేసి సమర్థంగా నిర్వహిస్తూ ఉంటే కాసుల వర్షం కురుస్తూంటుంది. దానికి ప్రత్యక్ష తార్కాణమే భారత క్రికెట్ బోర్డు గత 17 సీజన్లుగా నిర్వహిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్. 2008లో ప్రారంభమైన ఇండియన్ క్రికెట్ లీగ్ (ఐపీఎల్)కు 2024 సీజన్ నాటికి ఇంతింతై..అంతింతై అన్నట్లుగా పెరిగిపోయింది.

# భారత క్రికెట్ 'ఖజానా' ఐపీఎల్ జమానా!

భారత క్రికెట్ బోర్డు సృష్టి 'ఐపీఎల్ బ్రాండ్' విలువ సీజన్ సీజన్‌కు ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. గత 18 సీజన్లలో 433 రెట్ల మేర బ్రాండ్ విలువ పెరిగి, 'డెకాకోర్న్' స్థాయికి చేరినట్లు 'బ్రాండ్ ఫైనాన్స్' అనే అంతర్జాతీయ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది. గతేడాదిలో బ్రాండ్ విలువ 28 శాతం పెరగడంతో 10.7బిలియన్ల (సుమారు లక్ష వేల కోట్లరూపాయల) స్థాయికి చేరినట్లు ఆ సంస్థ ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్లో వివిధ దేశాలు నిర్వహిస్తున్న క్రికెట్ లీగ్‌లకు ఐపీఎల్ చుక్కానిలా నిలుస్తోందని కొనియాడింది.

**ప్రొఫెషనలిజమ్ తోనే....**

లీగ్‌లో తలపడుతున్న మొత్తం 10 ఫ్రాంచైజీలు తమ కార్యకలాపాలను మార్కెటింగ్ నిపుణుల పర్యవేక్షణలో కొనసాగిస్తూ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నట్లు తేలింది. 2023 –2027 మధ్యకాలానికి.. మీడియా ప్రసారహక్కుల విక్రయం ద్వారా ఐపీఎల్ బోర్డుకు 6.02 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరడం రికార్డేనని పేర్కొంది. ఐపీఎల్ 17వ సీజన్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఖతర్ ఏయిర్ వేస్‌తో మూడేళ్లకుం రూ.75 కోట్లఒప్పందం కుదుర్చుకోడం.. బ్రాండ్ విలువ సత్తాకు నిదర్శనమని తేలింది.

**రెండు కొత్త ఫ్రాంచైజీల చేరికతో....**

ప్రస్తుత ఐపీఎల్ 17వ సీజన్ పోటీలు దేశంలోని 11 వేర్వేరు స్టేడియాలలో వడివడిగా సాగిపోతున్నాయి. నిలకడగా సాగుతున్న టోర్నీలో క్రికెట్‌కు, మైదానాలకు మధ్య సుదీర్ఘ అనుబంధం పెరిగింది. మ్యాచ్‌ల వారీగా గణిస్తే మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో ఐపీఎల్‌ను రెండో అతిపెద్ద లీగ్‌గా పరిగణిస్తున్నారు. రెండు కొత్త జట్లు చేరడంతో 2023లో ఐపీఎల్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ.1.6 బిలియన్ డాలర్లు అదనంగా పెరిగింది. దీనితో ఐపీఎల్ టోర్నీలో నిర్వహించే మ్యాచ్‌ల సంఖ్య 74 నుంచి 94కి పెరిగింది. 2008లో డీల్ పరిమాణం 20 రెట్లు ఎక్కువగా పెరిగింది. ఇప్పుడు ఐపీఎల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.లక్ష వేల కోట్లు (10 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ). 2008లో ఒక యూనికార్న్ టోర్నీగా మొదలైన ఐపీఎల్.. ఇప్పుడు డెకాకార్న్‌గా అవతరించింది. అంటే దాని విలువ పది బిలియన్ డాలర్ల పై చిలుకే.

**ఫ్రాంచైజీల విలువా పైకి పైకి...**

ఐపీఎల్ ఫ్రాంచైజీలు సైతం తమ బ్రాండ్ విలువను గణనీయంగా పెంచుకొంటూ వస్తున్నాయి. ఐదుసార్లు విన్నర్ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ విలువ 83 మిలియన్ డాలర్లతో అత్యధిక బ్రాండ్ విలువ పలుకుతోంది. ఆ తర్వాతి స్థానంలో కోల్‌కతా నైట్ రైడర్స్ 77 మిలియన్ డాలర్లు, చెన్నై సూపర్ కింగ్స్ 74 మిలియన్ డాలర్లు, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ (ఆర్సీబీ) 68 మిలియన్ డాలర్లు, ఢిల్లీ క్యాపిటల్స్ 62 మిలియన్ డాలర్లతో ఉన్నాయి. కాగా, ఐపీఎల్ వీక్షకులు సంఖ్య 450 మిలియన్లకు చేరింది. ప్రస్తుత సీజన్ మొదటి 26 మ్యాచ్‌లను 450 మిలియన్ల మంది వీక్షించడం ఓ అరుదైన రికార్డుగా నిలిచిపోతుంది. ఐపీఎల్ మ్యాచ్‌లను వీక్షించే సమయం కూడా 188 బిలియన్ నిముషాలకు చేరినట్లు బ్రాండ్ ఫైనాన్స్ విశ్లేషించింది.

**బీసీసీఐకి 5వేల కోట్ల రూపాయల ఆదాయం..**

టీవీ ప్రసారాలు, డిజిటల్ ప్రకటనలు ద్వారానే ఐపీఎల్ బోర్డుకు రూ.5వేల కోట్లు ఆదాయం సమకూరింది. ఐపీఎల్ ప్రసారహక్కుల్లో అధిక భాగాన్ని 2023–2027 కాలానికి రిలయన్స్ గ్రూప్ దక్కించుకోగలిగింది. ఆ సంస్థే రూ. 23,758 కోట్లు చెల్లిస్తోంది టీవీ ప్రసారహక్కులను డిస్నీ స్టార్ సంపాదిం చింది. మరోవంక, ఐపీఎల్ ప్రసారాలకు అత్యధిక రేటింగ్ ఉండడంతో బహుళ జాతి సంస్థలతో పాటు దేశీయ వ్యాపార దిగ్గజాలు తమ ఉత్పత్తుల ప్రచారం కోసం ఐపీఎల్ వేదికను వాడు కోడానికి పోటీపడు తున్నాయి.

**ఫ్రాంచైజీ యాజమాన్యాలకు కోట్ల వెల్లువ!**

ఐపీఎల్ అంటే కోట్ల రూపాయల వ్యాపారం. ఐపీఎల్ మ్యాచ్‌లు జరిగే సమయంలో ప్రతిక్షణం, ప్రతి నిమిషం రూ.లక్షల వ్యవహారం. ప్రారంభ సీజన్లో 400 నుంచి 500 కోట్ల రూపాయల పెట్టుబడితో మొదలై ఇప్పటికే వెయ్యి నుంచి 1500 కోట్ల రూపాయలకు పైగా సంపాదించిన ఫ్రాంచైజీలు చాలానే ఉన్నాయి. సీజన్ కు 100 నుంచి 1500 కోట్ల రూపాయల వరకూ ఆర్జించగలుగుతున్నాయి. దీనికితోడు బీసీసీఐకి లభించే ప్రసార, డిజిటల్ మీడియా హక్కుల ఆదాయంలో సింహభాగం తమ ఖాతాలలో జమ చేసుకొంటున్నారు. మ్యాచ్‌లో పాల్గొనే తమజట్టు క్రికెటర్ల జెర్సీలు, కిట్ బ్యాగులు, టోపీలు, బ్యాటులు..కాదేదీ అనర్హమంటూ..ప్రతి అంగుళాన్ని స్పాన్సర్లకు అమ్మేస్తూ కోట్ల రూపాయలు వెనకేసుకొంటున్నాయి.

**భారత ఆర్థిక వ్యవస్థకు ఐపీఎల్ దన్ను..**

భారత ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడంలో ఐపీఎల్ తనవంతు పాత్ర పోషిస్తూ వస్తోంది. 2015లో ప్రభుత్వం వెలువరించిన నివేదిక ప్రకారం 11.5 బిలియన్ డాలర్లు భారత జీడీపీకి వచ్చి చేరింది. 2015 నుంచి 2023 మధ్యకాలంలో భారత ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలలో ఐపీఎల్ పాత్ర అంతాఇంతా కాదు. ఐపీఎల్ ద్వారా సమకూరే రాబడిలో అధికమొత్తాన్ని దేశంలో క్రికెట్ మౌలికసదుపాయాల కోసం వెచ్చిస్తున్నట్లు బీసీసీఐ కార్యదర్శి జే షా చెబుతున్నారు. దేశంలోనే మారుమూల ప్రాంతాలలో సైతం క్రికెట్ మౌలిక సదుపాయాల కల్పన కోసం బీసీసీఐ భారీ మొత్తాలలో నిధులు అందచేస్తున్నట్లు బీసీసీఐ వివరించింది. భారత క్రికెట్ అభివృద్ధితో పాటు దేశ సర్వతోముఖాభివృద్ధికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడుతున్న ఐపీఎల్ మనదేశానికే గర్వకారణం. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

# మంగళసూత్రాలకు మా

**కేంద్రంలో తమ ప్రభుత్వం వస్తే స్థిర, చరాస్తులపై ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తామంటూ ఏప్రిల్ 7న కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో ఆయన మాట మార్చారు. ఏప్రిల్ 24న ఢిల్లీలో జరిగిన సామాజిక న్యాయసదస్సులో మాట్లాడుతూ ఈ సర్వే ఆస్తులను గుర్తించడానికి కాదు, ప్రజలకు ఏమేరకు అన్యాయం జరిగిందో తెలుసుకోవడానికి మాత్రమేనని చెప్పారు. కానీ ఇలా సదుద్దేశంతో చేయాలనుకున్న సర్వే దేశాన్ని కూల్చే కుట్ర ఎట్లా అవుతుందంటూ సమర్థించుకున్నారు.**




గాంధీల కుటుంబానికి సన్నిహితుడు, ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ ఛైర్మన్ శ్యాం పిట్రోడా చేసిన వ్యాఖ్యలు మరో దుమారం రేపాయి. ఏప్రిల్ 23న ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన, అమెరికాలో వారసత్వ పన్ను అమల్లో ఉందని, దాన్ని మనదేశంలోనూ అమల్లోకి తెస్తే బాగుంటుందన్న రీతిలో చెప్పారు. "అమెరికాలో వంద మిలియన్ డాలర్ల ఆస్తి కలిగిన వ్యక్తి మరణిస్తే అందులో 55శాతం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. 45 శాతం మాత్రమే వారసులకు దక్కుతుంది. సంపాదించిన ఆస్తుల్లో సింహభాగం సహచర ప్రజల కోసం వదులుకోవాలని ఈ చట్టం చెబుతోంది. నాకు ఈ చట్టం నచ్చింది" అన్నారు. వాస్తవానికి ఈ వారసత్వ పన్ను చట్టం అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. రాహుల్, శ్యాంపిట్రోడా వ్యాఖ్యలతో కాంగ్రెస్ స్వీయరక్షణలో పడింది. ఆస్తుల పునఃపంపిణీ అంశాన్ని మేనిఫెస్టోలో పేర్కొనలేదని, వంశ పారంపర్య ఆస్తుల హక్కులపై శ్యాం పిట్రోడా చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమంటూ కాంగ్రెస్ సర్ది చెప్పే యత్నం చేసింది.

**మేనిఫెస్టోలో ఏముంది?**

'దేశవ్యాప్తంగా సామాజిక-కులగణను చేపట్టడం ద్వారా వారి సామాజిక ఆర్థిక స్థితిగతులపై స్పష్టమైన అవగాహనకు వచ్చిన తర్వాత సేకరించిన సమాచారం ఆధారంగా గట్టిచర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ భూములు, భూసంస్కరణల చట్టం కింద మిగులు భూములను పేదలకు పంచుతాం' అని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అంటే విధానాల్లో తగిన మార్పులు తీసుకొని రావడం ద్వారా సంపద, ఆదాయం విషయంలో దేశంలో పెరుగుతున్న అంతరాలను పరిష్కరిస్తామన్న అర్థం రావడం వివాదానికి కారణమైంది. మేనిఫెస్టోలో పేర్కొన్న ఈ అంశం వెనుక ఆస్తుల పంపిణీ చేసే రహస్య అజెండా ఉన్నదని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముస్లిం అనుకూల వైఖరికి 2004లో యూపీఏ ప్రభుత్వం నియమించిన రంగనాథ్ మిశ్రా కమిటీ సిఫారసులను వారు ఉదహరిస్తున్నారు. ఉద్యోగాల్లో ముస్లింలకు పదిశాతం, ఇతర మైనారిటీ వర్గాలకు ఐదు శాతం చొప్పున రిజర్వేషన్ కల్పించాలని, అన్ని మతాల్లో ఎస్సీ స్థాయి కల్పించవచ్చునని ఈ కమిటీ సిఫారసు చేసింది. తర్వాతికాలంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడానికి యత్నించినా కోర్టులు అడ్డుకున్న సంగతిని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు.


**కాంగ్రెస్‌పై మోదీ ముప్పేట దాడి**

కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల్లో బలమైన అస్త్రాలుగా మార్చుకున్నారు. వారసత్వ పన్ను మాటను ప్రస్తావిస్తూ ప్రధాని, పన్నులతో పీడించడంలో మరణించినవారిని కూడా కాంగ్రెస్ వదిలేలా లేదంటూ ఎద్దేవా చేశారు. వారసులకు ఆస్తులు దక్కకుండా లాక్కుంటుందంటూ "జిందగీ కే సాథ్ భీ...జిందగీ కే బాద్ భీ" అనే ఎల్ఐసీ బహుళ ప్రజాదరణ పొందిన నినాదాన్ని అన్వయిస్తూ మోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న "దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కులగణన" చేపడతామన్న అంశంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 2006లో మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలతో ఈ హామీని జత చేస్తూ 'కాంగ్రెస్ దేశ ప్రజల సంపదను ఎక్కువమంది పిల్లలున్నవారికి పంచడానికి యత్నిస్తోంది' అంటూ చేస్తున్న దాడికి కాంగ్రెస్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మోదీ ప్రధానంగా మూడు సందర్భాల్లో కాంగ్రెస్‌పై ఎదురు దాడికి దిగడం కనిపిస్తుంది. ఏప్రిల్ 22న ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో ఆయన మాట్లాడుతూ "సంపద పునఃపంపిణీ చేస్తానని మ్యానిఫెస్టోలో పేర్కొనడం, అర్బన్ నక్సల్ మనస్తత్వానికి చిహ్నం" అని విమర్శించారు. ఏప్రిల్ 23న టోంక్-సవాయ్ మాధోపూర్ (రాజస్థాన్) నియోజకవర్గంలో జరిపిన ఎన్నికల ప్రచారం సందర్భంగా "యూపీఏ పాలనలో ఆంధ్రప్రదేశ్ లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ కోటాను తగ్గించి ముస్లింలకు రిజర్వేషన్ సదుపాయం కల్పించింది' అని ఆరోపించారు. అంతకు రెండు రోజుల ముందు రాజస్థాన్ లోని బాన్స్‌వారా లో మాట్లాడుతూ, దేశ వనరులపై ముస్లింలకు తొలి హక్కు ఉంటుందని కాంగ్రెస్ వ్యాఖ్యానించిందని, దేశ సంపదను "ఎక్కువమంది పిల్లలున్నవారికి", "చొరబాటుదార్లకు" పంపిణీ చేస్తుందని విమర్శించారు. నిజానికి ఈ ఆస్తులు, బంగారం సర్వే నిర్వహించి పునః పంపిణీ చేసేవిధానం అర్బన్ నక్సల్స్‌దని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. మధ్య తరగతి మహిళల మంగళ సూత్రాలపై కూడా కాంగ్రెస్ కన్ను పడిందని మోదీ



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

# ల్బిస్ట్ మంత్రం



తీవ్ర విమర్శ చేశారు.

**కాలంచెల్లిన విధానాలతో కాంగ్రెస్**

కాంగ్రెస్ మైనారిటీల బుజ్జగింపు, సెక్యులరిజం, భ్రమలతో కూడిన విశ్వాసం (మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు మతపరమైన హింసకు గురవుతున్నారన్న భ్రమ) అనే మూడు కాలం చెల్లిన విధానాలను పట్టుకొని వేలాడుతోంది. 'మతపరమైన కోటా' అనే కాలం చెల్లిన చట్రం నుంచి బయటకు రాలేక పోతోంది. ఇది రాజ్యాంగ కర్తలు అప్పట్లోనే పూర్తిగా వ్యతిరేకించిన అంశం. అదేవిధంగా 'జాతీయ వనరులపై మైనారిటీలకు మొదటి హక్కు' అన్న మన్మోహన్ సింగ్ 'అభ్యంతరకరమైన' వ్యాఖ్యలనూ ఆ పార్టీ ఖండించలేకపోతోంది. 'ముస్లింలు ఏవిధంగా ప్రతిస్పందిస్తారు' అనేదానిపై ఆధారపడి తన విధానాలను కొనసాగించడంతో, కాంగ్రెస్ ముస్లిం అనుకూల పార్టీగా పేరు సుస్థిరం చేసుకుంది. యూనిఫామ్ సివిల్‌కోడ్, 370వ రాజ్యాంగ అధికరణ రద్దు అంశాలపై కూడా కాంగ్రెస్ రాజ్యాంగం ఆధారంగా కాకుండా కేవలం 'ముస్లింల స్పందన ఎట్లావుంటుందో' అన్న కోణంలోనే స్పందించడం గమనార్హం. స్వాతంత్ర్యానికి ముందు కూడా 'వందేమాతరం' జాతీయ గీతంగా చేయాలన్నదానిపై జరిగిన చర్చల్లోనూ, జాతీయ పతాకానికి మూడు రంగుల విషయంలో కూడా కాంగ్రెస్ విధానాన్ని కేవలం ఈ 'ముస్లిం అనుకూల' విధానమే శాసించింది.

**సామ్యవాద విధానం**

1955లో ఆవడి (చెన్నై పశ్చిమ శివారు) కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమా వేశం 'సామ్యవాద అభివృద్ధి విధానాన్ని' అధికారికంగా ఆమోదించింది. అక్కడే నెహ్రూ మాట్లాడుతూ "సోషలిజం లేదా కమ్యూనిజం సంపద పంపిణీకి దోహదం చేస్తాయి. కానీ మనదేశంలో ప్రస్తుతం సంపద లేదు, కేవలం పేదరికం తప్ప" అన్నారు. తర్వాత ఆయనే "మనం సంపదను సృష్టించాలి, దాన్ని పంపిణీ చేయాలి" అంటూ కొత్తపల్లవి అందుకున్నారు. బహుశా రాహుల్ తన ముత్తాతగారి మాటల్లోని కొన్ని అంశాలను ఇప్పుడు బయటకు తీశారని చెప్పాలి. ఈ సంపదను ఏవిధంగా పంచాలనే రాహుల్ సందేహాన్ని, శ్యాంపిత్రోడా వంశపారంపర్య పన్ను విధానం అమలు ద్వారా దీన్ని సాధ్యం చేయవచ్చునని చెప్పకనే చెప్పారు. 1976లో కాంగ్రెస్ రాజ్యాంగ కర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా ఎటువంటి కారణం లేకుండా 'సోషలిస్ట్', 'సెక్యులర్' అనే పదాలను రాజ్యాంగ పీఠికలోకి ఎందుకు చొప్పించాల్సివచ్చింది? పరిశీలిస్తే నాటి ఇందిరా గాంధీ, నేటి రాహుల్ గాంధీ విధానాల్లో ఎంతమాత్రం తేడాలేదన్నది స్పష్టమవుతోంది. అయితే ఈ రెండు అంశాలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో లేనప్పటికీ, ఆపార్టీ 'రహస్య అజెండా' ఇదేనన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం కావడానికి దోహదం చేశాయనే చెప్పాలి.

**సీడీఎస్‌పై మోదీ దాడి**

దేశ ఆర్థికాభివృద్ధి పేరుతో 1963, 1974 సంవత్సరాల్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు 'కంపల్సరీ డిపాజిట్ స్కీమ్' (సీడీఎస్)ను అమలు చేసాయి. దీని ప్రకారం దేశంలోని పన్ను చెల్లింపుదార్లు తమ సంపాదనలో కొంత మొత్తాన్ని మూడు నుంచి ఐదేళ్లు డిపాజిట్ చేయాలి. ఆ కాలం తర్వాత ఆయా మొత్తాలను ప్రభుత్వం తిరిగి చెల్లించింది. గతంలో ఈపని కాంగ్రెస్ చేసింది, ఇప్పుడు మళ్లీ చేస్తుందంటూ నరేంద్రమోదీ దాడి



పిత్రోడా రాహుల్

చేయడం మొదలుపెట్టారు. ఎమర్జెన్సీ విధించడానికి ఏడాది ముందు అంటే 1974లో ఇందిరాగాంధీ నేతృత్వంలోని ప్రభుత్వం మళ్లీ ఇటువంటి స్కీమ్‌ను అమల్లోకి తెచ్చింది. విపక్షాలు తీవ్రంగా వ్యతి రేకించాయి. నాడు దేశంలో ద్రవ్యోల్బణం ఏకంగా 28.6 శాతానికి చేరుకుంది. 1971నాటి బంగ్లాదేశ్ విమోచన యుద్ధం ప్రభావం దేశంపై ఇంకా బలీయంగా కొనసాగుతున్న కాలమది. దీని ప్రకారం డిపాజిట్ చేయాల్సిన మొత్తాన్ని 4% నుంచి 18% వరకు నిర్ణయించారు. దీనిపై వ్యతిరేకత రావడంతో ఈ స్కీమ్‌ను ఎత్తేస్తానని కాంగ్రెస్ 1984 ఎన్నికల ముందు వాగ్దానం చేయక తప్పలేదు.

**సంపదసృష్టి వల్లనే అభివృద్ధి సాధ్యం**

సంపద పంచే పద్ధతిని 1917లో బోల్షవిక్ విప్లవంతో లెనిన్ రష్యాలో తెచ్చారు. యుఎస్ఎస్ఆర్ కుప్పకూలిపోవడంతో అక్కడ కమ్యూనిస్టులు దెబ్బతిన్నారు. రష్యా మాదిరిగానే చైనా 1949లో సంపదను పంచినప్పటికీ, రష్యా వైఫల్యం దృష్ట్యా డెంగ్ జియావోపింగ్ సంపద పంచడం స్థానే, సంపద సృష్టిపై దృష్టి సారించారు. మార్కెట్ ఆర్థికసూత్రాలు పాటించడంతో చైనా సక్సెస్ అయింది. సంపద పంచుతానంటే, దాన్ని సృష్టించడానికి ఎవరైనా ముందుకు ఎట్లా వస్తారు? పొలాల్లో పనిచేయడమే కష్టపడటం కాదు, ఇతర రంగాల్లో కూడా కష్టం అనేది ఉన్నది. పెట్టుబడి పెట్టేవాడు సృజనాత్మకంగా ఆలోచించి ముందు కెళతాడు. లాభాలు సంపాదించ డమే కాదు పదిమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాడు. ఇటువంటివారిని వర్గశత్రువులుగా పరిగణించడం భారత్‌లో అలవాటైపోయింది. సోషలిస్టు ఆర్థికవ్యవస్థపై నమ్మకంతో పెరగడమే ఇందుకు కారణం. సంపద సృష్టికర్తలను కమ్యూనిస్టు ఫిలాసఫీ వర్గశత్రువులుగా ప్రచారం చేసింది. దానికి పరోక్షంగా కాంగ్రెస్ మద్దతిచ్చింది. మార్కెట్ ఆధారిత వ్యవస్థలో ఆర్థిక అసమానతలు పెరగడం అత్యంత సహజం. ఈ అసమానతలు తగ్గించాల్సిందే. కానీ అందుకు వారు చెబుతున్నది పూర్తిగా విఫలమార్గం! సంపద సృష్టికి ప్రోత్సాహం ఇవ్వాలనేది ప్రాథమిక సూత్రం. బెంగాల్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి బి.సి.రాయ్ (బిమన్‌చంద్రరాయ్) పదవిలో ఉన్నంత కాలం దేశంలోనే కలకత్తా నంబర్ వన్‌గా ఉండేది. ఇప్పుడు గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, తదితర రాష్ట్రాలను ఎందుకు చెప్పుకుంటున్నాం? 34 సంవత్సరాలు కమ్యూ నిస్టులు, 2011నుంచి కొనసాగుతున్న మమతా బెనర్జీ పాలనకూడా కలిపితే 50 ఏళ్ల కాలం సంపద సృష్టిపై దృష్టి పెట్టక పోవడమే ప్రధాన కారణం.

**కాంగ్రెస్ ఒక విరోధాభాస**

సామ్యవాదాన్ని అధికారికం చేసింది కాంగ్రెస్సే. సరళీకృత ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టింది కూడా ఆపార్టీనే. ఇప్పుడు ఆర్థిక, కులగణనపై మాట్లాడు తున్నదీ అదే. పరస్పర విరుద్ధ విధానాలను ఎప్పటి కప్పుడు అనుసరించే కాంగ్రెస్ ఒక విరోధాభాసగా మిగిలిపోయింది. మరిప్పుడు సామాజిక ఆర్థిక కులగణనపై రాహుల్ మాట్లాడుతున్నారంటే, ప్రధాన కారణం కాంగ్రెస్‌కు స్పీచ్ రైటర్లుగా వామపక్ష భావజాలికులు ఉండటమే. ఈశాన్య ఢిల్లీ కాంగ్రెస్ అభ్యర్థి కన్హయకుమార్ జేఎన్‌యూలో వామపక్ష విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఉన్న కాలంలో, పార్లమెంట్‌పై దాడికి పాల్పడిన కేసులో ఉరిశిక్షకు గురైన అఫ్జల్ గురుకు అనుకూలంగా కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యక్తి! ప్రస్తుతం ఈయన రాహుల్ ఆంతరంగికుల్లో ఒకడు. కాంగ్రెస్‌పై లెఫ్ట్ లిబరల్స్ ప్రభావానికి ఇదొక ఉదాహరణ మాత్రమే! ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

## శ్రీ అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయం - చిత్తూరు



చిత్తూరు జిల్లాలోని అర్ధకొండ గ్రామంలో వెలసిన వీరాంజనేయ స్వామి ఆలయమిది. దీనిని చోళరాజులు నిర్మించారని చారిత్రక ఆధారాలు తెలుపుతున్నాయి. ఈ క్షేత్రంలోని సంజీవరాయ పుష్కరిణి ఎంతో ప్రసిద్ధి పొందింది. ఇందులోని నీటిని సేవిస్తే, ఆ నీటిలోని వనమూలికల ప్రభావంతో వ్యాధులు నయం కావడమే గాక మనోవాంఛలు కూడా నెరవేరతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. ఆంజనేయ స్వామి సంజీవని పర్వతాన్ని తీసుకువెళ్తుండగా అర్ధకొండ విరిగి నేల మీద పడిందని, అదే అర్ధకొండ గ్రామంగా ఏర్పడిందని చెబుతారు.

## కథ | తోట నాయకుడు

చిన్ని, బంటి ఒకే స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నారు.

చిన్ని తనకు అప్పజెప్పిన ప్రతి పనీ జాగ్రత్తగా చేసేది. కానీ బంటి మాత్రం కొంచెం అల్లరి పిల్లాడు. తన పనులు బాగానే చేసుకున్నా, పక్కవారి పనులు చెడగొట్టి సరదాపడేవాడు.

ఒకరోజు స్కూల్లో అందరికీ తలా ఒక మొక్క ఇచ్చి వాటిని బడి తోటలో నాటాలని చెప్పారు. పిల్లలందరూ ఎవరి మొక్కను వారు చక్కగా నాటారు. చిన్ని, బంటి కూడా వాళ్ల మొక్కలు వేగంగా నాటారు.

బంటి తన మొక్క నాటడం అయిపోగానే చిన్ని మొక్క వైపు చూశాడు. చిన్ని అటు తిరగ్గానే ఆ మొక్క పీకేసి ఏమీ ఎరగనట్టు నుంచున్నాడు.

పాపం చిన్ని చిన్నబోయింది. అలా చేసింది బంటి అని తెలుసు.




## పద్యం



సిరిగల వాని కెయ్యెడల చేసిన మేలది నిష్ఫలం బగున్
నెఱి గుఱిగాదు పేదలకు నేర్చిన చేసిన సత్ఫలంబగున్
వఱపున వచ్చి మేఘు డొక వర్షము వాడినచేలమీదటన్
కురిసిన గాక అంబుధుల కుర్వగ నేమి ఫలంబు భాస్కరా!

**భావం :** ధనవంతునికి మనం చేసే మేలు వ్యర్థం. పేదవానికి చేస్తే ప్రయోజనం కలుగుతుంది. వానలు లేనపుడు ఎండిపోతూ ఉన్న చేల మీద మేఘుడు వాన కురిస్తే ఫలితం ఉంటుంది కానీ, సముద్రం మీద కురిస్తే ప్రయోజనం ఉండదు కదా!

## సూక్తి

'విద్వాన్ సర్వత్ర పూజ్యతే'

విద్వత్వం చ నృపత్వం చ నైవ తుల్యం కదాచన
స్వదేశే పూజ్యతే రాజా, విద్వాన్ సర్వత్ర పూజ్యతే

**భావం :** పాండిత్యాన్ని, రాజరికాన్ని పోల్చడానికి వీలులేదు. రాజు స్వదేశంలోనే పూజనీయుడు. విద్వాంసుడు లోకంలో ఎక్కడైనా గౌరవం అందుకుంటాడు.



## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| చెట్లు | ఆభరణాలు |
| బొగ్గు | కాగితాలు |
| వజ్రాలు | దుస్తులు |
| పత్తి | సుత్తి |
| ఇనుము | ఇంధనం |

జవాబులు : చెట్లు–కాగితాలు, బొగ్గు–ఇంధనం, వజ్రాలు–ఆభరణాలు, పత్తి–దుస్తులు, ఇనుము–సుత్తి.

## భారత స్వాతంత్య్ర సమరయోధులు

### యదునందన్ శర్మ



బిహార్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 1896లో ఆర్వాల్ జిల్లాలోని మాంజియావాన్ గ్రామంలో జన్మించారు. రేయోరాలో జమీందార్లు, బ్రిటిషర్లకు వ్యతిరేకంగా టిల్లర్ల హక్కుల కోసం ఒక ఉద్యమించారు. శాసనోల్లంఘన ఉద్యమంలో చేరారు. దాంతో పోలీసులు 1930లో అరెస్టు చేసి 16 నెలల పాటు జైలు శిక్ష విధించారు. జైలు నుండి విడుదలైన తరువాత 1933లో కిసాన్ ఉద్యమంలో చేరాడు. 1975లో తుది శ్వాస విడిచారు.

వెంటనే మాస్టారి దగ్గరికి వెళ్లి విషయం చెప్పింది. అంతే కాదు, ఒక ఉపాయమూ చెప్పింది.

మాష్టారు వచ్చి పిల్లలని వరసలో నిల్చోబెట్టి ఇలా చెప్పారు.. "పిల్లలూ, మన బడి తోటకు ఒక నాయకుణ్ని ఎన్నుకోవాలి. మీలో అందరికన్నా వేగంగా మొక్క నాటిన బంటి అందుకు అర్హుడు. ఈ రోజు నుంచి బంటి చెప్పింది అందరూ వినాలి. బంటీ, ఎవరైనా మొక్కలకి నీళ్లు పోయకపోతే నాకు చెప్పు. సరేనా. ఇక ఈ తోట బాధ్యత నీదే" అన్నారు.

ఉన్నపళంగా మాష్టారు తనని నాయకుణ్ని చెయ్యడంతో బంటి పొంగిపోయాడు. వెంటనే తోట పర్యవేక్షణ మొదలు పెట్టాడు. పీకేసిన చిన్ని మొక్కను తనే గబగబా నాటేసి "చిన్నీ, మొక్కని జాగ్రత్తగా చూడు" అన్నాడు.

తన పథకం పారినందుకు, మిత్రుడు మారినందుకు సంతోషించి మాష్టారు వైపు చూసి నవ్వింది చిన్ని. ★

## జనరల్ నాలెడ్జ్

1. ఆంధ్రప్రదేశ్ (లోక్‌సభ, అసెంబ్లీ), తెలంగాణ (లోక్‌సభ) ఎన్నికలకు పోలింగ్ ఎప్పుడు జరగనుంది?
2. ప్రపంచంలో అతిపెద్ద సరస్సు ఏది?
3. మొక్కలు సూర్యరశ్మిని శక్తిగా మార్చే ప్రక్రియ పేరు ఏమిటి?

జవాబులు : 1. మే 13; 2. కాస్పియన్ సముద్రం (రష్యా); 3. కిరణజన్య సంయోగక్రియ.

## మెదడుకు మేత

ఒక్కటే కడుపు కానీ
రెండు గుడ్లు..
ఏమిటది?

జవాబు : ముక్కు

## మంచిమాట

సముద్రం మీద వచ్చే అలల మాదిరిగా కాకుండా, సముద్రమంతా లోతుగా ఆలోచించు!

– స్వామి వివేకానంద




# వారఫలాలు

13 - 19, మే 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల ఆదరణ పొందుతారు. చిన్ననాటి స్నేహితులతో వివాదాలు సమసిపోయి ఉత్సాహంగా గడుపుతారు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. విద్యార్థులకు ఉత్సాహంగా గడుపుతారు. రాజకీయ, పారిశ్రామిక వేత్తలు, కళాకారులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. 16,17 తేదీల్లో దూరప్రయాణాలు. కనకదుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయం కంటే ఖర్చులు పెరుగుతాయి. ప్రయాణాలు చివరి క్షణంలో వాయిదా వేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబసభ్యులతో అకారణంగా వివాదాలు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. శ్రమ మరింత పెరుగుతుంది. నిరుద్యోగుల ప్రయత్నాలు నెమ్మదిస్తాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు గందరగోళ పరిస్థితి. 15,16 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొత్త విషయాలు తెలుస్తాయి. ప్రముఖుల నుంచి అనుకూల సందేశం అందుతుంది. చిన్ననాటి మిత్రులను కలుసుకుని ఉల్లాసంగా గడుపుతారు. ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. అనుకున్నది సాధించాలన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం పెరిగి ముందుడుగు వేస్తారు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. ఉద్యోగస్తులకు అనుకూల వాతావరణం నెలకొంటుంది. 18,19 తేదీల్లో ఆస్తి వివాదాలు. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ప్రారంభంలో కొన్ని సమస్యలతో సహవాసం చేస్తారు. క్రమేపీ వాటినుంచి బయట పడతారు. ఆలోచనలు కార్యరూపంలో పెడతారు. ఆదాయం గతం కంటే కొంత మెరుగుపడుతుంది. సన్నిహితులు, మిత్రుల సహకారాలు అందుతాయి. కోర్టు కేసుల నుంచి బయటపడతారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, 13,14 తేదీల్లో కొత్త రుణయత్నాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి ముఖ్య సమాచారం అందుతుంది. కుటుంబంలో శుభకార్యాలపై కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమై సహకరిస్తారు. పాతమిత్రులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. 17,18 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

పరిస్థితులు అనుకూలించి ముందుకు సాగుతారు. అనుకున్న కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. భూములు, వాహనాలు కొనుగోలు చేసే వీలుంది. కోర్టు వ్యవహారాలలో కొంత పురోగతి కనిపిస్తుంది. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగస్తులకు విధులు ప్రశాంతంగా సాగు తాయి. 16,17తేదీల్లో ఖర్చులు అధికం. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ప్రముఖుల సలహాలు ఉపకరించి ముందుకు సాగుతారు. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా పూర్తిచేస్తారు. శుభకార్యాలకు డబ్బు వెచ్చిస్తారు. వ్యాపారస్తులు గతం కంటే లాభాలు మరింత దక్కించుకుంటారు. ఉద్యోగస్తులకు విధుల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. 13,14 తేదీల్లో శారీరక రుగ్మతలు. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఏ కార్యక్రమం చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. పరిచయాలు విస్తృత మవుతాయి. నిరుద్యోగులు ఎదురు చూస్తున్న అవకాశం దగ్గరకువస్తుంది. ఉద్యోగస్తులకు విధుల్లో అవాంతరాలు తొలగుతాయి. పరిశోధకులకు సంతోషకరమైన సమాచారం. 14,15 దూర ప్రయాణాలు. ఒప్పందాలు వాయిదా. శివాష్టకం పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం. చిన్ననాటి మిత్రులతో ఆనందంగా గడుపుతారు. విద్యార్థులు కాస్త ఉపశమనం పొందుతారు. వ్యాపారస్తులకు లాభాలు. ఉద్యోగస్తులకు కొత్త హోదాలు దక్కే సూచనలు. 16,17 తేదీల్లో వృథాఖర్చులు. ఆరోగ్యసమస్యలు. ఆకస్మిక ప్రయాణాలు. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఎంతటి వ్యక్తినైనా వాక్చాతుర్యంతో ఆకట్టుకుంటారు. కుటుంబసమస్యలు నేర్పుగా పరిష్కరించుకుంటారు. జీవిత భాగస్వామి ద్వారా లాభాలు కలిగే సూచనలు. సంఘంలో విశేష గౌరవం పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వ్యాపారస్తులకు ఊహించని విధంగా లాభాలు. ఉద్యోగస్తులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. 18,19 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

చేపట్టిన పనులు కొంత నెమ్మదిగా పూర్తి చేస్తారు. కుటుంబంలో సమస్యలు తీరి ఊరట చెందుతారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వాహనయోగం. వ్యాపారస్తులకు లాభాలు అందుతాయి. ఉద్యోగస్తులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. 14,15 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. శ్రమాధిక్యం. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

అనుకున్న కార్యక్రమాలు శ్రమపడ్డా పూర్తి చేస్తారు. ఆదాయవ్యయాలు సమానంగా ఉన్నా అవసరాలు తీరతాయి. వాహనసౌఖ్యం. కొన్ని వ్యవహారాలలో చర్చల్లో పురోగతి. వివాహ, ఉద్యోగయత్నాలు సానుకూలం. వ్యాపారస్తులు కొత్త సంస్థల యత్నాలు ఉద్యోగస్తులకు పనిఒత్తిడులు తగ్గవచ్చు. పారిశ్రామిక వేత్తలు, కళాకారులు, రచయితలకు కార్యసిద్ధి 14,15 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆంజనేయ దండకం పఠించండి.

ఆధారాలు

**అడ్డం**

1) ఉషఃకాలం (5)

4) పురాతన చరిత్ర (4)

6) షడ్రుచులలో ఒకటి (3)

7) ఇంద్రుని సారథి (3)

8) దురుద్దేశపు మెలిక తిరగబడింది (4)

11) ప్రేమ, ఆత్మీయత చెదరిపోయింది (4)

13) గ్రామదేవతలకు సమర్పించే నైవేద్యం (2)

14) తిరగబడ్డ మమత, అనురక్తి (4)

17) ఆధారాలులేని చౌకబారు నిందలు, ప్రేలాపనలు (8)

20) .....చూడ మేలిమైయుండును.. (4)

22) పప్పులు, ఉప్పులు మొదలైన నిత్యావసర సరుకులు (3)

23) ఒప్పుకున్నాక ముందస్తుగా ఇచ్చే సొమ్ము (3)

24) నెప్పి కలిగినచోట వేడివస్తువుతో మర్దించడం (3)

**నిలువు**

1) దైన్యంతో వేడుకోలు (4)

2) వృద్ధాప్యం (5)

3) పైకొచ్చిన వింధ్య, హిమాలయాల మధ్య ప్రాంతం (4)

4) చక్రం మధ్యలో ఉండే అడ్డ కమ్మీ (3)

5) నీరాజనం సరిగా లేదు (3)

9) నల్లటి మేఘాలు (5)

10) పిచ్చి, వెర్రి లాంటిది (2)

12) బిచ్చం సరిగాలేదు (4)

13) వాల్మీకి మహర్షి ఒకప్పుడు (4)

15) పాలన, రాజ్యం (4)

16) ఈయన 101వ తప్పుకు శ్రీకృష్ణుడు శిక్షించాడు (5)

18) గుత్తి, గుచ్చం (2)

19) చెవిమూలం, ఒక పక్షి (2)

20) పల్లకీ (2)

21) తలక్రిందులైన స్మశానం (2)


22) దూరం (2)

# పదరసం-463

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | | 5 | |
| | | | | 6 | | | | | |
| 7 | | | | | | 8 | 9 | | 10 |
| | | 11 | | | 12 | | | | |
| | 13 | | | | 14 | | | | |
| | | | 15 | | | | | | 16 |
| 17 | | | | | | 18 | | | |
| | | | | | | | | | |
| 19 | | 20 | | | 21 | | 22 | | |
| 23 | | | | | 24 | | | | |

**పదరసం - 462 సమాధానాలు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| నే[1] | ల | చూ[2] | పు | లు[3] | | లో[4] | మా | పు[5] | |
| ల | | పు | | ల[6] | వం | గ | | ట్ట | |
| మా[7] | రే | డు | | కి | | దూ[8] | ల | గొ | డి |
| ళి | | వే[9] | ము | ల | వా | డ | | డు | |
| గ[10] | దొం[11] | లు | | కి | | | త[12] | గు | వ[13] |
| | డ | | దొ[14] | | మ[15] | డ | మ | | లు |
| పా[16] | | క[17] | ర | క[18] | ట్ట | | డ[19] | క[20] | వ |
| న[21] | ల | ల | | మ | | రా[22] | | ల | |
| కం | | బం | | క[23] | షా | యం | | వ | |
| | మం[24] | ద | మ | తి | | చ[25] | ద | రం | గం |



మీ ఓటు
2.8 కోట్ల మందికి ఉచిత విద్యుత్ కనెక్షన్లను అందించింది
ఇది మన
మోదీ
గ్యారెంటీ
ఈసారి మీ ఓటుతో
పీఎం సూర్యఘర్
యోజన ద్వారా
కరెంటు బిల్లు
అవుతుంది జీరో
ఉద్దేశ్యాలు సరైనవైతే ఫలితాలు
కూడా సరైనవే అవుతాయి
మరోసారి మన
మోదీ సర్కార్
కమలం పువ్వుకు ఓటేద్దాం
బిజెపిని గెలిపిద్దాం
Published by: Bharatiya Janata Party, 6A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi


తెలుగుదేశం, జనసేన పార్టీలు బలపరిచిన
ఆదోని అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి
కమలం గుర్తుకే ఓటేద్దాం
నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుదాం
పోలింగ్ తేది
13-05-2024
డా॥ పార్థసారథి
ఆదోని అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి


నెల్లూరు పార్లమెంట్ NDA బలపరిచిన
జనసేన తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించ ప్రార్థన
సైకిల్ గుర్తుకే
ఓటేద్దాం !
పోలింగ్ తేది
13-05-2024
సీపారెడ్డి వంశీధర్ రెడ్డి
నెల్లూరు జిల్లా బీజేపీ అధ్యక్షులు
శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ TDP అభ్యర్థి

సంకల్ప పత్రం డౌన్లోడ్ చేసుకునేందుకు QR కోడ్ ను స్కాన్ చేయండి

# బిజెపి సంకల్పం మన మోదీ గ్యారంటీ

## 2024 సంకల్ప పత్రం





### పేదలకు సేవ

- వచ్చే 5 ఏళ్ళ పాటు ఉచిత రేషన్ కొనసాగిస్తాం.
- పప్పుధాన్యాలు, వంటనూనెల్లు, కూరగాయల ఉత్పత్తిలో స్వావలంబన సాధించడం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పిస్తాం.
- నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు సరఫరా మరియు పీఎం సూర్య ఘర్ యోజన ద్వారా విద్యుత్ బిల్లు అవుతుంది సున్నా.



### రైతులకు సహాయం

- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి మరియు ఫసల్ బీమా పథకం కొనసాగిస్తాం.
- పెట్టుబడి ఖర్చుకు అనుగుణంగా కనీస మద్దతు ధర పెంచేందుకు కట్టుబడి ఉన్నాం. విత్తనం నుండి విపణి వరకు రైతులకు అండగా ఉంటాం.
- శ్రీ అన్న (చిరుధాన్యాలు)కు సూపర్‌ఫుడ్‌గా ప్రాముఖ్యత కల్పిస్తాం, పీఎం మత్స్య సంపద యోజనను, పాడి సహకార సంస్థలను మరింత విస్తరిస్తాం.



### నారీశక్తి వందన్

- 3 కోట్ల మంది గ్రామీణ మహిళలను లక్షాధికారులుగా (లక్‌పతి దీదీలు) తీర్చిదిద్దుతాం.
- ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ సరఫరా చేస్తాం. ఉద్యోగులైన మహిళలకు హాస్టళ్లు, శిశు సంరక్షణ కేంద్రాలు అందుబాటులోకి తీసుకొస్తాం.
- స్వయం సహాయక బృందాలను సేవారంగంతో అనుసంధానం చేయడం ద్వారా కొత్త ఆదాయ అవకాశాలను సృష్టిస్తాం.
- మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేసి పార్లమెంట్, అసెంబ్లీల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచుతాం.



### మధ్య తరగతి ప్రజల సంరక్షణ

- మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చుతాం.
- ఆసుపత్రులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు మరియు సెకండరీ ఆరోగ్య కేంద్రాల్లో అందరికీ అందుబాటులో వైద్యసేవలు.
- ఆరోగ్య సేవల విస్తరణ, కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజల జీవితాన్ని సులభతరం చేస్తాం.



### పెట్టుబడులను ప్రోత్సహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

- మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు, ఉత్పత్తిరంగం, అధిక విలువ కలిగిన సేవలు, స్టార్టప్‌లు, పర్యాటకంతో పాటు క్రీడారంగాల అభివృద్ధి ద్వారా యువతకు లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టిస్తాం.
- స్వయం ఉపాధి ప్రోత్సాహం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు ముద్రా యోజన రుణ మొత్తాన్ని రెట్టింపు చేసి రూ. 20 లక్షలకు పెంచుతాం.
- పేపర్ లీక్ చట్టాన్ని అమలు చేయడం ద్వారా ప్రభుత్వ నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తాం. ఉన్నత విద్యారంగంలో నూతన జాతీయ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలు పెంచుతాం.



### సుపరిపాలనతో భారతదేశ సమగ్రాభివృద్ధి

- అవినీతి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాం.
- భారతీయ న్యాయ సంహితను అమలు చేస్తాం.
- ఒకే దేశం, ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేస్తాం. ఉమ్మడి ఓటరు జాబితాను తీసుకొస్తాం.
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ప్రకారం ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తాం.



### కార్మికులకు తోడుగా

- ట్రక్ డ్రైవర్ల కోసం కొత్త పథకాన్ని తీసుకొచ్చి రహదారుల వెంబడి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తాం.
- గిగ్ వర్కర్లు, ఇండ్లలో పని చేసే కార్మికులు, అడ్డా కూలీలతో సహా కార్మికులకు ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు ద్వారా సామాజిక భద్రత కల్పిస్తాం.



### ఉత్పత్తి రంగంలో గ్లోబల్ హబ్‌గా చేస్తాం

- భారత్‌ను గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేయడం ద్వారా లక్షల ఉద్యోగాలను సృష్టిస్తాం.
- స్టీల్, సిమెంట్, అల్యూమినియం, రైల్వేలు, రక్షణ, ఫార్మాస్యూటికల్, ఎలక్ట్రిక్ వాహనం, మొబైల్, సెమీకండక్టర్ మొదలైన అనేక రంగాల్లో ఉత్పత్తిని పెంచుతాం.



### సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత

- పీఎం స్వనిధి, విశ్వకర్మ పథకాన్ని విస్తరించి ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉపాధి అవకాశాలను పెంచుతాం.
- అణగారిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తాం.
- మత్స్యకారులకు బోట్ ఇన్సూరెన్స్ అందించడంతో పాటు ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శాటిలైట్ ద్వారా సకాలంలో సమాచారం ఇవ్వడం సహా వారి జీవితానికి సంబంధించిన అనేక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.



### సాంస్కృతిక వారసత్వం, సమగ్ర అభివృద్ధి

- అయోధ్య నగరాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేస్తాం. కాశీ విశ్వనాథ్ కారిడార్ తరహాలో ఇతర ధార్మిక ప్రదేశాలను అభివృద్ధి చేస్తాం.
- యోగా, ఆయుర్వేదం, భారతీయ భాషలు సహా శాస్త్రీయ సంగీతంలో శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా తిరువళ్లువర్ సాంస్కృతిక కేంద్రాలను ఏర్పాటు చేస్తాం.



### మౌలిక సదుపాయాలతో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాం

- ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దుతాం.
- ఎక్స్‌ప్రెస్‌వే నెట్‌వర్క్‌ను 15 వేల కిలోమీటర్లకు విస్తరిస్తాం, పీఎం గ్రామ్ సడక్ యోజన ద్వారా కుగ్రామాలను పట్టణాలతో అనుసంధానిస్తాం.
- కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణంతో పాటు కొత్తగా వందే, అమృత్, నమో భారత్ రైళ్లను అందిస్తూనే, ప్రపంచ స్థాయి స్టేషన్లను నిర్మిస్తున్నాం. రైల్ టిక్కెట్లపై వెయిటింగ్ లిస్ట్‌ను తగ్గిస్తాం.
- తూర్పు భారతదేశం, దాని తీర మరియు కొండ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రత్యేక పూర్వోదయ మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేస్తాం.



### వయో వృద్ధులకు

- వయో వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ ద్వారా ఉచిత వైద్యసేవలు అందిస్తాం.
- వయో వృద్ధుల తీర్థయాత్ర కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

Published by: Bharatiya Janata Party, 6 A, Pandit Deen Dayal Upadhyaya Marg, New Delhi

మరోసారి మన మోదీ సర్కార్

కమలం పువ్వుకు ఓటేద్దాం బిజెపిని గెలిపిద్దాం

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 27

